సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు
CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI,
ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి
ఆదివారం 10 నవంబర్, 2024
సంపుటి : 03 / సంచిక : 283/ పేజీలు : 8 / వెల : రూ.5/-




మామూలు దోపిడి కారు..

# 24 గంటల్లోనే... చర్యలు

## ఇక మురికి పోస్టులు పెడితే దంచుడే..

## సీఎం చంద్రబాబు స్ట్రాంగ్ వార్నింగ్



సోషల్ మీడియాలో మురికి పోస్టులు పెడితే ఊరుకునేది లేదు.. చర్యలు తప్పవు.. ఫిర్యాదు అందిన 24 గంటల్లోనే చర్యలు మొదలవుతున్నాయి. ఇప్పటికే 1500కు పైగా సోషల్ మీడియా అకౌంట్స్‌ను వివాదాస్పదమైనవిగా గుర్తించిన పోలీసులు.. 100 మందికి పైగా ఖాతాదారుల్ని అదుపులోకి తీసుకున్నారు. కేవలం నోటీసులిచ్చి వదిలేస్తారని భ్రమపడొద్దంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అటు.. మాజీ సీఎం జగన్‌పై ఫేక్ ప్రచారం చేస్తున్నారంటూ.. విశాఖలో నిరసనకు దిగారు వైసీపీ నేతలు. కేవలం టీడీపీ-జనసేన నేతలపై పెట్టిన పోస్టుల్నే చూడ్డం తగదని, జగన్‌పై సోషల్ మీడియాలో జరిగిన అసత్య ప్రచారం సంగతేంటని రివర్స్ గేర్ వేస్తోంది వైసీపీ. వైసీపీ నేతలపై జరిగిన ట్రోలింగ్ చూశారా అంటూ ఆధారాలతో సహా గుంటూరు ఎస్పీకి ఫిర్యాదు చేశారు మాజీ మంత్రి అంబటి రాంబాబు. తమ కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని, తీవ్రవాదుల్లా హింసిస్తున్నారని ఆరోపించారు. ఎవర్నీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఏకంగా డీజీపీ నుంచే వార్నింగ్ వచ్చేసింది కనుక.. యాక్షన్ కూడా అదే రేంజ్‌లో మొదలైంది. రాష్ట్రస్థాయి ప్రముఖనేతల పర్సనల్ అసిస్టెంట్లకు సైతం నోటీసులు వెళ్లాయి. ఈ మొత్తం వ్యవహారాన్ని హోం మంత్రి అనిత దగ్గరుండి

..2వ పేజీలో

# మూసీ తీరం.. 'బతుకుల్లో గరళం'

## భూగర్భ జలాలు, పరిసరాలు కలుషితం

- రోగాల తీవ్రత.. దోమల ఉద్ధృతి.. రసాయనాల దుర్వాసన
- తగ్గిన పంటల దిగుబడులు.. కొనుగోళ్లు కరవు
- కళతప్పిన కుల వృత్తులు..జీవరాశుల మనుగడకూ సవాలు
- నదిని బాగు చేయాలంటున్న పరీవాహక ప్రాంత ప్రజలు



మూసీ.. వికారాబాద్ జిల్లా అనంతగిరి కొండల్లో జన్మించే ఈ ముచ్కుంద (మూసీ) నది అక్కడ పచ్చని అడవుల గుండా ప్రవహిస్తోంది. దోసిట్లోకి తీసుకుని గొంతు తడుపుకొనేంత స్వచ్ఛమైన నీళ్లు. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల గుండా ప్రవహించేసరికి ఆ నీరు.. నల్లటి తారును తలపిస్తోంది. జంట నగరాల నుంచి విడుదలయ్యే డ్రైనేజీ నీరు, శివారుల్లోని పరిశ్రమల నుంచి వచ్చే రసాయనాలు కలిసి మూసీని కాలుష్యమయంగా మారుస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ దాటేసరికి మురికి కూపాన్ని తలపిస్తోంది. రెండేళ్లుగా ప్రమాదకర స్థాయిలో రసాయనాలు, దుర్గంధం వెదజల్లే నీళ్లు ప్రవహిస్తున్నాయని తీరప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. విషవాయువులు వారిని నిత్యం ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. నదీ కాలుష్యం ప్రజల మనుగడకు సవాళ్లు విసురుతోంది. జీవరాశులకూ పెనుముప్పు కలిగిస్తోంది. ఈ పరిస్థితిని మార్చాలంటూ ఇక్కడి ప్రజలు ఎన్నోసార్లు పాదయాత్రలు చేశారు. ఆందోళనలకు దిగారు. కలెక్టరేట్లు, రాష్ట్ర సచివాలయాల్లో లక్షల సంఖ్యలో దరఖాస్తులు సమర్పించారు.



**సగానికి తగ్గిన పంట దిగుబడి..** మూసీలో రసాయనాలు కలవడం వల్ల పంట దిగుబడి తక్కువవుతోంది. ఎకరాకు 20-25 బస్తాలే వస్తున్నాయి. యూరియా ఎక్కువ మోతాదులో వేయాల్సి వస్తోంది. పెట్టుబడి పెరుగుతోంది. మంచినీళ్లు ఉంటే 45 బస్తాలకు పైగా పంట పండేది. ఆకుకూరల సాగుకు రైతులు దూరంగా ఉంటున్నారు. మూసీ తీరప్రాంతంలో పండిన పంటలను కొనడం లేదు. ఇప్పటికైనా నదిని శుద్ధి చేసి మమ్మల్ని ఆదుకోవాలి.

**నాడు పాడిపంటలకు నెలవు.. నేడు చిన్నచూపు...** ఒకప్పుడు

..2లో..

# ఏపీలో పదవుల పండగ

- ప్రభుత్వ సలహాదారుగా చాగంటి కోటేశ్వరరావు
- విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు నియామకం
- మైనారిటీ వ్యవహారాల సలహాదారుగా మహ్మద్ షరీఫ్
- భారీగా నామినేటెడ్ పోస్టుల భర్తీ..62 మందితో రెండో జాబితా



ప్రభుత్వం రెండో విడతలో పెద్ద ఎత్తున నామినేటెడ్ పోస్టులను భర్తీచేసింది. తెదేపా నుంచి 48, జనసేన నుంచి 10, భాజపా నుంచి ముగ్గురికి మొత్తం 62 మందికి పదవులను ప్రకటించింది. వీరితోపాటు ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును నైతికవిలువల సలహాదారుగా నియమించి క్యాబినెట్ హోదా కల్పించింది.

**అమరావతి:** ప్రభుత్వం రెండో విడతలో పెద్ద ఎత్తున నామినేటెడ్ పోస్టులను భర్తీచేసింది. తెదేపా నుంచి 48, జనసేన నుంచి 10, భాజపా నుంచి ముగ్గురికి మొత్తం 62 మందికి పదవులను ప్రకటించింది. వీరితోపాటు ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును నైతికవిలువల సలహాదారుగా నియమించి క్యాబినెట్ హోదా కల్పించింది. మొదటివిడతలో 20 కీలక కార్పొరేషన్లకు



శ్రీశైలం జలాశయంలో సీప్లేన్ నుంచి దిగుతూ అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

# ప్రపంచ పర్యాటకానికి... గమ్యస్థానం...ఏపీ

విజయవాడలో సీప్లేన్ పర్యాటకం ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి

## నూతన ఆవిష్కరణలతోనే సంపద సృష్టి

- అందులోనే శ్రీశైలం వెళ్లి వచ్చిన సీఎం చంద్రబాబు
- ప్రయాణం సరికొత్త అనుభూతినిచ్చిందని వ్యాఖ్య
- మార్చి నుంచి పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి..
- రెండు పుణ్యక్షేత్రాలనూ సీప్లేన్‌తో కలిపేస్తాం...
- తిరుమల తరహాలో శ్రీశైలం అభివృద్ధి...
- కేంద్రం సహకరించకపోతే శ్వాస పీల్చుకోలేని పరిస్థితి..
- అధికారుల అత్యుత్సాహంపై సీఎం అసహనం..

..2లో..



భవిష్యత్తు అంతా పర్యాటకానిదేననీ... సీప్లేన్‌తో ఈ రంగంలో విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయని, ప్రపంచ పర్యాటకానికి ఏపీ గమ్యస్థానంగా మారుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. పర్యాటక రంగంలో అతిపెద్ద ఆదాయ వనరుగా సీప్లేన్ అవతరించనుందన్నారు. 'పర్యాటక రంగంలో పెట్టుబడులు పెడితే.. ఆరురెట్లు లాభాలు వస్తాయి. లక్షల మందికి ఉపాధి అవకాశాలు దొరుకుతాయి. సీప్లేన్ లాంటి నవ ఆవిష్కరణలతోనే సంపద సృష్టి సాధ్యమవుతుంది' అని సీఎం చెప్పారు. విజయవాడలోని కృష్ణానది పున్నమిఘాట్ నుంచి శ్రీశైలానికి వెళ్లే సీప్లేన్‌ను పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్రమంత్రులు కందుల దుర్గేష్, బి.సి. జనార్దన్‌రెడ్డితో కలిసి చంద్రబాబు శనివారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం అదే సీప్లేన్‌లో మంత్రులతో కలిసి శ్రీశైలం చేరుకున్నారు. అక్కడ పలు కార్యక్రమాల్లో పాల్గొని తిరిగి సాయంత్రం సీప్లేన్‌లోనే పున్నమిఘాట్‌కు వచ్చారు. విజయవాడలో సీప్లేన్ ప్రారంభోత్సవంలో, అనంతరం శ్రీశైలంలో సీఎం మాట్లాడారు. 'ప్రధాని మోదీ కూడా సీప్లేన్ అభివృద్ధికి ముందుకొచ్చారు. సాధారణ విమాన ఛార్జీల స్థాయికే సీప్లేన్ సర్వీసులను అందుబాటులోకి తీసుకురాగలిగితే ఈ రంగానికి మంచి భవిష్యత్తు ఉంటుంది. ఏడాదిలో 10 సీప్లేన్లను అభివృద్ధి చేయాలని రామ్మోహన్‌నాయుడికి సూచించాను' అని చంద్రబాబు వివరించారు. 'సీప్లేన్ ప్రయాణం నాకు అద్వితీయమైన అనుభూతిని ఇచ్చింది. ల్యాండింగ్, టేకాఫ్... భూమి మీద కంటే నీటిలో చాలా సున్నితంగా జరిగాయి. మన దగ్గర అనేక సుందరమైన ప్రదేశాలున్నాయి. వాటిని సీప్లేన్‌లో చూస్తే అద్భుతంగా ఉంటుంది' అని చంద్రబాబు పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటేనే.. అభివృద్ధి సాధించగలమని అన్నారు.

**రెండు పుణ్యక్షేత్రాలనూ సీప్లేన్‌తో కలిపేస్తాం...** సీప్లేన్ సేవలను మార్చి నుంచి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని సీఎం చెప్పారు. ఆలోపు విజయవాడ, శ్రీశైలంలో జెట్టీల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. విజయవాడ కనకదుర్గమ్మ, శ్రీశైలం మల్లికార్జున స్వామి దివ్యక్షేత్రాలను సీప్లేన్‌తో కలపబోతుండటం తన అదృష్టమన్నారు. విజయవాడ నుంచి 40 నిమిషాల్లోనే శ్రీశైలం చేరుకున్నామని తెలిపారు. శ్రీశైలంలో తెదేపా హయాంలోనే రోప్‌వే, 7 కి.మీ మేర రింగురోడ్డు, ఆలయ పరిసరాల్లో రహదారుల విస్తరణ జరిగాయన్నారు. శ్రీశైలం అభివృద్ధికి 'ప్రసాద్' కార్యక్రమం కింద రూ.47 కోట్లు ఇచ్చామని గుర్తుచేశారు. శ్రీశైలం, గండికోట, ప్రకాశం బ్యారేజ్, ధవళేశ్వరం బ్యారేజ్, కోనసీమ, కాకినాడ, అరకు వ్యాలీ, లంబసింగి, రుషికొండ, తిరుపతి తదితర పర్యాటక ప్రాంతాలన్నింటినీ కలుపుతూ అభివృద్ధి చేస్తే ఏపీ ప్రపంచ పర్యాటకానికే గమ్యస్థానంలా మారుతుందని సీఎం చెప్పారు.

**తిరుమల తరహాలో శ్రీశైలం అభివృద్ధి...** దోర్నాలలో నాగార్జునసాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వ్ (ఎన్.ఎస్.టి.ఆర్.) ప్రాంతంలో జంగిల్ హోం, ఎకో కాటేజీలు, ఎకో అడ్వెంచర్, ప్రకృతి వనాలు, మినీ జిమ్, ఇండోర్‌గేమ్స్ తదితరాలెన్నో అందుబాటులోకి తెస్తామని సీఎం చెప్పారు.

సూర్య



# ప్రపంచ పర్యాటకానికి గమ్యస్థానం.. ఏపీ

**(మొదటిపేజి తరువాయి)** తుమ్మలబయలు ప్రాంతంలోనూ, రోళ్లపెంట ఎన్.ఎస్.టి.ఆర్. ప్రాంతంలోనూ జంగిల్ సఫారీకి అవకాశం ఉందన్నారు. 'అటవీశాఖ, దేవాదాయ,



పర్యాటకశాఖ, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖల మంత్రులతో కమిటీ వేసి ఎంపీలు, ఎమ్మెల్యేల సలహాలతో బృహత్తర ప్రణాళిక తయారుచేస్తాం. ఈ ప్రాంతాన్ని దివ్యక్షేత్రంగా అభివృద్ధి చేయడంతోపాటు జంగిల్ సఫారీనీ అందుబాటులోకి తెస్తే ఆ అనుభూతి వేరుగా ఉంటుంది. శ్రీశైలం ప్రాంతాన్ని తిరుమల మాదిరిగా అభివృద్ధి చేస్తాం' అని అన్నారు.

**గండికోటలోనూ సీప్లేన్...** 'వైఎస్సార్ జిల్లా గండికోట భౌగోళిక ప్రత్యేకతల దృష్ట్యా ప్రపంచంలోని తొలి పది పర్యాటకప్రదేశాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. స్థానిక పెన్నా లోయను గ్రాండ్ కాన్యాన్ ఆఫ్ ఇండియాగా పిలుస్తారు. ఇక్కడా సీప్లేన్ సేవలు అందుబాటులోకి తెస్తాం. గండికోట అభివృద్ధికి వీలుగా రూ.80 కోట్లతో కేంద్ర పర్యాటక శాఖకు ప్రతిపాదనలు పంపాం' అని సీఎం ప్రకటించారు.

**కేంద్రం సహకరించకపోతే శ్వాస పీల్చుకోలేని పరిస్థితి..** తాను నాలుగుసార్లు సీఎం అయ్యానని గతంలో కంటే ఇప్పుడే అనేక సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తోందని, ప్రధాని మోదీ, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, తాను కలిసి రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు శ్రమిస్తున్నామని చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో ఐదేళ్ల వైకాపా పాలనలో పూర్తిస్థాయిలో విధ్వంసం జరిగిందని గుర్తుచేశారు. 'ప్రజలు మాపై నమ్మకంతో మమ్మల్ని గెలిపించారు. రాష్ట్ర పునర్నిర్మాణాన్ని ప్రారంభించాం. రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉండేది, ప్రజలిచ్చిన ఆక్సిజన్‌తో ఆ స్థితి నుంచి బయటపడ్డాం. కేంద్రం సహకరించకపోతే గుక్క తిప్పుకోలేని, శ్వాస పీల్చుకోలేని పరిస్థితి. ఈ దుస్థితికి కారణం ఎవరో ప్రజలు ఆలోచించాలి' అని సీఎం కోరారు.

**రాయలసీమకు గోదావరి నీళ్లు....** పెన్నా, గోదావరి, వంశధార నదుల అనుసంధానంతో ప్రజలకు మేలు చేకూరుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. రాయలసీమకు గోదావరి నీళ్లు తీసుకురాగలిగితే అతిపెద్ద మైలురాయిని అధిగమించినట్లేనని, దీని వల్ల రాయలసీమ రతనాల సీమగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**అలా చేయకపోవడమే నా తప్పు...** ఇతరులు మర్యాదగా ఉంటే తానూ మర్యాదగా ఉంటానని, ఆడబిడ్డల జోలికొస్తే






మాత్రం ఖబడ్దార్ అని చంద్రబాబు హెచ్చరించారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడేవారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తామన్నారు. తెదేపా భయపడే పార్టీ కాదని, తీవ్రవాదులతో పోరాడామని, ముఠా నాయకులు, మత విద్వేషాలను రెచ్చగొట్టేవాళ్లను, రౌడీలను నియంత్రించామని గుర్తుచేశారు. రౌడీలు, నేరస్థులు వేసుకున్న రాజకీయ ముసుగులను తొలగిస్తామని, అందులో రాజీపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. 'సభ్యత, సంస్కారాన్ని ఎవరూ వదిలిపెట్టకూడదు. మనుషులు మృగాలుగా మారకూడదు. మృగాలుగా మారిన వారిపై వేరేరకమైన చర్యలు ఉంటాయి' అని స్పష్టం చేశారు. 'గతంలో నేను సీఎంగా ఉన్నప్పుడు... వైకాపా వారు వివేకాను చంపేసి గుండెపోటు అని ప్రచారం చేశారు. తొలుత నేనూ నమ్మాను. అది గుండెపోటు కాదని... గొడ్డలి వేటని బయటపడ్డాక... నారాసుర రక్తచరిత్ర అని పత్రికలో రాసి సానుభూతి పొందడానికి ప్రయత్నించారు. ఆరోజే వారందర్నీ జైల్లో వేసుండాల్సింది. అలా చేయకపోవడమే నేను చేసిన తప్పు. అది నా మంచితనం. ఆ మంచితనాన్ని దుర్వినియోగం చేద్దామనుకుంటే ఖబడ్దార్' అని చంద్రబాబు హెచ్చరించారు. శ్రీశైలంలో జరిగిన కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రులు బి.సి.జనార్దన్‌రెడ్డి, ఎన్ఎండీ ఫరూక్, కందుల దుర్గేష్, ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ బైరెడ్డి శబరి, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

**ఇదో నూతన అధ్యాయం ...** దేశంలోనే తొలి సీప్లేన్‌ను ఏపీలోనే ప్రారంభించినట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు చెప్పారు. 'ఇదో నూతన అధ్యాయం. పర్యాటకరంగంలో పెనుమార్పులు తెచ్చేలా, సామాన్యులకూ అందుబాటు ధరల్లో సీప్లేన్లు ఉండేలా ప్రణాళికలు రూపొందించనున్నాం. ఓ విమానాశ్రయం కట్టాలంటే 500 నుంచి వెయ్యి ఎకరాల భూమి అవసరం. సీప్లేన్లు నడిపేందుకు దేశంలో పుష్కలంగా అందుబాటులో ఉన్న నదులు, సముద్రాలు సరిపోతాయి' అని రామ్మోహన్‌నాయుడు వివరించారు.

**అధికారుల అత్యుత్సాహంపై సీఎం అసహనం..** శ్రీశైలంలో సీప్లేన్ పర్యాటకానికి ఏర్పాట్లను సీఎం చంద్రబాబు సమీక్షించారు. జలాశయంలోని జెట్టీ వద్ద నుంచి రోప్‌వే దగ్గరకు వెళ్లే క్రమంలో ఉన్న 74 మెట్లను సీఎం ఉత్సాహంగా ఎక్కారు. సీప్లేన్ సర్వీసులు ప్రారంభమయ్యే సమయానికి ఆ మెట్ల సమీపంలో రెండు ఎస్కలేటర్లు ఏర్పాటుచేయాలని అధికారులకు సూచించారు. పర్యటన సందర్భంగా కొందరు అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించడంపై సీఎం ఒకింత అసహనం వ్యక్తంచేశారు. ఆలయ సమీపంలో సీఎం తిరగడానికి అధికారులు బ్యాటరీ కారును ఏర్పాటుచేశారు. అందులోంచి దిగడానికి వీలుగా ఎర్రతివాచీ పరిచి చెక్క దిమ్మె ఏర్పాటు చేశారు. ఆ దిమ్మె అవసరం లేదని సీఎం చెప్పారు.

# ఏపీలో పదవుల పండగ

**(మొదటిపేజి తరువాయి)** ఛైర్మన్లను నియమించగా ఈసారి వివిధ సామాజికవర్గాల సంక్షేమ, అభివృద్ధి సంస్థలు, పలు పట్టణాభివృద్ధి సంస్థలు సహా వివిధ కార్పొరేషన్లకు ఛైర్మన్లను



ప్రకటించింది. శాసనమండలి మాజీ ఛైర్మన్ మహ్మద్ షరీఫ్‌ను ప్రభుత్వ సలహాదారు (మైనారిటీ వ్యవహారాలు)గా నియమించింది. తెదేపా అధికార ప్రతినిధులు కొమ్మారెడ్డి పట్టాభిరామ్‌కు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, ఆనం వెంకటరమణారెడ్డికి ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీలు అప్పగించింది.

# 24 గంటల్లోనే చర్యలు..

**(మొదటిపేజి తరువాయి)**

పర్యవేక్షిస్తున్నారు. హైకోర్టులో వరుస కేసులు రిజిస్టర్ కావడంతో.. ముఖ్యమంత్రి సైతం ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుని రివ్యూ చేస్తున్నారు.

**వైసీపీ నేతల కుటుంబాలపై పోస్టులు పెట్టినా వదిలిపెట్టం..** సోషల్‌మీడియాలో అసభ్య పోస్టులు పెట్టే వాళ్లకు మరోసారి సీఎం చంద్రబాబు దిమ్మతిరిగే వార్నింగ్ ఇచ్చారు. ఆడబిడ్డల జోలికి వస్తే వదిలిపెట్టేది లేదన్నారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీలు రాజకీయ ముసుగులో ఉన్నారు.. వాళ్ల ముసుగులు తీస్తామన్నారు. లాలూచీ పడే అధికారులపైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా తప్పుడు ధోరణితో ఉంటే.. ఇప్పటికైనా మానుకోండి.. మర్యాదగా ఉంటే మర్యాదగా ఉంటామంటూ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఫేక్ అడ్రస్‌లతో పోస్టులు పెట్టే వాళ్లను వదిలిపెట్టమని.. వైసీపీ నేతల కుటుంబాలపై పోస్టులు పెట్టినా వదిలిపెట్టమంటూ వార్నింగ్ ఇచ్చారు.

**పవన్ కల్యాణ్ తో డీజీపీ భేటీ..** ఇదిలాఉంటే.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో డీజీపీ ద్వారకా తిరుమలరావు భేటీ అయ్యారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పవన్ కల్యాణ్ తో సమావేశమైన డీజీపీ పలు కీలక విషయాలపై చర్చించారు. ఇటీవల రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న లైంగిక దాడి ఘటనలు, సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు గురించి చర్చించినట్లు తెలుస్తోంది.. అయితే.. మొత్తం సోషల్ మీడియా పోస్టులపై ఇక చర్యలేనంటూ ఏపీ ప్రభుత్వం చేతలతో చెప్పకనే చెప్పింది..

# మూసీ తీరం.. 'బతుకుల్లో గరళం'

**(మొదటిపేజి తరువాయి)** మూసీ తీరప్రాంతం పాడి పంటలకు పేరొందింది. ఇక్కడి నుంచి హైదరాబాద్ జంట నగరాలకు ఎగుమతులు జోరుగా ఉండేవి. ఎకరాకు కనీసం 40 బస్తాల వడ్లు పండేచోట ఇప్పుడు 25 బస్తాలూ రావడం లేదు. తాలు గింజలే ఎక్కువ. పంటలను గుర్తించలేని రోగాలు ఆశిస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైగా, మూసీ పంటలంటే చిన్నచూపు చూస్తున్నారని వాపోతున్నారు. హైదరాబాద్ నగరానికి తూర్పు ప్రాంతం నుంచి వచ్చే ఆకుకూరలు, కూరగాయలను కొనేముందు 'మూసీ ప్రాంతానివి కాదు కదా' అని అడుగుతుంటారని రైతులు చెబుతున్నారు.

**మూసీ నది దుస్థితి ఇదీ..** నది నీటితో సాగయ్యే కయ్యల్లోకి కూలీలు దిగడానికి ముందుకురావడం లేదని, ఒకవేళ వచ్చినా భారీగా సొమ్ము డిమాండ్ చేస్తున్నారని రైతులు చెబుతున్నారు. దీంతో రైతు కుటుంబ సభ్యులే వ్యవసాయ పనులు చేసుకుంటున్నారు. నది, కాలువల్లోని నీటిని తాగే పశువులు పూర్తి జీవితకాలం వరకు బతకడం లేదని పాడి రైతులు చెబుతున్నారు. చూడి నిలవడం లేదని, గడ్డి మేతతో పారు వ్యాధి, గొంతులో కురుపులు వస్తున్నాయని పశువైద్య నిపుణులు చెబుతున్నారు. మూసీ పరీవాహకంలో గతంలో అరుదైన చందమామ రకంతోపాటు 25 రకాల చేపలు జీవించేవి. ఇప్పుడు రెండు మూడు రకాల నాటు చేపలే ఉన్నాయి. ఇరవై ఏళ్ల క్రితం ఇక్కడ పది రకాల కొంగలు, నీటి పిట్టలు, పదిహేను రకాల చిన్న పిట్ట జాతులు జీవించేవి. ఇప్పుడు తెల్లకొంగలే మిగిలాయి. తీరంలోని తాటిచెట్లలో



కల్లు రావడం లేదని గౌడన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముంత కల్లు తీయడం గగనంగా మారిందని, ఇతర ప్రాంతాల్లో కొనుగోలు చేసి.. ఇక్కడికి తెచ్చి విక్రయించి జీవిస్తున్నామని తెలిపారు. నదీ తీరంలోని మట్టి.. కుండల తయారీకి పనికిరావడం లేదని కుమ్మరులు చెబుతున్నారు. ఇతర ప్రాంతాల్లో తయారు చేసినవి తెచ్చి విక్రయిస్తున్నట్లు పేర్కొంటున్నారు. భూగర్భ జలాలను వాడుతున్న వారి పళ్లు రంగుమారడం, జుట్టు పల్చబడటం జరుగుతోంది. శరీరంపై దద్దుర్లు, చర్మవ్యాధులు వస్తున్నాయి. బోర్ల నీటిలో కరిగిఉండే లవణాలు సాధారణంగా లీటరుకు 500 మి.గ్రా.లోపు ఉండాలి. ఈ ప్రాంతంలోని నీటిలో వెయ్యి మి.గ్రా. కన్నా ఎక్కువగా ఉంటోందని స్థానికులు చెబుతున్నారు. దీంతో తాగునీటికి వాడటం లేదు. కొన్నిచోట్ల మిషన్ భగీరథ, మరికొన్నిచోట్ల డబ్బాల నీరు తాగుతున్నారు. నది నుంచి వచ్చే ఘాటైన వాయువుల కారణంగా ఆభరణాలు రంగుమారుతున్నాయని మహిళలు తెలిపారు. నదీ తీర ప్రాంత గ్రామాల్లో మస్కిటో కాయిల్స్, పుల్లలు, పొగ వినియోగం పెద్దఎత్తున ఉంటోంది. కారణం.. దోమల ఉధృతి ఎక్కువగా ఉండటమే. ఎవరైనా ఏ ఊరని అడిగితే తమది మూసీ ఒడ్డున ఉండే ప్రాంతమని చెప్పుకోలేకపోతున్నామని మరికొందరు ఆవేదన చెందారు.

**సంపాదనంతా వైద్యానికే పోతే బతికేదెలా..?..** ఈ చిత్రంలోని మహిళలు నర్సమ్మ, జయమ్మ, నిర్మల, అలివేలు. ఊరు యాదాద్రి జిల్లా గోకారం. వలిగొండ మండలం సంగెం మూసీ వంతెన సమీపంలో సీఎం పాదయాత్ర చేసిన చోట కనిపించారు. వారిని పలకరించగా.. కాలుష్య జలాలతో కాళ్లపై మచ్చలు, బొబ్బలు వస్తున్నాయని నర్సమ్మ తెలిపారు. చేతులపై ఏర్పడిన నల్లని మచ్చలు చూపి జయమ్మ తన బాధలు చెప్పారు. ఊరి మధ్యలో నుంచి కాలువ వెళుతుండటంతో గ్రామంలో చాలామందికి చర్మ వ్యాధులు వస్తున్నాయని నిర్మల తెలిపారు. సంపాదించేదంతా వైద్యానికే ఖర్చయితే జనం ఎలా బతకాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పంటలను పండించినా కొనేవారు లేరంటూ అలివేలు వాపోయారు. ఎగువ నుంచి రసాయనాలు రాకుండా నియంత్రించి.. తమను కాపాడాలంటూ వారు ప్రాధేయపడ్డారు.

# మామూలు దోపిడి కారు..

**ఆధార్‌లో అక్షరం మారాలంటే రూ.5000 కట్టాల్సిందే..**

**వినియోగదారుల అవసరం వారికి కాసులు కురిపిస్తోంది.. వాళ్లు చేసే సేవకు ఫీజులు తీసుకుంటున్నప్పటికీ.. అడ్డంగా వేలకు వేలు దోచేస్తున్నారు. అక్షరం మారాలంటే 5000 ఇవ్వాల్సిందే.. ఇలా ఆధార్ సెంటర్ల నిర్వాహకులు అందిన కాడికి దోచుకుంటున్నారు.**

ఆధార్ కార్డులో పొరపాటున ఒక్క అక్షరం దొర్లిన అడిగినంత సమర్పించాల్సిందే.. ఇక్కడ నిబంధనలతో పనే లేదు.. ఎక్కువసేపు నిల్చోవాల్సిన అవసరం లేదు.. పైసలిస్తే చాలు



అప్పటికప్పుడే పనైపోతుంది.. ఇది రాజంపేట పట్టణంలో ఆధార్ సెంటర్ల నిర్వాహకులు బరితెగింపు. అక్షరం మార్చాలన్న 5000 నుంచి ఆ పైగే.. ఇలా వేలకు వేలు అందిన కాడికి దోచుకుంటున్నారు.. ఆధార్ సెంటర్ లపై అధికారుల నిఘా కొరవడటంతో నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. దీనివల్ల పేద ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.. అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణంలోని ఆధార్ సెంటర్ నిర్వాహకులు బరితెగిస్తున్నారు. నిబంధనలు విస్మరించి ఇష్టానుసారంగ వ్యవహరిస్తున్నారు. ఆధార్ కార్డు లో మార్పులు చేర్పుల కోసం వెళ్లే వారిని ఇబ్బందులు పెడుతూ అధిక మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా రాజంపేట



పట్టణంలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పైన ఉన్న ఆధార్ సెంటర్ నిర్వాహకుల అక్రమాలకు అంతేలేకుండా పోయింది. ఆధార్ కార్డులో ఒక అక్షరం మార్చాలన్న కూడా 5000 రూపాయల నుంచి ఇష్టానుసారంగా అందిన కాడికి దోచుకుంటున్నారు. ముఖ్యంగా విద్యార్థులు దీనివల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

**అసలు ఏం జరిగిందంటే..** యువరాజు యాదవ్ అనే ఒక పదవ తరగతి విద్యార్థి తన ఇంటి పేరులో ఒక అక్షరం మార్చడానికి ఆధార్ సెంటర్‌కు వెళ్ళాడు. వెంటనే మార్చాలంటే 5000 రూపాయలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశాడు.. చేసేది లేక అక్షరాల 5000 రూపాయలు ముడుపులు మొట్ట చెప్పాడు యువరాజు.. శ్వేత అనే ఓ విద్యార్థిని తన ఆధార్ కార్డులో డేటాఫ్ బర్త్ ను మార్చుకోవడానికి వెళ్లగా.. ఆమె వద్ద నుంచి 2000 రూపాయలు వసూలు చేసినట్లు చెప్పింది. భువనగిరి రెడ్డి సుస్మిత అనే విద్యార్థిని ఆధార్ లో పేరు మార్పు కోసం వెళ్లగా తన వద్ద నుంచి 2,800 రూపాయలు వసూలు చేసినట్లు వాపోయింది.. ఇలా ఒకరిద్దరు కాదు ఎంతోమంది ఆధార్ కార్డులో మార్పులు చేర్పుల కోసం వెళ్లి అధిక మొత్తంలో డబ్బులు చెల్లించడం జరుగుతుంది. సాధారణంగా ఆధార్ లో మార్పుల కోసం 50 రూపాయలు చెల్లించాల్సి ఉంది. అయితే, రాజంపేటలోని ఆధార్ నిర్వాహకులు మాత్రం అందిన కాడికి దోచుకుంటూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. మరికొందరు ఆధార్ సెంటర్ యజమానులు.. ఇక్కడ లేకున్నా ఇతరులకు తమ ఆధార్ సెంటర్‌లను అప్పగించి డబ్బులు వసూలు చేసుకుంటున్నారు. ఆధార్ సెంటర్ లపై అధికారుల నిఘా కొరవరడం పర్యవేక్షణ లేకపోవడంతో సెంటర్ల నిర్వాహకులు ఇష్ఠారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అసలు ఆధార్ సెంటర్లకు అనుమతులు ఉన్నాయా లేవా..? ఎవరి పేరుతో అనుమతులు ఉన్నాయి..? ఎవరు వాటిని నిర్వహిస్తున్నారు..? అన్నదానిపై అధికారుల నిఘా కొరవడింది.. దీంతో ఆధార్ యజమానులు ఆడిందే ఆటగా వేలకు వేలు దోచేస్తున్నారు. ప్రభుత్వం, అధికారులు ఇప్పటికైనా స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలి.. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఆధార్ సెంటర్లకు కళ్లెం వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# బోరుగడ్డ అనిల్‌కి స్టేషన్‌లో రాచ మర్యాదలు..

**దుప్పటి, దిండు వేసి..**

గతంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ను అసభ్య పదజాలంతో దూషించడంతోపాటు.. సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టిన కేసులో బోరుగడ్డ అనిల్ అరెస్టయిన



విషయం తెలిసిందే.. ఇప్పటికే.. పలు కేసుల్లో ముద్దాయిగా ఉన్న బోరుగడ్డ అనిల్‌కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని కోర్టు ఆదేశాలతో జైలుకు రాజమండి సెంట్రల్ జైలుకు తరలించారు. ఆ తర్వాత పలు కేసుల్లో విచారించేందుకు పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టి అదుపులోకి తీసుకున్నారు.. ఈ క్రమంలోనే.. ఓ రౌడీ షిటర్ తో పోలీసుల తీరు వివాదాస్పదంగా మారింది. అతనికి రాచమర్యాదలు చేస్తూ వ్యవహరిస్తుండటం చర్చనీయాంశంగా మారింది.. రెండు రోజుల క్రితమే రిమాండ్ ఖైదీగా ఉన్న బోరుగడ్డ అనిల్ కుమార్‌తో కలిసి.. పోలీసులు ఓ హెూటల్‌లో బిర్యానీలు తిన్నారు.. దీనిపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమైంది.. దీంతో ఏడుగురు పోలీసులను డీజీపీ ద్వారకా తిరుమల రావు సస్పెండ్ చేశారు. అయినప్పటికీ.. ఇంకా పోలీసుల తీరులో ఎలాంటి మార్పు రాలేదు.. విచారణ కోసం బోరుగడ్డ అనిల్ కుమార్‌ని గుంటూరు ఆరండల్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చిన పోలీసులు అతనికి సకల సౌకర్యాలు కల్పించడం చర్చనీయాంశమైంది. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది.. ఓ వ్యాపారిని బెదిరించి రూ.50 లక్షలు డిమాండ్ చేసిన కేసులో రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్ ను విచారించేందుకు అదుపులోకి తీసుకున్న పోలీసులు.. గుంటూరు అరండల్ పేట్ పోలీస్ స్టేషన్లో రాచమర్యాదలు చేశారు. ఇక్కడ.. పోలీస్ స్టేషన్ సెల్ లో ఉంచాల్సింది పోయి.. బోరుగడ్డ అనిల్ పడుకునేందుకు ఓ టేబుల్ పై దుప్పటి, దిండు వేశారు.

# శ్రీ మఠంలో కన్నడ సినీ నటుడు




**మంత్రాలయం నవంబర్09 సూర్య న్యూస్ :** ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం కన్నడ సినీ నటుడు దాలి ధనుంజయ శనివారం విచ్చేశారు. వీరికి ముందుగా శ్రీ మఠం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం గ్రామ దేవత మంచాలమ్మ ను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు తదనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావణాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.సినీ నటుడు తో అభిమానులు సెల్ఫిల కొరకు ఎగబడ్డారు. వీరి వెంట శ్రీ మఠం పి ఆర్ ఓ వ్యాసరాజాచార్, హెడ్ కానిస్టేబుల్ శంకర్ గౌడ (ఇడుపునూర్) తదితరులు పాల్గొన్నారు.

# పేరుకు మాతా నర్సింగ్ హోమ్..!

**ఆ హాస్పిటల్ దూత మాత్రం డి రెడ్డి**

**మనుషుల ప్రాణాలతో చాలగటం ఆడే వైద్యుడు కానీ వైద్యుడు..!**

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 09 సూర్య న్యూస్** మైలవరం నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి లో మాత నర్సింగ్ హోమ్ లో మనుషుల ప్రాణాలతో చల్లగాటం



ఆడే వైద్యుడు కానీ వైద్యుడు ఇప్పటికే ఆ ఆసుపత్రి లో ఎందరో ప్రాణాలు గాలి లో కలిసి పోయాయి తాజాగా మరో మహిళ ప్రాణాలను బలి తీసుకున్న అదే హాస్పిటల్ యాజమాన్యం నిబంధనలకు విరుద్దంగా హాస్పిటల్ లో వైద్యం శాస్త్ర చికిత్స లు నిర్వహణ నిరుపేదలు టార్గెట్ గా అభూత వైద్య సేవలు అందిస్తున్న డి రెడ్డి కి చేతకాని అభూత వైద్యానికి అభం శుభం తెలియని 24 ఏళ్ల మహిళ బలి వైద్య వికటించి మృత్యువాత పడిన చందర్లపాడు కు చెందిన మహిళ వైద్యం చేస్తుండగా మధ్య లో చేతులెత్తేసిన డి రెడ్డి నా వల్ల కాదు అంటూ హుటా హుటిన ఆంధ్ర హాస్పిటల్ కు తరలింపు అప్పటికే డి రెడ్డి చేసిన వైద్యం వికటించి మార్గం మధ్యలో ప్రాణాలు విడిచినట్లు సమాచారం ప్రజల ప్రాణాల తో చెలగాటం ఆడుతున్న డి రెడ్డి అభూత వైద్యానికి చరమగీతం పాడేదెప్పుడు కొండపల్లి లోని హాస్పిటల్ లో నిన్న రాత్రి జరిగిన ఘటన పై విచారణ జరగాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఆకలి తీర్చడం లో ముందు ఉంటాం

**-యువశక్తి ఫౌండేషన్**

**రాయదుర్గం నవంబర్ 09 సూర్య న్యూస్** రామకృష్ణ వృద్ధుల ఆశ్రమంలోగలగల గ్రామ నివాసి అయిన మంజు కూతురి మొదటి జన్మదినసందర్భంగా వితరణ కార్యక్రమం



ఏర్పాటు చేశారు. శనివారం రాయ దుర్గం పట్టణంలోని సామాజిక సేవ కార్యక్రమాలలో సమాజ శ్రేయస్య ధ్యేయంగా అనేక సేవలు అందిస్తున్న యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు రుచికరమైన సదుపాయం అందించారు.ఈ సందర్భంగా యువశక్తి ఫౌండేషన్ యువత, మరియు వ్యవస్థాపకులు పూలకుంట దివాకర్ మాట్లాడుతూ ఈ విధమైన కార్యక్రమాలు మా సంస్థ ఆధ్వర్యంలో చేయడం చాలా సంతోషంగా అని అన్నారు ఆదర్శంగా ఎన్నో అన్నదాన కార్యక్రమాలకు సహకరిస్తున్నారు అని, ఇలాంటి స్పందన వచ్చినందుకు, సమాజ సేవలో మేము పాల్గొని అనేక అన్నదాన కార్యక్రమాలు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమాలకు ముందుకు వస్తున్న దాతలకు కడుపు నిండా అన్నం పెట్టె పుణ్యంకు మించిన అదృష్టం మరొకటి ఉండదని, అలాంటి వారికి అభినందనలు తెలుపుతున్నామని అన్నారు.

## గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ను కలిసిన

# ఏసీఏ అధ్యక్షుడు,ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ నవంబర్ 09 సూర్య న్యూస్** ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ శనివారం గవర్నర్ బంగ్లాలో గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ను కలిశారు. ఏసీఏ తరుపున గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలోని పలు యూనివర్సిటీలో ఏసీఏ తరుపున క్రికెట్ మైదనాల అభివృద్ధి కొరకు అనుమతి ఇవ్వాల్సిందిగా వినతి పత్రంలో కోరటం జరిగింది. అలాగే ఏసీఏ రాష్ట్రంలో క్రికెట్ డెవలప్మెంట్ కోసం ఏలాంటి చర్యలు తీసుకోనుందనే విషయాలు ఏసీఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ వివరించారు. కేశినేని శివనాథ్ అభ్యర్ధన పై గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ సెక్రటరీ సానా సతీష్, కోశాధికారి దండమూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బాల సైదా బాబా ఉరుసు గంధం మహోత్సవం

**జగ్గయ్యపేట నవంబర్09 సూర్యన్యూస్** మండలంలోని విఎస్పి టౌన్ షిప్ గేటు ఎదురుగా అగ్రహారం గ్రామంలో వేంచేసి ఉన్న బాల సైదా బాబా వారి 11వ గంధం ఉరుసు




మహోత్సవం ఆదివారం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నవంబర్ 10 ఆదివారం రాత్రి 8 గంటలకు గంధం ఉత్సవం జరుగుతుందని తెలిపారు.షేక్ మౌలాలి ఇంటి వద్ద నుండి గంధం ప్రారంభం అవుతుందని. బాల సైదా సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరుగుతుందని వివరాలకు బాల సైదా సేవా సమితి అధ్యక్షులు షేక్ కాజా 9704166201 నెంబర్ ని సంప్రదించాలని కోరారు.

# రవీందర్ రెడ్డిని సన్మానించిన మదర్ సర్వీస్ సొసైటీ

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 09 సూర్య న్యూస్** మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం మానవతావాది ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోగులమూడి రవీందర్ రెడ్డి గత 20 సంవత్సరాలుగా రెడ్డిగూడెం పరిసర ప్రాంతాల్లో కులమతాలకు రాజకీయ పార్టీలకు అతీతంగా ఆపదలో ఉన్నవారికి అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సొంత ఖర్చులతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన తీరు అభినందనీయం. కోవిడ్ 19 విపత్కరమైన పరిస్థితుల్లో రవీందర్ రెడ్డి చేసిన సేవా కార్యక్రమాలు అత్యంత ప్రశంసనీయం. అంతర్జాతీయ గుర్తింపు పొందిన మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ కార్యాలయం ప్రారంభోత్సవ సందర్భంగా మెగా ఉచిత హెల్త్ క్యాంపు కార్యక్రమానికి విరాళం అందించినందుకు గాను మదర్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు



ప్రముఖ జర్నలిస్ట్ డాక్టర్ మల్లాది ప్రసాదరావు సంస్థ కార్యాలయంలో గోగులమూడి రవీందర్ రెడ్డి ని ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎటువంటి లాభాపేక్ష ఆశించకుండా మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు ఎంతో ఆదర్శనీయమని పేర్కొన్నారు. స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చేస్తున్న మదర్ సర్వీసెస్ సొసైటీకి అన్ని రకాల సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ సిహెచ్. నాగేశ్వరావు, జనసేన రెడ్డిగూడెం మండల పార్టీ అధ్యక్షులు చాపలమడుగు కాంతారావు, రిపోర్టర్స్ మరియు ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ చింతడాల అశోక్, వంశీ ,మల్లయ్య, పి ఆంథోనీ, తదితరులు పాల్గొన్నారు.

## రోజు రోజుకూ పెరుగుతున్న

# యురేనియం ఉద్యమం

**దేవనకొండ నవంబర్ 09 సూర్య న్యూస్:** మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో



ప్రజాస్వామ్య సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బస్తిపాడు రామకృష్ణారెడ్డి ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి రామకృష్ణారెడ్డి ,వారు మాట్లాడుతూ యురేనియం నిక్షేపాలు వెలికి తీయడం వల్ల ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యాలు వ్యవసాయ రంగం క్షీణించిపోతుంది అని వాతావరణం మీరు కలుషితమైపోతుందనిఈ ప్రాంతంలో జీవించడానికి పరిస్థితులు భిన్నంగా ఉంటాయని మూగ జీవాలు జీవించడానికి మేత లేనటువంటి పరిస్థితి ఏర్పడుతుందని గత పది రోజులుగా ఈ ప్రాంత ప్రజలు రైతులు మహిళలు పెద్ద ఎత్తున యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజానీకానికి అభినందనలు తెలియజేస్తూ మద్దతు తెలియజేస్తూ ఈ ప్రాంత ప్రజలను వ్యవసాయ రంగాన్ని కాలుష్యాన్ని నివారించే దాని కొరకు వాతావరణాన్ని కాపాడుకునే దాని కొరకు నీటి జలాలను కాపాడుకునే దాని కొరకు అటవీ సంపదను కాపాడుకునే దాని కొరకు ప్రజా ప్రయోజనాల కొరకు ప్రజాసంఘాల ఐక్యవేదిక ద్వారా పోరాటం కొనసాగిస్తామని ఈ నెల 11 వ తారీఖున కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు యురేనియం తవ్వకాల అనుమతులు రద్దు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టమైన ప్రకటన చేయాలని ప్రజలకు ప్రజలకు హామీ ఇవ్వాలని అందుకొరకు ధర్నా నిర్వహిస్తున్నామని ఈ ప్రాంత ప్రజలు రైతులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పేర్కొన్నారు.

## బంగారు రాజేశ్వరి పుట్టినరోజు సందర్భంగా

# అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి నవంబర్ 09 సూర్య న్యూస్** మండలంలోని కమలపాడు రోడ్డు లో గల,రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమం లో బంగారు లక్ష్మీదేవి కుమారుడు బట్టల వ్యాపారం చేస్తున్న బంగారు రమేష్ భార్య కల్పన కూతుళ్లు బంగారు రాజేశ్వరి , బంగారు భవ్య .వీరి కుటుంబం వారి పెద్ద కుమార్తె రాజేశ్వరి పుట్టినరోజు శుభ సందర్భముగా అగాపే ఆశ్రమంలో ఉన్న వారికి భోజనాలు ఏర్పాటు చేసి ఆశ్రమంలో వాళ్లందరికీ అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో బంగారు రమేష్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఆశ్రమ పౌండర్ బత్తల ప్రసాద్ , వారంతా ఆ బిడ్డకు శుభాకాంక్షలు తెలియజేసి వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.



## యురేనియం తవ్వకాల కు వ్యతిరేకంగా

# ఐక్య కార్యాచరణ

**దేవనకొండ నవంబర్ 09 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్ట్ లోయురేనియం తవ్వకాలపై భవిష్యత్తులో ఐక్య కార్యాచరణ చేపట్టాలని అవసరమైన మేర ఉద్యమాన్ని మరింతగా ఉధృతం చేయాలని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు ప్రజాప్రతిని



సమావేశంలో వక్తలు పేర్కొన్నారు.మండలంలో భవిష్యత్తులో ప్రభుత్వం యురేనియం తవ్వకాలపై ప్రజలకు నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తే రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు ప్రజాప్రతినిధులు ఐక్యంగా ప్రతిఘటిస్తామని దేవనకొండలోని ముగితాత ఫంక్షన్ హాల్ లో జరిగిన రాజకీయ పార్టీల ప్రజా సంఘాల సమావేశంలో వక్తలు పేర్కొన్నారు.శుక్రవారం నాడు సిపిఐ మండల కార్యదర్శి నరసారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్ టిడిపి సీనియర్ నాయకులు మాలిక్ భాషా, ఆకుల వీరేష్, నెల్లిబండ మల్లికార్జున కాంగ్రెస్ జనసేన పార్టీ నాయకులు నందు, ఆందోని కాంగ్రెస్ పార్టీ ఆలూరు నియోజకవర్గం నాయకులు మహేంద్ర నాయుడు శ్రీనివాసులు తదితరులు మాట్లాడారు ప్రజల స్వచ్ఛందంగా ఆందోళన చేస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఈ ప్రాంతంలో యురేనియం తవ్వకాలు జరపడం లేదని పత్రికా ప్రకటన చేశారని ప్రజల భయాందోళనలు ఇంకా తొలగిపోలేదని రాష్ట్ర ప్రభుత్వం పెద్దలు యురేనియం తవ్వకాలపై స్పష్టంగా ఫారెస్ట్ లో తవ్వకాలు మేము చేపట్టడం లేదు అని ప్రకటించాలని వారు కోరారు ఇప్పటికీ ప్రజల్లో తీవ్ర భయాందోళనలు ఉన్నాయని ప్రభుత్వ పెద్దలు దీనిని గమనించాలని విజ్ఞప్తి చేశారు ఇప్పుడిప్పుడే మండలంలో ఫ్యాక్షన్ మరిచి ప్రజలు సాగునీటి ద్వారా రెండు పూటలు కడుపునిండా తినే పరిస్థితి ఉందని యురేనియం తవ్వకాల తో ఈ ప్రాంత రైతులకు మరింతగా ఇబ్బంది పెట్టకూడదని విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు కలెక్టర్ ఈ ప్రాంతానికి రావాలని ఈ ప్రాంత ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి ప్రజల అనుమానాలు తీర్చాలని విజ్ఞప్తి చేశారు ఈ నేపథ్యంలోని రాజకీయ పార్టీలుగా కలెక్టర్ ని కలవాలని తద్వారా ప్రభుత్వానికి ఈ ప్రాంత ప్రజల మనోవేదన ప్రభుత్వానికి నివేదిక ద్వారా అందించాలని కోరుతామని ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసేలా ఒత్తిడి తెచ్చేలా కలెక్టర్ కృషి చేయాలని వారు కోరారు. ప్రభుత్వ వైఖరిని బట్టి రాబోయే రోజుల్లో ఈ ప్రాంత ఉద్యమం ఉంటుందని భవిష్యత్తులో ఏ తరహా ఉద్యమైనా అన్ని రాజకీయ పార్టీలు కలిసి ఐక్య కార్యాచరణ చేపడతామని వారి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు యూసుఫ్ బాషా, అశోక్, సిపిఐ నాయకులు భాస్కర్, రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## ప్రసన్న ఆంజనేయ స్వామికి

# ప్రత్యేక పూజలు

**గుత్తి నవంబర్ 09 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని కరటికొండ గ్రామంలో బీసీ కాలనీలో వెలసిన ప్రసన్నాంజనేయ స్వామి కార్తిక రెండోవ శనివారం సందర్భంగా ప్రత్యేక



పూజలు నిర్వహించార.అర్చకులు సూర్యనారాయణ చేతుల మీద ఆంజనేయస్వామికి అభిషేకాలు చేసి వివిధ పూలమాలలతో, తమల పాకుల తో అలంకరించారు. అర్చనలు చేసి హారతులను సమర్పించారు. చల్లగా చూడమని ఆ ప్రసన్నాంజనేయ స్వామిని భక్తులు వేడుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించి టెంకాయలు సమర్పించారు. ముఖ్యంగా ఈ స్వామి వారిని కొలిచిన వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది మరియు స్వామి దీక్షలో ఉన్న రామ్మోహన్ స్వామి చంద్ర స్వామి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం భజన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కరిడికొండ గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు. కార్తీక మాసం సందర్భంగా ఆకు పూజ కట్టించుకునే భక్తులు అర్చకులు సూర్యనారాయణ ని 8686808119సంప్రదించాలని తెలియజేశారు.

# పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిమ్మారెడ్డి**

**గుంతకల్లు నవంబర్ 09 సూర్య న్యూస్ :** ఏపీలో పెరిగిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ,అనంతపురం జిల్లా డిసిసి అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు గుంతకల్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముసలి రెడ్డి గారి తిమ్మారెడ్డి మాజీ పిసిసి సభ్యులు గాలి మల్లికార్జున ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఆలూరు రోడ్డు లో నుండి విద్యుత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యుత్ కార్యాలయం వద్ద విద్యుత్ చార్జీలను తగ్గించాలని పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా తిమ్మారెడ్డి ,గాలి మల్లికార్జున మాట్లాడుతూ... వైసీపీ హయంలో 35 వేల కోట్లు ప్రజల నుంచి వసూలు చేశారని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అదే విధానాన్ని అమలు చేస్తుందని అన్నారు. ఇప్పటికే 17 వేల కోట్లు భారాన్ని ప్రజల పై మోపారని పేర్కొన్నారు. వైసీపీకి కూటమికి చంద్రబాబు



ప్రభుత్వానికి తేడా ఏమీ లేదన్నారు. తెలంగాణలో 4.80 పైసలు యూనిట్ ధర ఉంటే.. ఆంధ్రలో యూనిట్ కి 6 రూ వసూలు చేస్తున్నారని తెలిపారు. ఇప్పుడు సర్దుబాటు చార్జీలు పేరుతో 40 శాతం అధికంగా వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు మీకు ఓట్లు వేసింది వైసిపి మీద వ్యతిరేకత తోనే ఇపుడు మీరు భారాన్ని మోపడం అన్యాయం అని పేర్కొన్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ అమలులో ఫెయిల్ అయ్యారని అన్నారు. సంక్షేమ పథకాలు అని చెప్పి ఒక చేత్తో ఇస్తున్నారు. మరో చేత్తో వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలం నవాజ్, గుల్భారోష్ జిలాన్, బంటనహాళ్ మోహన్, గౌస్, కుల్లయ్య ,రహమతుల్లా, ఖాదర్ వలీ, కోరి చంద్రశేఖర్, రాజశేఖర్ రెడ్డి, సాదిక్ ,రామ్ రెడ్డి ,చంద్ర ,శర్మాస్, జిలాన్ ,నబి రసూల్ ,ప్రసాద్, కే. శేఖర్,గాజుల నరసింహా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం 10 నవంబర్, 2024

## ఎమ్మిగనూరు సీఐ బదిలీని నిరసిస్తూ

# ప్రజా సంఘాల రాస్తారోకో

### నేరస్తులకు సింహస్వప్నం.. ప్రజలకు దేవుడు

### అక్రమ వ్యాపారం, రౌడీయిజం, దందాపై ఉక్కుపాదం

**ఎమ్మిగనూరు టౌన్ నవంబర్ 09 సూర్య న్యూస్ :** ఆపద వస్తే దేవుడు వస్తాడో రాడో.. తెలియదు కానీ పోలీస్ మాత్రం వస్తాడు.. ఓ సినిమాలో డైలాగ్ ఇది. అయితే ఈ



మాటకు నిలువెత్తు నిదర్శనంగా కనిపిస్తున్నారు ఏమి గున్నూరు టౌన్ సిఐ సుదర్శన్ రెడ్డి సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజల ప్రాణాలు కాపాడటంలో కీలక పాత్ర పోషించారు. ప్రజా సేవలో క్లిష్ట పరిస్థితుల్లో సైతం విధులు నిర్వహించి నిర్వర్తిస్తూ అనేకమంది న్యాయం జరిగేలా చేశారు.ఇక్కడ ఏ ప్రాంతంలో సమస్య వచ్చిన .. ఏ విధంగా పరిష్కరించాలో ప్రణాళిక రచించడంలో సమర్థవంతమైన పోలీస్ అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నారు. అవును.. హీరో



అవ్వాలని.. ఏదేదో చేయాలని లేదు.. తమకు అన్యాయం జరిగిందని ఏ బాధితుడు నావద్దకు వచ్చినా.. న్యాయం అందించేందుకు సిద్ధంగా ఉంటా.. అదే నాకిష్టం.. అంతేకానీ.. సొసైటీలో పెద్ద హీరోగా చలా (శివ) మణి అవ్వాలని లేదు.. నేను చదివిన చదువు, చేస్తున్న ఉద్యోగం సమాజంలో మంచికి ఉపయోగపడితే చాలు.. పలానా సార్ దగ్గరికి వెళ్తే తప్పకుండా న్యాయం జరుగుతుంది.. అని బాధితులు విశ్వసిస్తే చాలు.. మా పోలీస్ డిపార్ట్మెంట్ హీరో అయినట్లే.. ఎన్ని ప్రాంతాల్లో పని చేసినా.. నన్ను ప్రజలు ఆదరించారు. అది చాలు.. ఉన్నతాధి కారులు కూడా నన్ను నమ్మారు. అందుకే నాకు ఎమ్మిగనూరు బాధ్యతలు అప్పగించారు. ప్రభుత్వ ఆదేశాలు పాటిస్తా.. అసలు పోలీస్ ఉద్యోగం అంటేనే ఎన్నో సవాళ్లు.. రోజుకు ఎన్నో ఫిర్యాదులు, బాధితులు స్టేషన్లకు వస్తుంటారు.నా సిబ్బందికి కూడా ఇదే చెప్తాను. ఒత్తిళ్లకు తలొంచి తప్పు చేస్తే సహించను. ఆయన సిద్ధాంతం వేరు.. న్యాయం వైపు, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొంచకుండా నిజాయితీగా పనిచేసే అధికారులను చాలా అరుదుగా చూస్తుంటాం.అలాంటి అధికారే ఆయన.. ఎమ్మిగనూరు పట్టణ సిఐ సుదర్శన్ రెడ్డి.....ఎమ్మిగనూరు టౌన్ సీఐ సుదర్శన్ రెడ్డి బదిలీని నిరసిస్తూ శనివారం ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టారు. స్థానిక సోమప్ప సర్కిల్లో రాస్తారోకో నిర్వహించారు. భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. నిజాయితీగా విధులు నిర్వహించి పట్టణంలో అల్లరి మూకలను అణచివేసి శాంతి భద్రతలను కాపాడారన్నారు. ఆయనను మూడు నెలలకే బదిలీ చేయాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. బదిలీని వెంటనే ఆపాలని వారు డిమాండ్ చేశారు.

# తల్లికి వందనం తక్షణమే అందించాలి

### ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు తక్షణమే అమలు చేయాలి

**గోనెగండ్ల నవంబర్ 09 సూర్య న్యూస్ :** విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేయాల్సిన తల్లికి వందనం డబ్బులను తక్షణమే అందించాలని సిపిఎం మండల నాయకులు




నరసింహులు, గిరిరాజు లు డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ ఇచ్చిన ప్రజాపోరు కార్యక్రమంలో భాగంగా శనివారం గోనెగండ్ల మండలంలోని అగ్రహారం గ్రామంలో కరపత్రాలు పంచుతూ ప్రజా సమస్యలపై ప్రచారం నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి అమ్మ ఒడి కుటుంబంలోని ఒక విద్యార్థికి మాత్రమే ఇచ్చారు, మేము అధికారంలోకి వస్తే చదువుకునే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పేరుతో ఇస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి ఐదు నెలలైనా ఇవ్వకపోవడం దారుణం అన్నారు. దేశ భవిష్యత్తు నిర్మాతలైన విద్యార్థుల బాధ్యతను ప్రభుత్వం వెంటనే తీసుకోవాలన్నారు. అగ్రహారం గ్రామంలో ప్రజలంతా ఎదుర్కొంటున్నటువంటి స్మశాన సమస్యను అధికారులు ప్రత్యేక చొరవతో పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికై నవంబర్ 15న గోనెగండ్ల ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగే ఆందోళనలో అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కరపత్రం ప్రచార కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దయ్య, రమేషు, బాబు, ఫక్రుద్దీన్, ప్రభాకర్ రెడ్డి, అందరి బంగారప్ప, వెంకటేష్, రంగస్వామి, గోవిందు, పరమేష్, హనుమంత రెడ్డి, తిమ్మారెడ్డి, రామిరెడ్డి, మొటి లక్ష్మన్న, చిన్న హనుమంతు, పెద్ద దిగ్గెన్న, గుడిసె హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కీటకిటలాడిన

# మహానంది క్షేత్రం

**మహానంది నవంబర్ 09 సూర్య న్యూస్** ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది క్షేత్రంలో మహానందీశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ కొనసాగింది. కార్తీక మాసం రెండవ





శనివారం సెలవు దినం కావడంతో భక్తులు వివిధ ప్రాంతాలనుండి అధిక సంఖ్యలో క్షేత్రానికి చేరుకున్నారు. ముందుగా భక్తులు రుద్రగుండంలో పుణ్యస్నానాలు చేసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యూ లైన్ల ద్వారా శ్రీకాశమేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామివార్లను వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు. అలాగే భక్తులు కార్తీక మాసం రెండవ శనివారం నవ నందులు ప్రథమనంది, సోమనంది, నాగనంది ,సూర్య నంది ,కృష్ణ నంది ,శివ నంది, గరుడ నంది ,వినాయక నంది, మహానంది లను దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ.ఓ ,నల్ల కాలువ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ఉద్యోగులు పలు చర్యలు తీసుకున్నారు.

# ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు..?

### చోద్యంచూస్తున్న సంబంధిత అధికారులు..?

**పామిడి నవంబర్ 09 సూర్య న్యూస్** రాష్ట్రంలోనే రెండు బొంబాయి గా పేరుగాంచిన పామిడి పట్టణంలో నిరంతరం వ్యాపారాల కోసం చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి రోజుకు వందలాది మంది వస్తుంటారు దీన్నే ఆసరాగా చూసుకొని ఫాస్ట్ ఫుడ్ సెంటర్ వారు ఇష్టానుసారంగా సద్దిపిండి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో టేస్టింగ్ సాల్టు అధికంగా కలిపి ప్రజల ప్రాణాలతో చెలగాటలాడుతున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు వివరాల్లో వెళితే పామిడి పట్టణంలో తోపుడు బండ్లు హోటల్ టీ స్టాల్ వారు ఇష్టారాజ్యంగా వ్యవహరించి పట్టణ ప్రజలు ఏమాత్రం అనారోగ్యాలు పడిన కేవలం పాస్పోర్ట్ సెంటర్ యజమాన్యం వారు డబ్బు కోసమే పని చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం తూతూ మంత్రంగా తనిఖీలు చేసే గత ఆరు నెలల నుంచి ఏ మాత్రం తనిఖీలు చేయకుండా గుర్తు చప్పుడు కాకుండా వ్యవహరించి రోడ్డు మైండ్ సెంటర్లో తనిఖీలు చేసినప్పుడు ఒకటి రెండు హోటళ్లు మాత్రం





తనిఖీలు చేసి గాలికి వదిలేస్తున్నారని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇలాంటి వారు తనిఖీలు తూతూ మంత్రంగా చేసిన రోజులు ప్రజల ప్రాణాలు పోవడం కష్టం ఎందుకంటే వారి వ్యాపారాల కోసం ఫ్రిడ్జలో రెండు మూడు రోజులు మిగిలిన దోశ పిండి పూరీలు ఆండావుగానిలో టెస్టింగ్ సాల్టు అధికంగా ఏసి ప్రజల ప్రాణాలు తీస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## మురికి కాలువలు విద్యుత్ దీపాలను

# వెంటనే ఏర్పాటు చేయండి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి మల్లికార్జున

**రాయదుర్గం నవంబర్0 9 సూర్య న్యూస్** శాంతినగర్ గౌడ లేవట్లో మౌలిక సరైన సదుపాయాలు లేకపోవడంతో ఆ కాలనీలో ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.. శనివారం



రాయదుర్గం పట్టణంలోని సిపిఎం పార్టీ నాయకులతో కలిసి గౌడ లేవట్లో నందు పర్యటించి ఆ కాలనీలో నివాసం ఉం టున్న ప్రజలను కలిసి వారు ఎదుర్కొం టున్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు. సిపిఎం కమిటీ సభ్యుడు మల్లికార్జున మాట్లాడుతూ. ప్రజలు త్రీవ మైన సమస్యలతో కొట్టముట్టలా డుతున్నారని ప్రధానంగా కాలనీలో అనేక సంవత్సరాల మురికి కాలువలు సిసి రోడ్లు విద్యుత్ దీపాలు లేకపోవడంతో సమస్యలను ఎదుర్కొంటున్నామని ప్రజలు సిపిఎం బృందానికి తెలియజేశారని తెలిపారు.గతంలో కాలనీలో సిపిఎం బృందం పర్యటించి మున్సిపల్ అధికారులు దృష్టికి పాలకుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. మున్సిపల్ అధికారులు కనీసం ఆ కాలనీ వైపు కన్నెత్తి కూడా చూడలేని పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు. మధు. తిమ్మరాజు హనుమంతు రమేష్. నాగేష్. నాయక్. మారన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆకలి తీర్చడంలో ముందు ఉంటాం

### -యువశక్తి ఫౌండేషన్


**రాయదుర్గం నవంబర్09 సూర్య న్యూస్** రామకృష్ణ వృద్ధుల ఆశ్రమంలోగలగల గ్రామ నివాసి అయిన మంజు కూతురి మొదటి జన్మదినసందర్భంగా వితరణ కార్యక్రమం ఏర్పాటు



చేశారు. శనివారం రాయదుర్గం పట్టణంలోని సామాజిక సేవ కార్యక్రమాలలో సమాజ శ్రేయస్య ధ్యేయంగా అనేక సేవలు అందిస్తున్న యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు రుచికరమైన సదుపాయం అందించారు. ఈ సందర్భంగా యువశక్తి ఫౌండేషన్ యువత, మరియు వ్యవస్థాపకులు పూలకుంట దివాకర్ మాట్లాడుతూ ఈ విధమైన కార్యక్రమాలు మా సంస్థ ఆధ్వర్యంలో చేయడం చాలా సంతోషంగా అని అన్నారు ఆదర్శంగా ఎన్నో అన్నదాన కార్యక్రమాలకు సహకరిస్తున్నారు అని, ఇలాంటి స్పందన వచ్చినందుకు, సమాజ సేవలో మేము పాల్గొని అనేక అన్నదాన కార్యక్రమాలు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమాలకు ముందుకు వస్తున్న దాతలకు కడుపు నిండా అన్నం పెట్టె పుణ్యంకు మించిన అదృష్టం మరొకటి ఉండదని, అలాంటి వారికి అభినందనలు తెలుపుతున్నామని అన్నారు.

## కర్లపాటి ట్రస్ట్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం పంపిణీ

**జగ్గయ్యపేట నవంబర్ 09 సూర్యన్యూస్** కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వామి రామానంద సరస్వతి స్వామి వారి ఆశీస్సులతో హెచ్ఐవి బాధిత పిల్లలకు నవంబర్ మాసానికి పౌష్టికాహారాన్ని, శనివారం కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం లో అందజేసామని ఆ సంస్థ



వ్యవస్థాపకులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు స్వామి వారి ఆశీస్సులతో ట్రస్ట్ ఈ సేవా కార్యక్రమాన్ని గత 29 మాసాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రస్తుతం ఆరు వేల రూపాయల విలువైన ఆహార సామాగ్రిని బాలలకు అందజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాయపూడి వెంకటేశ్వరరావు,శ్రేయస్సు ప్రతినిధి రాజశేఖర్ ,లక్ష్మి,విజయ కుమారి ట్రస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం సందర్భంగా రామలింగేశ్వర స్వామికి


# విశిష్ట పూజలు నిర్వహించిన భక్తులు

**దుత్తలూరు నవంబర్ 09 సూర్య న్యూస్ :** దుత్తలూరు మండలం దుత్తలూరు సంజీవ శిఖరం పై వెలసివున్న శ్రీ రామలింగేశ్వర స్వామికి కార్తీక మాసం ప్రారంభ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విశిష్ట పూజలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మరియు పూర్వ పాత్రికేయులు గుండ్రా నరసింహా రావు తెలిపారు.నవంబర్ 2వ తేదీ నుండి నెలరోజుల పాటు స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇందులో భాగంగా ఆయన సంజీవ క్షేత్రం యొక్క విశిష్టతను భక్తులకు తెలియ జేశారు.

**సంజీవ క్షేత్రం విశిష్టత :** త్రేతా యుగంలో సీతమ్మ తల్లి జాడ కనుగొనే ప్రయత్నంలో శ్రీరామచంద్రుల వారికి నమ్మినబంటుగా పేరొందిన హనుమంతుడు వింధ్య పర్వతాల నుండి సంజీవ కొండను ఎత్తుకెళ్తుండగా మధ్యలో ఈ ప్రాంతం (దుత్తలూరు)లో ఒక భాగం ఇచ్చట జారిపడినట్లు పూర్వీకుల ద్వారా తెలియ వచ్చింది. ఆనాటి నుండి ఈ క్షేత్రాన్ని సంజీవ శిఖరంగా పిలుస్తున్నారు . ఆకాశమార్గాన రామేశ్వరం వైపు వెళుతున్న శ్రీరామ లక్ష్మణులు ఈ కొండపై సేదదీరి శివలింగాన్ని ప్రతిష్టించినట్లు చారిత్రక కథనాల ద్వారా వెలుగులోకి వచ్చింది. అప్పటినుండి ఈ శిఖరం శ్రీ రామలింగేశ్వర స్వామి క్షేత్రంగా భాసిల్లుతోంది.

**కామాక్షమ్మ కథ:(జరిగిన కథ)** దుత్తలూరు గ్రామ నివాసి కామాక్షమ్మ అనునామెకు గొంతు, మెడ మధ్య భాగంలో పెద్ద కణితి ఏర్పడింది. వైద్యులకు చూపించినా ఫలితం లేకపోవడంతో అనారోగ్యంతో ఆమె బాధపడుతుండేది. ఒకరోజు పశువుల గడ్డి కోసం కొండ ప్రాంతానికి వెళ్లి , గడ్డిమోపు నెత్తిన పెట్టుకొని ఇంటికి వచ్చింది. ముఖం కడుక్కునే సమయంలో కణితి కనిపించకపోవడంతో ఆమె ఆనందానికి అవధులు లేకుండా ఎగిరి గంతులేసి విషయాన్ని గ్రామస్థులకు తెలిపింది. అందరూ ఆలోచన చేసి ఈ కొండ పరిసరాల్లో వెదికారు.ఏమీ కనిపించకపోవడంతో ఈ ప్రాంతంలో సంజీవ లతల మహిమలు ఉన్నాయని గ్రహించి ఆనాటి నుండి కొండపై ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి విగ్రహానికి పూజాభిషేకములు చేయడం ప్రారంభించినట్లు వయోవృద్ధులు చెబుతున్నారు.

**కరువు రక్కసి - కుంభవృష్టి :** రావణాసురుడు తన చెల్లెలు సూర్పణఖ కోసం విశాలమైన భాగాన్ని సుమారు నలువైపులా



50 ఆమడల దూరంతో సమానంగా పంచిపెట్టినట్లు చెబుతుంటారు. అప్పుడప్పుడు ప్రకృతి పగబట్టడంతో ఏడేళ్లకోసారి ఈ ప్రాంతాల్లో వర్షాలు లేక కరువు కాటకాలు విలయతాండవం చేసేవి.ఈ సందర్భాల్లో కొండ చుట్టూ ఉన్న పరిసర గ్రామాల ప్రజలు మహాశివరాత్రి పర్వదినాన భాజ భజంత్రీలతో తమ మొక్కుబడులు చెల్లించుకుని అత్యంత నియమ నిష్టలతో పూజాభిషేకాలు జరిపేవారు. అంతట పరవశించిన పరమేశ్వరుడు (శ్రీ రామలింగేశ్వర స్వామి) భక్తుల తిరుగు పయనంలో కుంభవృష్టి కురిపించేవాడని పెద్దలు వివరిస్తున్నారు.

**భస్మీ పటలం - బహుపరాక్ :** దుత్తలూరు గ్రామంలోని పూరిళ్ళు అప్పట్లో ప్రతి ఏటా అగ్గిరవ్వలు పడి కాలిపోతుండేవి. ఎందుకు ఇలా జరుగుతుందో అంతు బట్టని గ్రామస్థులు ఈవైపు పయనిస్తున్న సాధువులను ఆపి సదరు విషయాలను చెప్పడంతో కొండపై ఉన్న శివలింగానికి ఎదురుగా గ్రామ పొలిమేరల్లో నంది విగ్రహాన్ని ప్రతిష్టించాలని సూచించిన వెంటనే గ్రామస్థులు ఆ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసిన తర్వాత నుండి గ్రామంలోని ఇళ్ళు భస్మీపటలం బారి నుండి తప్పించుకున్నట్లు తెలియ వచ్చింది. కొండపైన శివలింగం, గ్రామం చివరన నంది విగ్రహం ఉండటంతో దుత్తలూరు శివాలయ ప్రాంగణంలో చేరి ఉంది.

**బసవన్న భాగ్యం:** పెద్దల కాలంలో గర్భవతులు సులభ ప్రసవం కోసం, గ్రామంలోని చిన్న, పెద్దలంతా కలిసి చెంబులతో వారధిగా నడిచి నందీశ్వరుని కొద్దిగా కదిలించి పశుగ్రాసం వేసి మొక్కుకొని ఒకే పేరు గల భార్యాభర్త (నారాయణ- నారాయణమ్మ )ల చేత ఆ నీటిని గర్భవతులకు తాపించిన తర్వాత కాన్పు సులభతరమయ్యేదని చారిత్రక కథనాల ద్వారా తెలియవచ్చింది.

**సంతాన సిద్ధి:** కార్తీక మాసంలో కొండపైకి చేరుకుని అక్కడ ఉన్న పురాతన వృక్షాలకు ముడుపులు కట్టి శివపార్వతులను పూజించిన యెడల సంతానం లేని వారికి శుభం జరుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. సంజీవ క్షేత్రం గా భాసిల్లుతున్న ఈ శిఖరం అభివృద్ధికి భూరి విరాళ దాతలు , సేవకులు అహర్నిశలు పాటుపడుతుండటం విశేషం. శ్రీకృష్ణదేవరాయల హయాంలోనూ మరియు శ్రీకాళహస్తి జమీందారుల పాలనలోను ఈ కొండ మరిన్ని వెలుగులు సంతరించుకున్నట్లు పరిశోధకులు అభిప్రాయం వ్యక్తపరుస్తున్నారు. ఇంతటి ప్రాశస్త్యం కలిగిన శిఖరాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసిన యెడల భావితరాల వారికి బంగారు ఆభరణంగా మారి విరాజిల్లగలదని ప్రతి ఒక్కరూ ఘంటాపథంగా నొక్కి వక్కాణిస్తున్నారు.

**అవధూత అద్భుతం :** అవధూత భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి (గొలగమూడి క్షేత్రం) వారు తన చివరి మజిలీలో దుత్తలూరు సంజీవ శిఖరానికి సమీపంలోని పెద్ద తోపు వద్ద కొంతకాలం తన సేవకులతో గడిపారు. వృద్ధాప్యంలో నడవలేని స్థితిలో కొండపైన గల శ్రీ రామలింగ స్వామిని తిలకించేందుకు గ్రామస్థుల ద్వారా డోలీ సాయంతో శిఖరానికి చేరుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా మేము నిన్ను మోయగలమా అని భక్తులు స్వామివారితో పలుకగా "నేను జొన్న బెండు మాదిరిగా తేలికగా ఉంటానని చెప్పడం, వారు అలవోకగా స్వామి వారిని కొండపైకి నడకదారిలో చేర్చడం జరిగింది." స్వామి వారు చెప్పిన విధంగా ఆయన ఎలాంటి బరువు లేకుండా ఉండటం అద్భుతమైన సంఘటనగా పలువురు ప్రశంసిస్తున్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## మొదకొండమ్మ గుడిలో అంబరానంటిన సంబరాలు

**దరేలా సర్పంచ్ పాండు రంగ స్వామి నేతృత్వంలో బాణా సంచా పెల్లులు**

**పాడేరు నవంబర్ 09 సూర్య న్యూస్:** రాష్ట్ర ముఖ్యంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ( కూటమి ప్రభుత్వం) శనివారం వివిధ కార్పొరేషన్





లిమిటెడ్ లకు నామినేటెడ్ పోస్టుల భర్తీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో గిరిజన ప్రాంత గిరిజన ముద్దు బిడ్డ స్వర్గీయ కిడారి. సర్వేశ్వరరావు కుమారుడు కిడారి. శ్రావణ్ కుమార్ కు గిరిజన సహకార సంస్థ ఛైర్పర్సన్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో శనివారం దరేలా సర్పంచ్ పాంగి . పాండు రంగ స్వామి నేతృత్వంలో శ్రీ శ్రీ శ్రీ మొదకొండమ్మగుడి లో శ్రావణ్ కుమార్ పేరిట ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గుడి ఆవరణలో బాణా సంచ పేల్చి అంబరానంటించి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా దరెలా సర్పంచ్ పాంగీ. పాండు రంగ స్వామి మీడియాతో మాట్లాడుతూ.... గిరిజన ప్రాంతం ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ( కూటమి ప్రభుత్వనికి) రుణపడి ఉంటామని, శ్రావణ్ కుమార్ కు గిరిజన సహకార సంస్థ ఛైర్పర్సన్ ఇచ్చి గిరిజనులకు మేలు జరిగే విధంగా చేశారనీ జీవితాంతం రుణపడి ఉంటామని ఛైర్పర్సన్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడ సర్పంచ్ కంబిడి. జ్ఞానప్రకాష్, శోభకోట సర్పంచ్ శశి భూషన్ నాయుడు, రోబ్బి. రాము, సుబారావు, ప్రసాద్, కోడ. సురేష్ కుమార్,రాంబాబు, భూషణం, సత్యారావు, స్వామి, మహేష్, త్రినాధ్, అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## మొదకొండమ్మ గుడిలో అంబరానంటిన సంబరాలు

**దరేలా సర్పంచ్ పాండు రంగ స్వామి నేతృత్వంలో బాణా సంచా పెల్లులు**

**పాడేరు నవంబర్ 09 సూర్య న్యూస్:** రాష్ట్ర ముఖ్యంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ( కూటమి ప్రభుత్వం) శనివారం వివిధ కార్పొరేషన్



లిమిటెడ్ లకు నామినేటెడ్ పోస్టుల భర్తీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో గిరిజన ప్రాంత గిరిజన ముద్దు బిడ్డ స్వర్గీయ కిడారి. సర్వేశ్వరరావు కుమారుడు కిడారి. శ్రావణ్ కుమార్ కు గిరిజన సహకార సంస్థ ఛైర్పర్సన్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో శనివారం దరేలా సర్పంచ్ పాంగి . పాండు రంగ స్వామి నేతృత్వంలో శ్రీ శ్రీ శ్రీ మొదకొండమ్మగుడి లో శ్రావణ్ కుమార్ పేరిట ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గుడి ఆవరణలో బాణా సంచ పేల్చి అంబరానంటి%శీ%చి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా దరెలా సర్పంచ్ పాంగీ. పాండు రంగ స్వామి మీడియాతో మాట్లాడుతూ.... గిరిజన ప్రాంతం ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ( కూటమి ప్రభుత్వనికి) రుణపడి ఉంటామని, శ్రావణ్ కుమార్ కు గిరిజన సహకార సంస్థ ఛైర్పర్సన్ ఇచ్చి గిరిజనులకు మేలు జరిగే విధంగా చేశారనీ జీవితాంతం రుణపడి ఉంటామని ఛైర్పర్సన్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడ సర్పంచ్ కంబిడి. జ్ఞానప్రకాష్, శోభకోట సర్పంచ్ శశి భూషన్ నాయుడు, రోబ్బి. రాము, సుబారావు, ప్రసాద్, కోడ. సురేష్ కుమార్,రాంబాబు, భూషణం, సత్యారావు, స్వామి, మహేష్, త్రినాధ్, అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## యురేనియం తవ్వకాలు చేపట్టమని గ్రామాలకు వచ్చి హామీ ఇవ్వాలి

**వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు**

**దేవనకొండ (రూరల్),నవంబర్ 09సూర్య న్యూస్** మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వుర ఫారెస్ట్ లో యురేనియం తవ్వకాలు చేపట్టబోమని ప్రభుత్వం గానీ ప్రభుత్వ



అధికారులు గానీ గ్రామాలకు వచ్చి ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.శనివారం నాడు మండలంలోని యురేనియం తవ్వకాల వలన నష్టపోయే గ్రామాలలో ఆయన



పర్యటించారు ఈ సందర్భంగా పి. కోటకొండ, గుండ్లకొండ గ్రామాల్లో గ్రామ సభల్లో ఆయన మాట్లాడారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి చర్యలు చేపడుతుందని కేవలం పత్రికా ప్రకటన చేసి చేతులు దులుపుకుంటున్నారని ప్రకటన ల ద్వారా కాకుండా కలెక్టర్ గాని మరియు ప్రభుత్వ పెద్దలు గ్రామాల్లో గ్రామ సభలు పెట్టి ప్రజలకు హామీ ఇవ్వాలని అయన కోరారు ఇదేనేమో తవ్వకాలు జరిగితే ఈ ప్రాంతం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అభం శుభం తెలియని రైతులు, వ్యవసాయ కూలీలు భారీగా నష్టాన్ని చవి చూడాల్సి వస్తుందని కార్పొరేట్ కంపెనీల కోసం పెట్టుబడిదారుల లాభాల కోసం పేద ప్రజల్ని జీవితాన్ని పణంగా పెట్టడం దుర్మార్గమని పేర్కొన్నారు యురేనియం తవ్వకాల వ్యతిరేకంగా కోటకొండ గుండ్లకొండ గ్రామాల్లో గ్రామసభల్లో తీర్మానం చేశారు.ఈ ప్రాంతంలో యురేనియం తవ్వకాలు తవ్వనివ్వమని ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే ప్రతిఘటిస్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కే వి నారాయణ అధ్యక్షులు బి వీర శేఖర్, వృత్తిదాల సంఘం రాష్ట్ర నాయకులు గురుశేఖర్ విద్యార్థి సంఘం నాయకులు అమర్, మండల నాయకులు సూరి, కౌల్యాట్ల అస్లాం భాష, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కుళ్లిన ప్రేగులు, కోళ్ల కాళ్ళు ఎక్కడికి పయనం..!

**రాణి,మహారాణి టూ గడిగరేవుల వందల కేజీల కోళ్ల వ్యర్థాల కేరాఫ్ అడ్రస్ గడిగరేవుల చేపల చెరువుకా..?..ప్రజలు తినే చేపల పెంపకమా....క్యాట్ ఫిష్ పెంపకమా...!**

**నంద్యాల రైల్వే స్టేషన్ నుంచికలకత్తా...బెంగుళూరుకు తరలింపు...!...ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం అదే క్యాట్ ఫిష్ జోరుగా వ్యాపారం..!**

**మత్య శాఖ,కాలుష్య నివారణ ,భూగర్భ,జల వనరులు,రెవెన్యూ,పోలీస్ శాఖ చోద్యం చూస్తున్నారా...?...రాక్షస చేపల చెరువుపై తనిఖీలు నిల్...!**

**టన్నుల కొద్దీ రవాణా మామూళ్ల మత్తులో అధికారులు...!...చేపల చెరువుల పై అధికారులు దాడులు ఎందుకు చేయలేకపోతున్నారు..?**

**నంద్యాల టౌన్ నవంబర్ 09 సూర్య న్యూస్** జిల్లా లో రాక్షస చేపలు క్యాట్ ఫిష్ చేపల పెంపకం జోరుగా సాగుతోంది.ప్రభుత్వం నిషేధించిన కొందరు అధికారులు







మామూళ్ల మత్తులో జోగుతూ చేపల్ చెరువు పై కన్నెత్తి చూసిన పాపాన పోలేదు.క్యాట్ ఫిష్ పెంపకం ను సుప్రీం కోర్టు నిషేదం విధించిన సంగతి తెలిసిందే.మనుషులు తినడానికి జల పుష్పాలు అంటూ నదుల్లో,చెరువుల్లో ,రిజర్వాయర్ లలో ఉండే చేపలను ఇష్టంగా తింటారు. చికెన్, మటన్ ధరలు పెరిగిపోవడంతో మాంసాహారులు తక్కువ ధరకు లభిస్తాయని చేపలను కొనుగోలు చేస్తున్నారు.ప్రజలు చేపలను ఎక్కువగా తింటున్నారని కొందరు తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు అర్జించాలని ప్రభుత్వం నిషేధించిన క్యాట్ ఫిష్ పెంపకాన్ని బహిరంగంగా విక్రయిస్తున్నారు. మనుషులు కొన్ని చేపలనే ఇష్టంగా తింటారు.చేపల్లో ఎన్నో రకాల చేపలు ఉన్న తక్కువ ధరకు దొరికే చేపలు కొనుగోలు చేయడం అలవాటైంది. తక్కువ ధరకు దొరుకుతున్నాయని రాక్షస చేపలైన క్యాట్ ఫిష్ చేపలను తిని అనారోగ్యాల పాలవుతున్నారు.క్యాట్ ఫిష్ చేపలు నల్లగా,భీతి గొలిపే విధంగా ఉంటాయి.క్యాట్ ఫిష్ చేపలు తింటే ప్రాణాలకే ప్రమాదం.పెద్ద తల,నోరు పెద్దగా ఉండి పెద్ద సైజ్ లో కనిపించే ఈ చేపలను క్యాట్ ఫిష్ అని కొందరు ఫంగస్ చేపలు అని పిలుస్తారు.క్యాట్ ఫిష్ చెరువుల్లో ప్రమాదవశాత్తు మనుషులు పడితే క్షణాల్లో తినివేసే రాక్షస చేపలు అంటున్నారు. పొరపాటున ఈ క్యాట్ ఫిష్ చేపలకు చేతి వ్రేళ్ళు కొరికి పడేస్తాయి.నంద్యాల రైల్వే స్టేషన్ నుంచి బెంగళూర్,కలకత్తా ప్రాంతాలకు భారీగా రవాణా జరుగుతున్న మాములు చేపలా,క్యాట్ ఫిష్ చేపలా అని అధికారులు తనిఖీలు చేస్తే ఒట్టు. చేపల చెరువుల యజమానులు లక్షలు సంపాదిస్తూ వివిధ శాఖల అధికారులతో చీకటి ఒప్పందాలు కుదుర్చుకోవడంతో తనిఖీలు నిల్. చేపల చెరువు యజమానికి కొందరు రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతో యదేచ్చగా రవాణా సాగిస్తున్నారు.వివరాల్లోకి వెళితే నంద్యాల జిల్లా పరిధిలో నీ గడిగరేవుల గ్రామంలో కొన్నేళ్ల క్రితం గోరుకల్లు రిజర్వాయర్ నిర్మాణానికి మట్టి అవసరం పడింది.కొందరు రైతులు అప్పట్లో తమ పొలాల్లో మట్టిని గోరుకల్లు రిజర్వాయర్ కు ఇచ్చారు.భారీగా మట్టి తీయడంతో పెద్ద,పెద్ద గుంతలు ఏర్పడ్డాయి.కుందూ సమీపంలో ఉండడంతో భీమవరం కు చెందిన ఒక చేపల చెరువు యజమానికి తెలిసింది.కుందూ పక్కన ఉండడం,చేపలు పెంచేదానికి నీటి వసతి ఉందని గ్రహించాడు.గ్రంలోని ఆ భూముల రైతులతో మాట్లాడుకొని చేపల చెరువులు పెట్టేందుకు అంగీకారం తీసుకున్నారు.ఖాళీ గంటలకు పెద్ద మొత్తంలో డబ్బులు వస్తుండడంతో చేపల చెరువు ఉంటే పలువురికి ఉపాధి అవకాశాలు వస్తాయని



రైతులు ఒప్పుకున్నారు.భీమవరం కు చెందిన వ్యాపారి మొదట్లో ఒకరుగా వచ్చి తోటి వ్యాపారులను అక్కడినుంచి తెప్పించి పలు చెరువుల్లో చేపల పెంపకం చేపట్టారు. మనుషులు తినే మాములు చేపలు పెంచి వ్యాపారం చేస్తున్నారని మొదట్లో గ్రామ ప్రజలు అనుకున్నారు. ప్రతినిత్యం నంద్యాల నుంచి కుళ్లిన ప్రేగులు,కోళ్ల వ్యర్థాల,చెడిపోయిన మాంసం వ్యర్థాలు ఆటోల్లో భారీగా వస్తుండడంతో గ్రామ ప్రజలు ఎక్కడికి పోతున్నాయి అని వాకబు చేశారు. చేపల చెరువుకు వెళుతున్నాయని గ్రహించారు.నిత్యం నంద్యాల నుంచి చికెన్ సెంటర్ దుకాణాల్లో కొందరు తక్కువ ధరకు వ్యర్థాలను కిలో ఐదు,ఎనిమిది రూపాయలకు కొనుగోలు చేసి గడిగరేవుల చేపల చెరువు కు తరలిస్తున్నట్లు సమాచారం.వ్యాపారం అధికం కావడంతో కుళ్లిన వ్యర్థాల వ్యాపారుల మధ్య పోటీ పెరిగింది.దీంతో నంద్యాలలో ఈ వ్యాపారాలు చేసే వారి మధ్య ఇటీవల పంచాయితీలు జరిగి ఏరియాలు పంచుకొని చికెన్ దుకాణాల యజమానులకు అడ్వాన్సులు సైతం ఇచ్చినట్టు తెలుస్తోంది.నంద్యాల నుంచి రోజు నూరు నుంచి రెండు వందల కేజీల వ్యర్థాలు వెళుతున్నట్టు సమాచారం. ప్రాణాంతకమైన ఈ పదార్థాలు ప్రాణాలకే ప్రమాదం.రోడ్డు వెంట దుర్గంధం వెదజల్లుతూ ,ప్రేగులు,కోళ్ల కాళ్ళు, విషపదార్థాలు ఉన్న ఈ వ్యర్థాలు చేపలకు మంచి ఆహారం. మాములు చేపలు ఇలాంటివి తినవని కేవలం క్యాట్ ఫిష్ చేపలు మాత్రమే తింటాయి అని తెలుస్తోంది. చేపల చెరువులో క్యాట్ ఫిష్ పెంచడం వల్ల పర్యావరణానికి హాని,భూగర్భ జలాలు కలుషితం కావడం, అంటు రోగాలు,చర్మ వ్యాధులు,క్యాన్సర్ వచ్చే ప్రమాదం అధికంగా ఉంది.రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో క్యాట్ ఫిష్ తినడం వల్ల ఎందరో క్యాన్సర్ భారిన పడటాన్ని గుర్తించి సుప్రీం కోర్టు నిషేదం విధించింది.కుళ్లిన వ్యర్థాలు,కోళ్ల కాళ్ళు,కుళ్లిన కళేబరాలు చేపలకు వేయడం వల్ల తక్కువ సమయంలో చేపలు పెద్దగా కావడంతో యజమానులకు లక్షల వర్షం కురుస్తుంది. చేపల చెరువులకు సాధారణంగా నీళ్ళు అవసరం. ఒక్కరూపాయి ఖర్చు లేకుండా,ప్రభుత్వ అనుమతులు లేకుండా కుందూ లో ప్రవహించే నీటిని మోటార్లు పెట్టీ చెరువులు నింపుకుంటున్నా అధికారులకు కనిపించదు. చేపల చెరువుల్లో నీటిని కొద్ది రోజులకు మార్చాల్సి ఉంది.కానీ కుళ్లిన,వాసన వస్తున్న ఆ నీటిని తిరిగి కుందూ లోనే కలుపుతున్నట్టు సమాచారం.చేపల చెరువు ఏర్పాటు వల్ల సమీపంలోని భూగర్భ జలాల పరిస్ట్టి తలుచుకుంటేనే ఒళ్ళు జలదరిస్తుంది.ప్రాణాలకే ప్రమాదం అయిన దుర్గంధం తో వాతావరణ కాలుష్యం,భూగర్భ జలాలు,పర్యావరణ కాలుష్యము, అంటు రోగాలు ప్రబిలే అవకాశం కనిపిస్తుంది.చేపలు ఈ వ్యర్థాలు తింటూ ఒంటి నిండా రోగాలతో పెరుగుతాయి.వీటిని ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న చెక్ పోస్టులు ఉంటే అక్కడి సిబ్బందిని మ్యానేజ్ చేస్తున్నట్టు సమాచారం.నిత్యం ప్రాణాలు హరించే క్యాట్ ఫిష్,రాక్షస చేపలు తరలి వెళుతున్నా పర్యావరణ, భూగర్భ, మత్య శాఖ,రెవెన్యూ,పోలీస్ శాఖ తనిఖీలు చేయక పోవడం విశేషం.మరో వైపు విద్యుత్ శాఖ వారు కమర్షియల్ కనెక్షన్ ఇచ్చారో,రైతుల పేర్లు పెట్టీ విద్యుత్ కనెక్షన్ తీసుకున్నారో అధికారులే చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.నంద్యాల ప్రాంతంలో మరో చోట సైతం క్యాట్ ఫిష్ పెంపకం సాగిస్తున్నట్లు సమాచారం.ప్రజల ప్రాణాలు ముఖ్యమా...కొందరు వ్యాపారులు ఇచ్చే కాసులు ముఖ్యమో అధికారులు తేల్చుకోవాలి.ఈ వార్త సూర్య న్యూస్ లో రావడం ఆలస్యం కొందరికి కాసుల వర్షం కురుస్తుంది. బ్యాచులు, బ్యాచులు, గుంపులు ,గుంపులుగా అక్కడికి చేరుకొని పబ్బం గడుపుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చేపల చెరువుల వద్ద పోలీసులు కన్నేస్తే అక్కడికి ఎవరెవరు చేరుకుంటారో తెలుస్తుంది. సోమ్మొకడిది, సోకోకడిదిగా మారిపోయింది.వార్తలు రాయడం ఒకరిది.... ఆదాయం మరొకరిదిగా మారిపోయింది. కలికాలం ఏమి చేయలేని పరిస్థితి. ఎనీ ఇన్వెస్టిగేషన్ న్యూస్,కొందరి జొబుల్ ఫుల్ విలేక రులపై బెదిరింపులకు పాల్పడుతున్న అక్రమ వ్యాపారస్తు...

## గిరిజన కోపరేటీవ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్పర్సన్‌గా కిడారి శ్రావణ్ కుమార్

**పలువురు అభినందనలు**

**పాడేరు నవంబర్ 09సూర్య న్యూస్:** రాష్ట్ర ముఖ్యంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంయుక్తంగా (కూటమి ప్రభుత్వం) శనివారం పలు కార్పొరేషన్ లిమిటెడ్స్ ఛైర్పర్సన్ ను కేటాయిస్తూ ప్రకటన చేసిన విషయం పాఠకులకు





తెలిసిందే ఈ నేపథ్యంలో గిరిజన ప్రాంతానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ సంయుక్తంగా పెద్దపీట వేస్తూ మాజీ మంత్రి కిడారి. శ్రావణ్ కుమార్ కు గిరిజన కోపరేటీవ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్పర్సన్ గా నియమిస్తూ ఉత్తర్వు0 జారీచేసింది.ఈవిషయం తెలుకున్న పార్టీనేతలు, కార్యకర్తలు, అభిమా నులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్య లో పాడేరులో క్యాంప్' కార్యాల యంలోట చేరుకొని పుష్ప గుచలు అందజేసి అభినందనాలు తెలిపారు.అనొందోస్తవల్లో స్వీట్స్ పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం వర్ధిల్లాలని, చంద్రబాబు నాయుడు జిందాబాద్ అంటూ, శ్రావణ్ కుమార్ నాయకత్వం వర్ధిల్లాలనీ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.క్యాంపు కార్యాలయం నుండి స్వర్గీయ కిడారి సర్వేశ్వరరావు ఘాట్ కు చేరుకొని ఘననివాలు అర్పించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో చేరుకొని మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి.శ్రావణ్ కుమార్ విలేకర్ల సమావేశంలో ఏర్పాటు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం గిరిజనులకు పెద్దపీట వేస్తూ నాకు గిరిజన కోపరేటీవ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్పర్సన్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానాని, నా తండ్రి మరణతరం నా కుటుంబాన్ని, గిరిజన ప్రాంతప్రజలకు వెన్నంటి ఉండి అన్నివిధాలుగా ఆదరించారని, జీవితాంతం రుణపడి ఉంటానని, నామీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయబోనని, జిసిసి అభివృదికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి. సంధ్యారాణి సలహాలు సూచనలు పాటిస్తూ జిసిసి ని మరింత బలోపేతనం చేస్తానని అన్నారు . విలేకర్ల సమావేశంలో దరెలా సర్పంచ్ పాంగి. పాండు రంగస్వామి, గూడ సర్పంచ్ కంబిడి.జ్ఞానప్రకష్, కుమడ మాజీ సర్పంచ్ కూడా. వెంకట రావు, హుకుంపేట మండల కార్యదర్శి సత్యవతి, సూర్యకాంతం, పి ఎ సి ఎస్ మాజీ సభ్యులు రాంబాబు, రాజేంద్ర ప్రసాద్, మహేష్, బుక్క జగదీష్,పాతకోట మాజీ సర్పంచ్, రామలింగం, మండి కిషోర్ కుమార్, అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేపై జనంల్లో బిన్నాభిప్రాయాలు

**ఒక్కొ ఇంటి డాటా తీసీకునేందుకు ఎన్యుమరేటర్ కు గంట సమయం**

**మహబూబాబాద్ నవంబర్ 09 సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే ధ్వారా కులాల ఘణన తెలుసుకొని వారికి ఆర్థిక ,సామాజిక ఇతర వివరాలు తెలుసుకోవాలని



బావించినా క్షేత్ర స్థాయిలో ఎన్యూ మరేటర్ లకు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్థుంది.బయ్యారం మండలంలో 15,141 కుటుం బాలకు ఈ నెల 6 నుండి 8 వరకు కుటుంబ సర్వే చేసి ప్రతి ఇంటికి స్టిక్కర్ లు అతికించారు.మండల కేంద్రంలో శనివారం సర్వేకు 106 సిబ్బంది ,10 మంది సూపర్ వైజర్ ఎప్పటికప్పుడు సర్వేను పరిశీలించారు.76 విషయాలపై గణన చేయవల్సి ఉండగా కొంత మంది వారి కులాలు చెప్పడంలో తడబడుతున్నారు.వారి ఆదారు నెంబర్ లు ఇవ్వడానికి కూడా ససేమిరా అంటున్నారు.ఆర్థిక విషయాల్లో ,ఉద్యోగ విషయాలలో తప్పులు చెబుతున్నట్లు సమాచారం.బ్యాంకు వివరాలు ఇచ్చేందుకు ససేమిరా సహకరించడం లేదని తెలుస్థుంది.ఎన్యూమరేటర్ లు ఒకటి ,రెండు ఇండ్లు సర్వే చేసే సరికే వారు అలిసిపోయే పరిస్థితి కనబడుతుంది.ఏది ఏమైనా సర్వే పూర్తి అయ్యే సరికి వారికి నరకం చూడాల్సి వస్తుందని అని సర్వే సిబ్బంది చర్చించుకుంటున్నారు.

## మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్థిక సహాయం

**తాళ్ళపూడి నవంబర్ 09 సూర్య న్యూస్ :** అంధురాలు, ఒంటరి మహిళ అయిన తాళ్లపూడి వాసి ఆరాధ్యుల సూర్యభాస్కరలక్ష్మికు మెడిసిన్ ఖర్చులకు, కుటుంబ పోషణకు మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో 6 వేల రూపాయల ఆర్థికసాయం అందజేయు కార్యక్రమం10వ తేది, ఆదివారం సా.4:00 గం.కు తాళ్ళపూడి లో ఉన్న మంగన్న గారి హాస్పిటల్ వద్ద ఏర్పా టు చేయడమైనది కావున,అవకాశం ఉన్న మానవత సభ్యులు,బాధ్యులు తప్పక సరిగ్గా హాజరుకా గలరు,అని తాళ్ళపూడి మండల మానవత అధ్యక్షులు అంకెం సురేష్ కుమార్ తెలిపారు.

# తన స్థాయి మరిచి మాట్లాడుతున్న జోగి

### టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్09 సూర్యన్యూస్** మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ను విమర్శించే స్థాయి మాజీ మంత్రి జోగి రమేష్ కు లేదని నియోజకవర్గ తెదేపా సీనియర్



నాయకులు మరియు రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతా రామయ్య మండిపడ్డారు. మైలవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు సంస్కారం లేకుండా మాట్లాడిన జోగి అధికారం కోల్పోయిన తర్వాత నీతి వాక్యాలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఉద్యోగాలు ఇప్పిస్తానని సొంత సామాజిక వర్గానికి చెందిన వారి వద్ద డబ్బులు తీసుకున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు.రాజకీయాలు, వ్యక్తిత్వాలు, సంస్కారం గురించి జోగి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని విమర్శించారు.డబ్బు కోసం ఆశపడి నియోజకవర్గ టికెట్ ను అమ్ముకొని పెదన వెళ్లిన వ్యక్తిత్వం జోగి రమేష్ దని ఆరోపించారు. జోగి మంత్రిగా ఉన్నప్పుడు ఎవరు లబ్ధి పొందారో బహిరంగంగా చెప్పాలని సవాల్ చేశారు. తన సొంత నియోజకవర్గం మైలవరం అని చెప్పుకునే వ్యక్తి మంత్రిగా నియోజకవర్గ అభివృద్ధికి ఏ విధమైన కృషి చేశారో చెప్పాలని ఈ సందర్భంగా ప్రశ్నించారు. కృష్ణా నదికి వరదలు వస్తే జోగి కనిపించకుండా పారిపోయాడని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు బూడిదను అక్రమంగా తోలుకున్న జోగి ఎమ్మెల్యేపై అభాండాలు వేశాడని దుయ్యబట్టారు. ఎమ్మెల్యే వసంత పై అవాకులు, చవాకులు పేలితే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# ప్రజా సమస్యలపై దృష్టి సారించండి

### డిసిసి అధ్యక్షులకు పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల దిశ నిర్దేశం



**హిందూపురం నవంబర్ 09 సూర్య న్యూస్** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల అధ్యక్ష తన విజయవాడలో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల డీసీసీల అధ్యక్షులకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో పిసిసి అధ్యక్షురాలు మాట్లాడుతూ మీ మీ జిల్లాలలో ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. వారానికి ఒకటి రెండు సార్లు జిల్లా సమస్యలపై సమావేశాలు ఏర్పాటు చేసుకొని ప్రజలను చైతన్య పరచాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అనంతపురం డిసీసి అధ్యక్షులు మరియు శ్రీ సత్య సాయి జిల్లాల డిసిసి అధ్యక్షులు యం .యచ్ ఇనాయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయంలో

# సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం

**మిర్యాలగూడ నవంబర్ 09 సూర్య న్యూస్** మిర్యాలగూడ పరిధిలోని గూడూరు గ్రామంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శ్రీ సీతా రామాంజనేయ స్వామి



దేవాలయంలో శనివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ధైద సంజీవరెడ్డి మాట్లాడుతూ కార్తీక మాసం యొక్క విశిష్టతను తెలియజేశారు. కార్తీక మాసంలో శివుడు భూలోకానికి వస్తారని హిందూ బంధువులకు ఈ మాసం ఎంతో పవిత్రమైందని అన్నారు.సత్యనారాయణ స్వామి వ్రతాన్ని దేవాలయం లో చేస్తే ఎంతో పుణ్యం లభిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా 50 జంటలు వ్రతంలో పాల్గొన్నారని తెలిపారు.వారికి వారి కుటుంబానికి భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని, గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో,పాడి పంటలతో విలసిల్లుతారని అన్నారు.అనంతరం ఆలయ పూజారులు పూజలో పాల్గొన్న వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ రంగారెడ్డి,భాస్కర్ రెడ్డి,నూకల జగదీశ్వర్ రెడ్డి, చెన్నూరు గిరిధర్ రావు, బొంగరాల మట్టయ్య,సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ల స్పెషల్ క్యాంపెయిన్ డే

**తాళ్ళపూడి నవంబర్ 09 సూర్య న్యూస్ :** స్పెషల్ క్యాంపెయిన్ డే మొత్తం 44 పోలింగ్ కేంద్రాలలో జరగగా కొత్త ఓటర్లు గా 23 చనిపోయిన మరియు వేరే ప్రాంతానికి వలస



వెళ్లిన వారు 37 , మార్పులు, తప్పుల సవరణ కొరకు 29 మొత్తం 89 దరఖాస్తులు వచ్చాయి అని తహసీల్దార్ రవీంద్రనాథ్ అన్నారు. తహసీల్దార్ మరియు ఏ.యస్. ఓ జోడాల వేంకటేశ్వర రావు ఇద్దరు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి దరఖాస్తులను పరిశీలించారు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాలలో బి.ఎల్.ఓ లు ఉన్నారు అని మరియు రేపు కూడా ఉంటారు అని కావున ప్రజలందరూ ఈ సదావకాశమును ఉపయోగించుకోవాలని తహసిల్దార్ అన్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసిల్దార్ భారతి, ఆర్.ఐ రామకృష్ణ, బి.ఎల్ఓ లు, మరియు గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు .

# ఆర్టీసీ బస్సు ఢీ కొని వ్యక్తి మృతి

**గోనెగండ్ల నవంబర్ 09 సూర్య న్యూస్** గోనెగండ్ల మండల గాజులదిన్నె ఎల్ఎల్సి కెనాల్ దగ్గర ఆర్టీసీ బస్సు ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతిచెందాడు. సి బెళగల్ మండలం



పరిధిలోని ఎన్నగండ్ల గ్రామానికి చెందిన తెలుగు వెంకటేష్ 49 సంవత్సరాలు రహదారిపై క్రాస్ చేస్తుండగా ఘటన చోటు చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. తలకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స కోసం 108 లో కోడుమూరు ఆసుపత్రికి తరలించారు మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి కుమారుడు వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఎ.గంగాధర్ తెలిపారు.

# నకిలీ బంగారం లెక్క తేలేనా...?

### మల్లగుల్లాలు అవుతున్న ప్రవేట్ గోల్డ్ ఫైనాన్స్ సంస్థలు

### ఒక్కొక్క కడియం 30 నుండి 35 గ్రాముల బరువు.!...ఒక నకిలీ కడియంకు సుమారు 1.65లక్షల రుణం..!

### పోలీస్ ఠాణా లో మగ్గుతున్న పంచాయితీ..!...అందరూ శాఖాహారులే..! కానీ రొయ్యల బుట్ట ఏడాపాయే..?

**మణుగూరు నవంబర్ 09 సూర్య న్యూస్:** ఏజెన్సీలోని 1/70 యాక్టుకు విరుద్ధంగా గోల్డ్ ఫైనాన్స్ సంస్థలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి.కమీషన్ల కక్కుర్తి, నకిలీ బంగారంలో వచ్చే 50శాతం వాటాకు అలవాటు పడిన కొన్ని గోల్డ్ లోన్ సంస్థల సిబ్బంది దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకునేందుకు పన్నాగం పన్నారు. పట్టణాల నుండి నకిలీ గోల్డ్ తయారు చేయించి అనుమానం రాకుండా ఏజెన్సీ ప్రాంతమైన మణుగూరు కేంద్రంగా కోట్లు గడించేందుకు తెరలేపారు. మణుగూరు మండల కేంద్రంలో ఉన్న గోల్డ్ లోన్ ఫైనాన్స్ సంస్థల్లో నకిలీ బంగారం కడియాలు కుదవ పెట్టిన విషయం బహిర్గతం కావడంతో మండలంలో సంచలనం రేపింది. ఆడిట్ కు వచ్చిన అధికారులకు అనుమానం రాకుండా సకల సపర్యలు చేయడంతో కొన్ని సంస్థల్లో చూసిచూడనట్లు వ్యవహరించినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని సంస్థల్లో అనుమానం వచ్చి వేరే వారి చేత ఆడిట్ చేయించడంతో నకిలీ కడియాల రంగు బయట పడింది. తీగలాగితే డొంక కదిలిన చందంగా మండల కేంద్రంలో ఉన్న అన్ని గోల్డ్ లోన్ సంస్థల సిబ్బంది మీ సంస్థలో ఎన్ని ఉన్నాయి.? మీ సంస్థలో ఎన్ని ఉన్నాయంటూ ఒకరినొకరు చరవాణిల ద్వారా నకిలీ బంగారం కడియాల లెక్కల గురించి చర్చించుకుంటున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా గోల్డ్ లోన్ సంస్థల్లో ఎన్ని నకిలీ కడియాలు ఉన్నాయి.? వాటి లెక్క మాత్రం తేలడం లేదు. అంతే కాకుండా నకిలీ కడియాల గురించి సూర్య వెలుగు లో వచ్చిన కథనాలను చూసి గోల్డ్ లోన్ సంస్థల సిబ్బంది కమీషన్ల కోసం చేసే మోసాలను చూసి ఏజెన్సీ ప్రాంత వాసులు కూడా ముక్కున వేలేసుకుంటున్నారు. గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్న చందంగా నకిలీ బంగారం కడియాల గురించి గోల్డ్ లోన్ సంస్థల పై స్థాయి సిబ్బంది అరా తీయడంతో సదరు సిబ్బందికి తలనొప్పిగా మారి మల్లగుల్లాలు పడుతున్నారు.

**భాగస్వాములైన గోల్డ్ లోన్ సంస్థలు:–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరుకు చెందిన సిహెచ్ వంశీ కృష్ణ పిన్ కేర్, రిచ్ మాక్స్, ఐఐఎఫ్ఎల్, కీర్తన గోల్డ్ ఫైనాన్స్ సంస్థలల్లో పని చేసి మానేశారు. ఆ సమయంలో సదరు గోల్డ్ లోన్ సంస్థల సిబ్బందితో పరిచయాలు ఉండేవి. ఈ పరిచాయలను ఆసరా చేసుకున్న వంశీ కృష్ణ, పూజారి శ్రీనివాస్ తో కలిసి నకిలీ బంగారం కడియాల కుంభకోణానికి తెరలేపారు. పిన్ కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లో సుమారు (5), ఇండెల్ మనీ బ్యాంక్ లో సుమారు (9), సీ.ఎస్.బి గోల్డ్ లోన్ బ్యాంక్ లో సుమారు (3), రిచ్ మాక్స్ గోల్డ్ లోన్ సంస్థలో (2) బినామీ




పేర్లతో పెట్టి రుణాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ముత్తూట్ లో కూడా (1) పెట్టి రుణం తీసుకొని క్లోజ్ చేసినట్లు సమాచారం. ఒకొక్క నకిలీ గోల్డ్ కడియం 30 నుండి 35 గ్రాముల బరువు ఉండడంతో వివిధ బ్యాంక్ లలో ఉన్న రేట్ల ప్రకారం సుమారుగా గ్రాముకు రూ.5 వేలు చొప్పున రేటు ఉన్న తరుగు పోను రూ.1.65 లక్షల వరకు దండుకున్నారు. ఈ కుంభకోణంలో భాగస్వాములై కమీషన్లకు కక్కుర్తికి పడి రుణాలు ఇచ్చిన గోల్డ్ లోన్ సంస్థల ప్రధాన సిబ్బంది, కుంభకోణం నుండి తప్పించుకోవడానికి వారం క్రితం మణుగూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా.. కొన్ని గోల్డ్ లోన్ సంస్థలు లీగల్ గా అప్రోచ్ అయ్యేందుకు పరుగులు పెడుతున్నారని తెలుస్తోంది.

**రిస్క్ లో బినామీలు:–** సిహెచ్ వంశీకృష్ణ, పూజారి శ్రీనివాస్ ఇచ్చే తాయిలాలకు ఆశపడి అమాయకులు వలలో పడి చిక్కుకున్నారు. వంశీకృష్ణ గతంలో వివిధ గోల్డ్ లోన్ సంస్థల్లో పని చేసిన అనుభవంతో మెళుకువలు తెలుకొని, పూజారి శ్రీనివాస్ సహాయ సహకారాలతో బినామీలను సృష్టించి వారి అడ్రస్ ప్రూఫ్ తో నకిలీ గోల్డ్ కడియాలు పెట్టి భారీ మొత్తంలో గోల్డ్ రుణాలు తీసుకున్నారు. వాటికి అసలు, వడ్డీ చెల్లించకుండా మొఖం చాటేయడంతో లీగల్ గా అప్రోచ్ అయిన గోల్డ్ లోన్ సంస్థలు, బినామీలు భయంతో పోలీస్ మెట్లు ఎక్కేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మండలంలో ఉన్న అన్ని గోల్డ్ లోన్ సంస్థల సిబ్బందిని నకిలీ





కడియాల గురించి ఆరా తీయగా మా సంస్థలో అలాంటి గోల్డ్ లేదు. ఎవరూ లోన్ తీసుకోలేదని బుకాయిస్తున్నారు. అంటే అందరూ శాఖాహారులే కానీ రొయ్యల బుట్టా మాయమైన చందంగా వ్యవహరిస్తున్నారు. ఈ నకిలీ కుంభకోణం వ్యవహారం బయట పడాలంటే సంబంధించిన అధికారులు అన్ని గోల్డ్ లోన్ సంస్థలను ఆడిట్ చేస్తే అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**కీర్తన గోల్డ్ లోన్ ఏరియా మేనేజర్ రఘురాం వివరణ:–** నకిలీ గోల్డ్ కడియాల గురించి సూర్య వెలుగు దినపత్రికలో వరుస కథనాలు రావడంతో రఘురామ్ కీర్తన గోల్డ్ లోన్ జిల్లా మేనేజర్ స్పందించారు. మణుగూరు కీర్తన గోల్డ్ లోన్ సంస్థలో ఎటువంటి లోన్ అవకతవకలు జరగలేదని, మాసంస్థలో వినియోగదారుల ప్రయోజనాలే ముఖ్యమని ఆయన తెలిపారు. తమ సంస్థలో ఏటువంటి నకిలీ బంగారు ఆభరణాలపై లోన్ మంజూరు చేయలేదని చెప్పారు. గతంలో సిహెచ్ వంశీకృష్ణ అనే ఉద్యోగిపై అవకతవకలకు పాల్పడుతున్నాడని ఆరోపణలు రావడంతో నెల రోజుల వ్యవధిలోనే అతనిని విధుల నుంచి తొలగించమని పేర్కొన్నారు. వినియోగ దారులు అధైర్య పడవద్దని సూచించారు. తమ సంస్థ, ఉద్యోగులు నిబద్ధతతో పనిచేస్తున్నారని, మా సంస్థ పై గిట్టని వారు చెప్పే వదంతులు నమ్మవద్దని స్పష్టంచేశారు.

# ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

### సెలవు దినాల్లో విద్యా సంస్థలు క్లాసులు నిర్వహిస్తున్న పట్టించుకోని స్థానిక విద్యాధికారులు..?

**ఆదోని నవంబర్ 09సూర్య న్యూస్** డివిజన్ లో ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు సెలవు దినాల్లో కూడా క్లాసులు నిర్వహిస్తున్నారు.అందువల్ల పి డి ఎస్ యు






ఆధ్వర్యంలో క్లాసులో బైకట్టించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అఖండ మాట్లాడుతూ సెలవు దినాల్లో కూడా క్లాసులు నిర్వహిస్తున్న స్థానిక విద్య అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు చేర్లకే పరిమితమవుతున్నారు.సెలవు దినాల్లో క్లాసులు నిర్వహించడం వల్ల విద్యార్థులు అధిక ఒత్తిడి గురై ప్రాణాలు తీసుకునే పరిస్థితి ఉంది అన్నారు. సెలవుదినల్లో క్లాసులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై తక్షణమే విద్యాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి. చర్యలు తీసుకొలేని ఎడల పెద్ద ఎత్తునవిద్యాసంస్థలు,విద్యాధికారుల ఆఫీసులు ముందు ఆందోళన ధర్నా కార్యక్రమాలకు పూనుకుంటామని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంగా హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున,రసూల్,మల్లి,ఉల్లేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## రక్త కొరత లేని సమాజం కోసం

# ప్రతి రక్తదాత ముందు వచ్చి రక్తదానం చెయ్యాలి

### జనయేత్రి ఫౌండేషన్ చైర్మన్ డా.మునీర్ అహ్మద్ షరీఫ్

**మిర్యాలగూడ టౌన్ నవంబర్ 09 సూర్య వెలుగు న్యూస్** పట్టణంలోని క్రాంతి హాస్పిటల్ లో మిర్యాల ఆంజనేయులుకు ప్లేట్లెట్స్ తక్కువగా ఉండడంతో అత్యవసరంగా %శీ%ం పాజిటివ్



బ్లడ్ అవసరం ఉండడంతో, జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాంనగర్ కు చెందిన రాము,లక్ష్మీపురానికి చెందిన మణికంఠ చారిలు రుదిరా బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఫౌండర్ ఆఫ్ జనయేత్రి చైర్మన్ డాక్టర్ మునీర్ అహ్మ షరీఫ్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ప్రమాద బాధితులు,రక్త శాతం తక్కువ ఉన్నవారు, తలసేమియా పిల్లలు, అనేకమంది సమయానికి రక్తం అందక అనేక మంది చనిపోతున్నారు.ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రక్తదానం ఇవ్వడం వలన ప్రాణదాతగా నిలిచిపోతారు అన్నారు. రక్తదానం చేసిన రాము,మణికంఠ చారిలను జనయేత్రి ఫౌండేషన్ చైర్మన్ డా.మునీర్ అహ్మద్ షరీఫ్ అభినందించారు.

# అమరవీరుల ఆశయాల కోసం ఉద్యమిద్దాం

### సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ

**ఆదోని నవంబర్ 09సూర్య న్యూస్** ఏ పీ టీ ఎఫ్ ఆఫీస్ నందు అమరవీరులకు నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.ఈ సభకు పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు అఖండ అధ్యక్షత వహించగా ముఖ్యవ్యక్తులుగా ఏ పీ టీ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు తిక్కస్వామి హాజరయ్యారు.ఈ సందర్భంగా సిపిఐ( ఎంఎల్) న్యూ డెమొక్రసీ పార్టీ నాయకులు %+%.వెంకప్ప మాట్లాడుతూ భూమి, బుక్తి, ఈదేశ విముక్తి లక్ష్యంగా దోపిడీ, పీడనలేని సమాజం కొరకు అర్థవలస-అర్థ భూస్వామ్య వ్యవస్థను అంతం చేసి నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడానికి వేలాదిమంది విప్లవ యోధులు తమ ప్రాణాలను అర్పించారు.. వీరి అమరత్వం, వీరి త్యాగం ప్రజల హృదయాలలో స్థిరస్థాయిగా ఉంటుంది. ప్రజల కొరకు నిలబడి చివరిదాకా తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారు. వీరి పోరాట ఫలితంగా అరుణ పతాకం మరింత ఎరిపెక్కింది. భారత విప్లవోద్యమంలో, గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో క్రియాశీలక పాత్రను పోషించిన కామ్రేడ్!!చంద్ర పుల్లారెడ్డి అమరత్వం పొంది 40 సంవత్సరాలు నడుస్తుంది. ఈ మార్గంలో ఎందరో విప్లవ యోధులు వీరమరణం పొందారు. వీరి పోరాటాలను, త్యాగాలను గుర్తు చేసుకోవడం విప్లవోద్యమంలో కొనసాగుతుంది. విప్లవోద్యమంలో అమరులైన కామ్రేడ్!! చంద్రపుల్లారెడ్డి, కా! నీలం రామచంద్రయ్య, కా!పాట్ల



రామనరసయ్య, కా!తరిమెలనాగిరెడ్డి, కా! దేవులపల్లి వెంకటేశ్వరరావు, కా! చార్మజుందార్, విద్యార్థి యువకిశోరాలు కామ్రేడ్ జార్జిరెడ్డి, కా! జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, కా శ్రీపాద శ్రీవారి విప్లవమే మార్గమని నమ్మిన సిద్ధాంత రాజకీయాల కొరకు జీవితాంతం పోరాడి అమరులైన కామ్రేడ్! మధుసూదన్ రాజ్, కా!రంగపల్లి, కా!రవన్న, కా! పురుషోత్తమరాజు,కా! లింగన్న, కా!మారోజు వీరన్న, కా! కుమారన్న, కా! పులిఅంజయ్య, కా!నల్ల ఆదిరెడ్డి, కా!శీలంనరేష్, కా!సంతోష్ రెడ్డి, కా! రామకృష్ణ, కా! అరుణోదయ రామారావు, కా!యు.కె. నారాయణ గాజుల వెంకట్రాముడు, కా!రాంబాబు, కా! ఉరుకుందప్ప, కా!రామన్నగౌడ్, కా! పెద్దింటి గోకారి, కా! డాక్టర్ మాధవస్వామి, కా!రామస్వామి విప్లవోద్యమంలో పనిచేస్తూ ప్రభుత్వానిర్బంధానికి, భూస్వాములు దాడుల్లో చనిపోతూ మరియు సహజ మరణం పొందారు. భారత విప్లవోద్యమంలో ఎందరో మహనీయులు పోరాట యోధులు తమ ప్రాణాలను అర్పించారు. అసమానతలతో కూడిన దోపిడి వ్యవస్థను అంతం చేసి, నూతన ప్రజాస్వామిక విప్లవ సాధనలో నక్సల్బరీ, శ్రీకాకుళం, గోదావరి లోయ, దండకారణ్యం తదితర విప్లవోద్యమాలలో రక్త తర్పణం చేసిన వీర యోధులందరికీ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కమిటీ ఘనంగా నివాళ్ళులర్పిస్తున్నది. వీరి అమరత్వం, త్యాగాలు, విలువలతో కూడిన ఆదర్శాలను ప్రజలకు నేర్పుతుందని నూతన ప్రజాస్వామిక విప్లవోద్యమంలో ప్రాణాలర్పించిన వీరులందరికీ పేరుపేరున జోహార్లు అర్పిద్దాం అన్నారు.ఈ సభలో రైతు కూలి సంఘం నాయకులు, జగదీష్,నాగేంద్రప్ప,లింగప్ప,ఐ ఎఫ్ టి యు నాయకులు సౌరప్ప, రాయలసీమ మిల్ నాయకుడు కుమార్,పి డి ఎస్ యు డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున, డివిజన్ నాయకులు రసూల్,తదితర నాయకులు పాల్గొని మాట్లాడారు.

# వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం

**కొవ్వూరు నవంబర్ 09 సూర్య న్యూస్ :** టీడీపీ సీనియర్ నాయకులు ఆంధ్రాషుగర్స్ జెయండి పెండ్యాల అచ్చిబాబు ,కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి





వెంకటేశ్వరరావు మరియు టుమెన్ కమిటీ సభ్యులు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కొవ్వూరు మండలం పసివేదల గ్రామానికి చెందిన పి.మౌనిక అనే అమ్మాయి కి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాబడిన రూ. 3,00,000/- %ూాజ% ని అందించారు మరియు కాపవరంలో కొవ్వూరు ఏయంసి యార్డ్ మరియు గోడౌన్ ని పరిశీలించిన కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఈకార్యక్రమం లో ఏయంసి సెక్రటరీ, డిఇ , టుమెన్ కమిటీ మరియు టీడీపీ నాయకులు జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా

# ముస్తాక్ అహ్మద్

**హర్షం వ్యక్తం చేసిన ముస్లిం మైనార్టీలు**

**హొళగుంద నవంబర్ 09 సూర్య న్యూస్:** ఏపీ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నంద్యాల కు చెందిన ముస్తాక్ అహ్మద్ నియామకం పై ముస్లిం మైనారిటీలు హర్షం





వ్యక్తం చేస్తూ ముస్తాక్ అహ్మద్ కు శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మైనారిటీ అఫైర్స్ క్యాబినెట్ ర్యాంక్ అడ్వైజర్ గా నియమితులైన మహ్మద్ షరీఫ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు పార్టీ కోసం కష్టపడిన వారికి ఖచ్చితంగా పదవులు ఇస్తామని హామీ ఇచ్చిన మాట ప్రకారం పార్టీ కోసం కష్టపడిన వారికి ఖ పదవులు ఇచ్చి పార్టీ కోసం వారు చేసిన సేవలను గుర్తించారన్నారు.ముస్తాక్ అహ్మద్,మహ్మద్ షరీఫ్ లకు నామినేటెడ్ పదవుల్లో స్థానం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీలు వాహిద్,అబ్దుల్ సుబాన్, మొయిన్, అబ్దుల్ రెహమాన్, సుబాన్, తాహెర్, అమాన్, మహమ్మద్, ఆదం,సలీం తదితరులు పాల్గొన్నారు.

# మట్టి అక్రమ రవాణాకు చెక్

**రెండు టిప్పర్లు, ఒక జేసీబీ పట్టి వేత**

**తహశీల్దార్ కార్యాలయానికి తరలింపు**


**బూర్గంపాడు నవంబర్ 09 సూర్య న్యూస్ :** అక్రమంగా మట్టిని తరలిస్తున్న అక్రమార్కుల లావాదేవీలకు రెవెన్యూ అధికారులు శనివారం చెక్ పెట్టారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు



సింగారం చెరువులో ఇరిగేషన్ కి సంబంధించిన భూముల్లో అనుమతి లేని అక్రమ మట్టి రవాణా చేస్తున్న రెండు టిప్పర్లు, ఒక జేసీబీని స్థానిక తహశీల్దార్ కార్యాలయానికి తరలించారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు పలువురు అడ్డుకొని అధికారులకు సమాచారం అందించడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి ఇరిగేషన్ అధికారులు ఫారెస్ట్ అధికారులు రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు చేరుకొని అక్కడ రవాణాకు సిద్ధంగా ఉన్న టిప్పర్లు, జెసిబిలను అదుపులోకి తీసుకున్నారు. ఎన్నో నెలల నుండి ఈ ప్రాంతంలో అక్రమంగా గ్రావెల్ తోలకాలు జరుగుతున్నాయని, అందువల్ల ఈ ప్రాంతంలో రహదారి మొత్తం గుంతలుగా ఏర్పడి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నట్లు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఈ రోడ్డుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేశారని కానీ రోడ్డు మాత్రం నిర్మాణం కాలేదని అందువల్ల గర్భిణీ స్త్రీలు పిల్లలు పెద్దలు అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వెళ్లాలంటే నానా అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఈ రహదారిని వెంటనే మరమ్మత్తులు చేయటం తోపాటు బీటీ రోడ్డు నిర్మాణం చేయాలని చెరువు సింగారం గ్రామస్తులు కోరుతున్నారు. దీంతోపాటు ఈ ప్రాంతంలో అక్రమ మట్టి రవాణా జరుగుతుందని దీని మీద చర్యలు తీసుకోవాలని మరోసారి ఈ ప్రాంతంలో ఈ మట్టి రవాణా జరగకుండా చూడాలని కోరారు.ఆర్ఐ - శ్రీనివాస్ అక్రమంగా మట్టిని తరలిస్తున్న వాహనాలను పట్టుకొని వారి పై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# విద్యుత్ సమస్యలపై.... ఎమ్మెల్యే తాతయ్య సమీక్ష

**జగ్గయ్యపేట నవంబర్ 09 సూర్యన్యూస్** నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలపై పట్టణంలోని సబ్‌స్టేషన్ వద్ద ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) శనివారం సమీక్ష



నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు తీర్చడంలో అధికారులు కష్టపడి పని చేయాలని,ముఖ్యంగా పట్టణంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని మెరుగైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్లు పట్టణంలో విద్యుత్ అధికారుల నిర్లిప్తత,నిర్లక్ష్యాలను ఎత్తి చూపారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వసంతరావు, ఏడి శ్రీనివాసరావు, సెక్షన్ ఏఈలు, సబ్ ఇంజనీర్స్ ,మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు,పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మైనేని రాధాకృష్ణ,నకిరకంటి వెంకట్, సూర్యదేవర రాంప్రసాద్, వేదులాపురి సైదా, గెల్లా వైకుంఠేశ్వరరావు, కర్ల జోజి, యామర్తి బోస్ యాదవ్, గింజుపల్లి కృష్ణ, చిలుకూరి కార్తీక్, గింజుపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 11నుండి 17వ తేదీ వరకు కార్తిక మాసం విశిష్టతపై ధార్మిక ప్రవచన సప్తాహం

**13వ తేదీ నాలుగు కేంద్రాలలో మంగళ కైశిక ద్వాదశి వేడుకలు...15వ తేదీ రెండు కేంద్రాలలో కార్తిక దీపోత్సవం**

**కర్నూలు నవంబర్ 09సూర్య న్యూస్** కార్తిక మాస విశిష్టతపై కర్నూలు జిల్లా, మండల కేంద్రమైన ఓర్వకల్లు లోని శ్రీ



జీవేశ్వర స్వామి దేవస్థానం నందు, నంద్యాల జిల్లా, ఆళ్ళగడ్డ పట్టణంలోని శ్రీ అమృత లింగేశ్వర స్వామి దేవస్థానం నందు 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు ధార్మిక ప్రవచకులచే ధార్మిక ప్రవచన సప్తాహం, ప్రతిరోజు శివస్తోత్రనామ భజనలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను, బ్యానర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో 13వ తేదీ కల్లూరు మండలం, పర్ల ఎస్సీ కాలనీ, గూడూరు లోని ఎస్సీ కాలనీలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం, నంద్యాల మండలం పొన్నాపురం, ఆళ్ళగడ్డ ఎస్సీ కాలనీలలోని శ్రీ




చెన్నకేశవస్వామి, రామాలయం నందు మంగళ కైశిక ద్వాదశి వేడుకలు, మరియు 15వ తేదీ ఓర్వకల్లు మరియు ఆళ్ళగడ్డ



నందు కార్తిక దీపోత్సవం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలు ప్రతి రోజు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు జరుగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఋగ్వేద మరియు జ్యోతిష్య




పండితులు విరివింటి ఫణి శశాంక శర్మ, ఓర్వకల్లు మండల ప్రముఖులు యం. రాంభూపాల్ రెడ్డి, లింగం వెంకట కృష్ణయ్య, యం.గోవిందరెడ్డి, తోట కాంతారెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి, కొవ్వూరు వెంకటేశ్వర్లు, సి.భాస్కర్ రెడ్డి, టి.శ్రీరామి రెడ్డి , సి.వి.రమణా రెడ్డి, పి.మాధవరెడ్డి, పార్థసారథి రెడ్డి, బి. ఎన్. కాంతయ్య, కె.వెంకట రామిరెడ్డి, కె.వెంగళ రెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు డమాం సురేశ్, ఎ.రమేశ్ శెట్టి, కొమ్ముచెరువు శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం కోశాధికారి చిత్రాల వీరయ్య, కురువ అల్లాస్వామి, చలపతి రెడ్డి, చిన్న నాగేశ్, దామోదర్, ఆయా ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు....

# తరలి వెళ్లిన పేట స్విమ్మర్స్

**జగ్గయ్యపేట నవంబర్09 సూర్యన్యూస్ :** మాస్టర్స్ ఆక్వాటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు ఆదివారం (ఈ నెల 10 వతేదీ)మున్సిపల్ స్విమ్మింగ్ పూల్ రాజమహేంద్రవరం లో



నిర్వహించు. 7వ స్టేట్ ఛాంపియన్షిప్ 2024 పోటీలో పాల్గొనుటకు ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మహిళలు, పురుషులు మొత్తం 24 మంది తరలి వెళ్లారు.ఏసు మణి, లక్ష్మి, సీతారావమ్మ, భవాని, ఉషారాణి, రమ, ఆదిలక్ష్మి,సరిత,నాగమణి,జయ పావని,నిహారిక, పావని, మోహనబాబు, పాండురంగారావు,వర్మ,ఎస్ వర్మ,,రాంబాబు, సందీప్, యలమందరావు, రమేష్ బాబు, రామారావు, శ్రీనివాసరావు, శ్రీనివాస్,వి శ్రీనివాస్ ఈ ఈవెంట్లో పాల్గొంటున్నారు.జట్టుకు కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మి,ఆధ్వర్యంలో టీం మేనేజర్ అన్నం నీడి కళ్యాణ్ నాయకత్వం వహించారు.ఫ్రీ స్టైల్, బ్యాక్ స్ట్రోక్, బ్రెస్ట్ స్ట్రోక్, బటర్ ఫ్లై విభాగాల్లో , 400, 200, 100, 50 మీటర్లు వయసులవారీ కేటగిరుల్లో వీరు పోటీ పడనున్నారని డ్రీమర్స్ స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, జనరల్ సెక్రెటరీ కలాలి నరేష్ తెలిపారు.

## ఓటరు అవగాహన సదస్సు కార్యక్రమం లో

# మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ

**వేములపల్లి నవంబర్ 09 సూర్య న్యూస్ :** ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు వేములపల్లి లో జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని మిర్యాలగూడ సబ్ కలెక్టర్



నారాయణ అమిత్ పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుచూ ఈ కార్యక్రమం ద్వారా ఓటర్లు చిరునామా మార్పు, జాబితా లో ఇంటి పేరు, ఇతర సవరణ లు మరియు 1 జనవరి 2025 వరకు 18 సంవత్సరాలు నిండిన యువత కొత్త ఓటరు గా నమోదు చేసుకోవచ్చుని తెలిపారు. నవంబర్ 9 మరియు 10 తారీకు ఓటరు అవగాహన సదస్సు నందు బిఎల్ ఓ లు అందుబాటులో ఉంటారని,ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేసిన ఇట్టి అవకాశాన్ని వేములపల్లి మండల ప్రజలు వినియోగించుకోవాలని సబ్ కలెక్టర్ అన్నారు. పక్కనే ఉన్న అంగన్వాడి సెంటర్ 3 ను సబ్ కలెక్టర్ విజిట్ చేసి అంగన్వాడి టీచర్ రజితకు సెంటర్లో లభిస్తున్న పౌష్టికాహారాలు సక్రమంగా ఉండే విధంగా చూసుకోవాలని ఆయన అన్నారు. అంగన్వాడి సెంటర్లో ఎప్పటికప్పుడు రిజిస్టర్లు కూడా సక్రమంగా ఉన్నాయో లేవో అని చూసుకోవాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వేములపల్లి డిప్యూటీ తాసిల్దార్ గణపురం కోటేశ్వరి, ఆర్ ఐ స్పందన కంప్యూటర్ ఆపరేటర్ జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జన సంరక్షణ సేవాసమితి జిల్లా అధ్యక్షునిగా

# అమానుల్లా ఎంపిక

**హొళగుంద నవంబర్0 9సూర్య న్యూస్:** హొళగుంద మండలం ఎం.అమానుల్లాను జన సంరక్షణ సేవాసమితి కర్నూలు జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని




ఆయన అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులైన రజాక్ వలి కర్నూలు జిల్లా అధ్యక్షునిగా నియామక పత్రాన్ని అందించడం జరిగిందన్నారు.ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం నిరుద్యోగులకు ఉపాధి కల్పన పై అవగాహన కల్పించడం,ప్రభుత్వం పథకాలపై ప్రజలకు చైతన్యం కలిగించడం, గ్రామీణ ప్రాంతాల్లో పాడి పరిశ్రమలను కుటీర పరిశ్రమల కొరకు చైతన్యం కలిగించడం,అనాథ పిల్లలకు విద్యా మౌలిక సదుపాయాలు కల్పించడం, జన సంరక్షణ సమితి యొక్క ముఖ్య ఉద్దేశమని ఎన్నికైన అమానుల్లా తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రజాక్ వలి, రాష్ట్ర ఆర్గనైజేషన్ అధ్యక్షులు వసంత బాబు,వివిధ జిల్లాల అధ్యక్షులు కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేచెవిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన

# భూపాల్, గురు శంకర్

**చిన్నగొట్టిగల్లు నవంబర్0 9 సూర్య న్యూస్:** భాకరాపేట సర్పంచ్ సాకిరి భూపాల్, వైయస్సార్సీపి డివిజనల్ కన్వీనర్ తమ్మిశెట్టి గురు శంకర్ సంయుక్తంగా మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి పుట్టినరోజు వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాకిరి భూపాల్,




తమ్మిశెట్టి గురుశంకర్ లు సంయుక్తంగా మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అందించిన సేవలను కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలను కుటుంబ సభ్యులతో మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి శాలువాలను కప్పి, పుష్పగుచ్చాలతో తమ అభినందనలను తెలియజేశారు. అనంతరం కేకును కట్ చేసి పలువురికి పంచిపెట్టారు.

# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

**లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్**

**రాయలసీమ కోఆర్డినేటర్ నవంబర్ 09 సూర్యన్యూస్** రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ పేర్కొన్నారు.శనివారం ఉరవకొండ పట్టణంలో చౌదరి




హాస్పిటల్ లో ధరణి అనే పేషెంట్ కు ఏ బి రక్తం అవసరం కాగా వారు గుంతకల్లు లెజెండ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ ను సంప్రదించారు. స్పందించిన ఆయన అరుదైన రక్తం ఏబీ నెగిటివ్ కొంగనపల్లి రైతు రంజిత్ కుమార్ కు సమాచారం అందించి ఉరవకొండ చౌదరి హాస్పిటల్కు తీసుకెళ్లి రక్తదానం చేశారు.రక్తదాత వెంటనే గోపి బ్లడ్ బ్యాంక్ కి వచ్చి రక్తదానం చేశాడు సకాలంలో స్పందించిన రైతు మహారాజు ఏబి నెగిటివ్ రంజిత్ కుమార్ గారికి లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు రైతు రంజిత్ కుమార్కు ఆ దేవుడు ఆయుష్ ఆరోగ్యం బాగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటామని పేషెంట్ ధరణి బంధువులు పేర్కొన్నారు. రక్తదాతకు ఉరవకొండ చౌదరి హాస్పిటల్ డాక్టర్లు సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉరవకొండ నవీన్ రక్తదానంలో పాల్గొన్నారు.

# భారత 10వ రాష్ట్రపతి నారాయణన్ వర్ధంతి

**తాళ్ళపూడి నవంబర్ 09 సూర్య న్యూస్ :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాగోలపల్లిలో శనివారం భారత 10వ రాష్ట్రపతి కె ఆర్ నారాయణన్ వర్ధంతి నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దున్నా దుర్గారావు తెలిపారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు నారాయణన్ చిత్ర పటం వద్ద నివాళులు అర్పించారు ప్రధానోపాధ్యాయులు దున్నా దుర్గారావు నారాయణన్ గురించి వివరిస్తూ నారాయణన్ పూర్తి పేరు కొచెరిల్ రామన్ నారాయణన్. ఈయన భారత దేశానికి 10వ రాష్ట్రపతి ఈయన ఉఝూవూర్ లో ఓ దళిత కుటుంబంలో జన్మించాడు.తండ్రి ఆయుర్వేద వైద్యుడు కుటుంబం కొబ్బరికాయలు ఒలిచే వృత్తి చేసేవారు చాలా పేదరికం తర్వాత నారాయణన్ విద్యావేత్త పాత్రికేయుడుగా కొంత కాలం పనిచేసిన తర్వాత ఉపకార వేతనం సహాయంతో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో




రాజకీయ శాస్త్రాన్ని అధ్యయనం చేసాడు. నెహ్రూ ప్రభుత్వంలో భారత విదేశాంగ శాఖలో ఉద్యోగిగా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించాడు. ఈయన ప్రతిభను గుర్తించిన నెహ్రూ నారాయణన్ ను రంగూన్ లో విదేశాంగ శాఖలో భారత ప్రతినిధిగా నియమించారు అత్యుత్తమ దౌత్య ప్రతినిధిగా పేరు తెచ్చుకున్నాడు ఇందిరాగాంధీ అభ్యర్థన మేరకు రాజకీయాల్లో ప్రవేశించి మూడు సార్లు లోక్ సభకు ఎన్నికయ్యారు రాజీవ్ గాంధీ ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రిగా పనిచేశారు 1992లో 9వ ఉపరాష్ట్రపతిగా1997లో రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు నారాయణన్ రాష్ట్రపతిగా ఎన్నిక అనేది ఒక దళితుడు రాష్ట్రపతి పదవి పొందడం దేశంలో మంచి మార్పుగా పరిణమించింది. నారాయణన్ స్వతంత్ర, దృఢమైన అధ్యక్షుడిగా పేరొందాడు కొన్ని సంప్రదాయాలకు శ్రీకారం చుట్టారు. 2005 నవంబర్ 9న తన 85వ ఏట న్యూ ఢిల్లీలో మరణించారు విద్యార్థులు కూడా భారత అత్యుత్తమ పదవుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.

సూర్య

ఆదివారం 10 నవంబర్, 2024

## అక్రమ పీడిఎస్ రేషన్ బియ్యం
# సీజ్ చేసిన పోలీసులు

**హొళగుంద నవంబర్ 09 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక ఈ బీసీ కాలనీలో గల కె.సలీం అక్రమంగా రేషన్ బియ్యాన్ని తన ఇంట్లో నిల్వ ఉంచినందుకు స్థానిక ఎస్సై





బాల నరసింహులు విషయాన్ని తెలుసుకొని ఆయన వద్ద నుండి రేషన్ బియ్యం సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై బాల నరసింహులు మాట్లాడుతూ అక్రమంగా నిల్వ ఉంచిన 28 బస్తాలలోని సుమారు 1360 కిలోల పిడిఎస్ రేషన్ బియ్యాన్ని రాబడిన సమాచారం మేరకు పోలీసులు సీజ్ చేసి తదుపరి నిందితుడి పై శాఖ పరమైన చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**వాహనాల తనిఖీ...** మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద శనివారం వాహనాల తనిఖీలో భాగంగా ఎస్సై బాల నరసింహులు తన సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ నిర్వహించారు. ఇందులో రికార్డులు సరిగా లేని వాహనాలకు జరిమానాలు విధించి వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. అలాగే వాహనదారులు అధిక లోడుతో ప్రయాణించరాదని ట్రాఫిక్ రూల్స్ ను తూచా తప్పకుండా పాటించాలని వాహనదారులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలకు పాల్పడిన వారికి త్వరలో
# గుణపారం చెపుతాం

**బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు**

**బహుజన లాయర్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బి. నారాయణప్ప**

**రాయదుర్గం నవంబర్ 09 సూర్య న్యూస్** బహుజన కోసం. పోరాడుతున్న బీఎస్పీ పార్టీ నాయకులందరికీ ఆంధ్రప్రదేశ్ బహుజన లాయర్ ఫారం అండంగా ఉంటుందని రాష్ట్ర



అధ్యక్షులు బి నారాయణప్ప పేర్కొన్నారు. శనివారం రాయ దుర్గం పట్టణంలోని బీఎస్పీ పార్టీ కార్యాలయంలోని పత్రికా సమా వేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మీనార్టీలకు అండగా నిలుస్తూ ప్రకృతి సంపాదనను కొల్లగొడుతున్న నాయకుల పై వారి అక్రమాలకు అడ్డ కట్టడానికి నిలుస్తున్న చిందనూరు నాగరాజు భద్రతను కల్పించాలని ఆంధ్రప్రదేశ్ బహుజన లాయర్ ఫారం డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి చిందనూర్ నాగరాజు మాట్లాడుతూ. బహుజనులకు ఉచితంగా న్యాయం సేవ అందిస్తామని ముందుకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ బహుజన లాయర్ ఫారంకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బహుజనులకు న్యాయం చేసేందుకు తాను ఎంతవరకైనా పోరాడుతున్నని పేర్కొన్నారు బహుజనులకి ఉచితంగా న్యాయం చేసేలా చూసి వారి అభివృద్ధికి బాటలు వేయడమే బహుజన సమాజ్ పార్టీ ముఖ్య కర్తవ్యం అన్నారు తను చేస్తున్న పోరాటాలపై పార్టీ అధిష్టానం తనకు రక్షణ కల్పించే రాష్ట్ర లాయర్ ఫారం శనివారం నియోజకవర్గానికి విచ్చేసి తనకు అండగా ఉండమంటూ పార్టీ పెద్దలందరికీ చిందనూర్ నాగరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు మూర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మహేశ్వరి జాయింట్ సెక్రెటరీ నరసింహమూర్తి మీడియాతో మాట్లాడుతూ అక్రమాలకు గురైన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజలకు తమ అండంగా నిలబడుతూ గవర్నమెంట్ విధించిన ఫీజుతో మాత్రమే వారికి న్యాయం చేసేలా వాదనాలు వినిపిస్తామని డబ్బులేని మరింత నీరు పేదలకు ఉచితంగా న్యాయం చేస్తామని పేర్కొన్నారు. నియోజక వర్గం లో జరుగుతున్న అక్రమాలపై ప్రధాన ప్రతిపక్ష మౌనం వహిస్తుంటే బహుజనలకు న్యాయం చేసేందుకు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడుతున్న చిందనూర్ నాగరాజు సేవలు అద్భుతం అని కొని యాడారు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు.

## ఆంధ్రప్రదేశ్ రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్
# కార్పొరేషన్ చైర్మన్ గా అడ్వకేట్ సావిత్రి

**రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపిన రజక సంఘం నాయకులు**

**హొళగుంద నవంబర్ 09 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా అడ్వకేట్ సావిత్రిని ఎంపిక చేసినందుకు హొళగుంద మండల



కేంద్రంలోని రజక సంఘం నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల రజక సంఘం నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభు త్వంలో అడ్వకేట్ సావిత్రి బిజెపి లోని ఆర్ఎస్ఎస్ లో క్రియాశీలకంగా ఉంటూ బిజెపి పార్టీ యందు అంచలంచలుగా ఎదుగుతూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉమ్మడి జిల్లా సెక్రటరీగా ఉమ్మడి ఎలక్షన్ సెక్రటరీగా దాంతోపాటు రాష్ట్ర కో కన్వీనర్ గా పల్లెకు పోదాం కార్యక్రమాలను కార్యకర్తలలో చైతన్య పరుస్తూ ఎంతో ఉత్సాహంగా పనిచేశారన్నారు. రాయలసీమ జోనల్ ఇన్చార్జిగా ఉంటూ రాష్ట్ర సెక్రటరీ బాధ్యతలు చేపట్టారనీ, ఆమె సేవలను గుర్తించి కూటమి ప్రభుత్వం బిజెపి కోటాలో రజక సంఘం తరపున పదవి ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి మరియు కూటమి నాయకులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ మంత్రి నారా లోకేష్ మరియు బిజెపి పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ఉలిగన్న, ఎల్ఐసి లక్ష్మన్న, కరెంట్ లక్ష్మన్న ,సిఐటియు నాగరాజు, సి.మహేష్,ప్రకాష్, గజ్జహల్లి రామలింగ ,శేఖర్, హుసేని, శ్రీ ప్రసాద్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందువలన ఈఎంసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

**దుత్తలూరు నవంబర్ 09 సూర్య న్యూస్** మండలంలోని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు బాపట్ల జిల్లాలో, బాపట్ల మండలంలోని, కొండూబోట్లవారిపాలెంలో రక్షణ సైన్య



ప్రార్ధన మందిరము నందు సంఘ విశ్వాసులకు, పేదలకు శనివారం దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా చర్చి పాస్టర్లు మజోర్ ఎమ్ కృపారావు,మజోర్ ఎమ్ మేరీ గారి ఆలోచన మేరకు పేదలకు, వృద్ధులకు వారి చేతుల మీదుగా,పి ఎడ్వర్డ్ దంపతుల ఆధ్వర్యంలో, దుప్పట్లు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఈఎంసీ ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ మాట్లాడుతూ, చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందు వలన వృద్ధులుగా ఉన్న వారికి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని, ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు కె.బాబురావు, టి చిట్టయ్యా, ఎమ్ ఆనందరావు, ఎమ్ జనార్ధన, టి సతీష్,బి ముక్కంటీ,జె విజయరావు పాల్గొన్నారు.

# ఇవి పచ్చని పొలాలా..? డంపింగ్ యార్డా...?

**అన్నదాతను పట్టించుకోని పంచాయతీ పాలకులు**

**కనీసం విజ్ఞత లేని దౌర్భాగ్యుల నిర్లక్ష్యానికి పరాకాష్ట...రైతులు, రైతు కూలీలకు తప్పని తిప్పలు**

**చర్ల నవంబర్ 09 సూర్య న్యూస్:** పర్యావరణ కాలుష్యం విపరీతంగా పెరిగిపోతుందని దీని వల్ల ప్రజలకు వివిధ



శ్వాసకోశ వ్యాధులు సంక్రమిస్తున్నాయని ఇంకా ఇతరత్రా రోగాలు ప్రబలుతున్నాయని ఘంటాపదంగా ప్రతీ ఏటా పర్యావరణ దినోత్సవం నాడు ప్రతి ఒక్కరూ మైక్ అందుకొని ప్రసంగాలు చేయడమే పరిపాటిగా మార్చుకున్నారు. కానీ దాన్ని అమలు చేసి పర్యావరణాన్ని కాపాడే దిశగా ఎవరూ హృదయపూర్వకంగా ముందుకు రాకపోవడం సిగ్గుచేటు అనిపిస్తోంది కదూ..ఇదంతా ఎందుకు చెప్పుకోవాల్సి వస్తోందంటే..కొంతమంది నిర్లక్ష్యానికి... రైతుల పంట పొలాలు నాశనమయ్యే రీతిలో జంతువుల కళేబరాలు, చెత్తాచెదారం అంతా ఏరుకొచ్చి రోడ్డు పక్కనే రైతుల పొలాల్లో పడేస్తున్నారు. వివరాల్లోకి వెళితే...మండల కేంద్రమైన చర్ల మేజర్ పంచాయతీ పరిధిలోని చర్ల నుండి వెంకటాపురం వెళ్లే రోడ్డులోని పడిదిలమ్మగండి సమీపంలోని రోడ్డు పక్కన పొలాలకు అనుకొని చెత్తను పడేస్తున్నారు. వారి నిర్లక్ష్యానికి ఏకంగా అన్నదాత రైతన్నతోపాటు రైతు కూలీలు కూడా ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. చర్లలోని కొంతమంది చికెన్,



మటన్, ఫిష్ షాపుల వారు, మరికొంతమంది వ్యాపారస్తులు జంతువుల కళేబరాలు, చెత్తాచెదారం పడిదిలమ్మ గండి సమీపంలోని రోడ్డు పక్కనే పడేస్తూ దాన్ని ఏకంగా డంపింగ్ యార్డుగా మారుస్తాన్నారు. వీరి నిర్లక్ష్యానికి మా పంట పొలాల్లో దుర్వాసన వెదజల్లుతూ... మద్యం ప్రియులు మద్యం తాగి బీరు సీసాలు, క్వార్టర్ సీసాలు అక్కడే పడేసి వెళ్లిపోతున్నారు. దీంతో రైతులు, రైతు కూలీలు అటుగా వస్తూ పోతుండటంతో గాజు సీసాలు గుచ్చుకొని రక్తపాతాలు కావడం, గాయాలవడం జరుగుతోంది.

**అన్నదాతను పట్టించుకోని పంచాయతీ పాలకులు:-** ప్రజల సంక్షేమం కోసం అనునిత్యం అందుబాటులో ఉండాల్సిన పం చాయతీ పాలకులు నిద్ర మత్తులో జోగుతున్నారు. ఎవరేమీ చేసుకున్నా... మాకేంటిలే అన్న విధంగా వారి నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా పడిదిలమ్మగండి సమీపంలో కొత్తగా వెలసిన డంపింగ్ యార్డు అని చెప్పుకోవచ్చు. ఇక్కడ పగలనక, రాత్రనక కొంతమంది జంతు కళేబరాలు, బీరు సీసాలు,



మద్యం సీసాలు, చెత్తా చెదారం పడేస్తున్నారు. దీంతో పక్కనే ఉన్న పచ్చని పొలాల రైతులు గగ్గోలు పెడుతున్నారు. పొలాలకు వెళ్లే రైతులు, రైతు కూలీల కాళ్లకు గాజు సీసాలు గుచ్చుకుని గాయాలపాలవుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ పాలకులు, అధికారులు, కార్యద ర్శులు ఈ దారి వెంబటి తమ వాహనాలపై ప్రయాణిస్తున్నా... వారి కళ్లకు కనిపించడం లేదా అని పలువురు రాజకీయ నాయకులు ప్రశ్నిస్తున్నారు. కనీసం విజ్ఞతతో వ్యవహరిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందని వ్యాపారస్తులను పలువురు మేధావులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా పంచాయతీ పాలకులు నిద్రలో నుంచి మేల్కొని రైతుల పొలాలను రక్షించి అన్నదాతకు అండగా నిలవాలని, పర్యావరణం కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పలువురు రైతులు, ప్రజలు కోరుతున్నారు.

## ప్రజా పోరు ప్రచార పోస్టర్ విడుదల చేసిన
# సిపిఎం నాయకులు

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 09 సూర్య న్యూస్ :** ప్రజా పోరు యాత్రలో భాగంగా శనివారం నందిగామ 17,18 వార్డుల్లో సిపిఎం ఆధ్వర్యంలో అధిక ధరలు నిరుద్యోగ మహిళలు దళితులపై



దాడులు నివారించాలని ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నందిగామ కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ సిపిఎం దృష్టికి ప్రజలు ప్రధానగా సమస్యలు.గత 20 సంవత్సరాల నుంచి 18వ వార్డులో నివాసం ఉంటునము ఇళ్ల స్థలాలకి పట్టాలు లేవని సిపిఎం దృష్టికి తీసుకువచ్చారు. ఎక్కువమంది పేద పిల్లలు చదువుకోటానికి నందిగామ పట్టణంలోకి వెళ్లాల్సి వస్తుంది. నందిగామ 18వ వార్డులో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలని చెప్పారు.మంచినీరు పది రోజులకు ఒకసారి వస్తుందని అన్నారు. వీధిలైట్లు,డ్రైనేజీ రోడ్లు మరమ్మతులు చేయాలని కోరారు. కావున 17,18వ వార్డులో ఉన్న సమస్యలను ప్రభుత్వ అధికారులు పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఈ సందర్భంగా ప్రభుత్వనికి డిమాండ్ చేస్తుంది. చాలామంది కొత్త రేషన్ కార్డులు కోసం ఎదురుచూస్తున్నామని అన్నారు. పెన్షన్లు కావాలని చాలామంది దృష్టికి తీసుకొచ్చారు.ఈ నెలలో ఎక్కువమంది కరెంటు బిల్లులు ఎక్కువ వచ్చాయి అని చెప్పేసి చెప్పారు.రోజురోజుకీ నిత్యవసర వస్తు ధరలు పెరిగి పోతున్నాయి. కావున ప్రజల సమస్యల ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం పరిష్కరించాలి లేనిపక్షంలో ప్రజలందరినీ కూడగట్టి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నందిగామ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం, జి గోపి నాయక్, ఆకుల నారాయణ, పుల్లయ్య, నాగరాజు, శీను, దానయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గో హత్య నుంచి గోమాతను కాపాడుదాం

**స్త్రీ హత్యల నుంచి స్త్రీలను కాపాడుకుందాం:మహిళ అఘోరి**

**మహానంది నవంబర్ 09 సూర్య న్యూస్** మహానంది క్షేత్రములో స్వామివారిని అమ్మవార్లను దర్శించుకున్న అఘోరీ మాత దేశంలో ఎక్కడ గోహత్య, స్త్రీ హత్య జరగకుండా అందరం కలసి



కట్టుగా పోరాటం చేయాలని మహిళా అఘోరిని శివ విష్ణు బ్రహ్మ త్రిమూర్తి కోరారు. శనివారం ఉదయం శ్రీకామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకున్నారు. అనంతరం కళ్యాణమండపంలో ఏ.ఈఓ.వై.మధు, వేదపండితులు రవిశంకర్ అవధాని, హనుమంత రావు, ఆంజనేయశర్మలు స్వామివార్ల ప్రసాదాలను అందజేశారు. అనంతరం అఘోరిని మాట్లాడుతూ ప్రస్తుతం చిన్నపిల్లల పైన అఘాయిత్యాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టడం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఇప్పటికి మూడు దేశాలు తిరగడం జరిగిందన్నారు. ఎటువంటి అంతరాయము జరగకుండా ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి, సిబ్బంది ద్వారా పహారా నిర్వహించారు.

## జిల్లా నుండి ముగ్గురు టీడీపీ నేతలకు
# నామినేటెడ్ పదవులు

**హర్షం వ్యక్తం చేసిన కురువ,బోయ, వైశ్య సంఘం తెదేపా నాయకులు**

**కర్నూలు బ్యూరో నవంబర్ 09సూర్య న్యూస్:** ఏపీలో నామినేటెడ్ పదవుల రెండో జాబితాను సీఎం చంద్రబాబు ప్రకటించారు.కర్నూలు జిల్లాకు చెందిన ముగ్గురు టీడీపీ నేతలకు నామినేటెడ్ పదవులు దక్కాయి. వారిలో కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్గా సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఏపీ కురుబ-కురుమ సంక్షేమ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్గా మాన్వి దేవేంద్రప్ప, వాల్మీకి-బోయ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్








గా కప్పట్రాళ్ల సుశీలమ్మ(బొజ్జమ్మ) ఉన్నారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీలో తమ సేవలను గుర్తించి తమకు పదవులు కేటాయించటం హర్షించదగ్గ విషయమని నామినేటెడ్ పదవులను అలంకరించిన వారు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్, మంత్రి నారా లోకేష్ కు అభినందనలు తెలిపారు. అలాగే ఆయా సామాజిక వర్గాల వారికి పదవులను కేటాయించడం పట్ల బోయ ,కురువ,వైశ్య తెదేపా నాయకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## పప్పుశనగకు ఎండు తెగులు పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి

**యాడికి నవంబర్09 సూర్య న్యూస్** పంటల పరిశీలనలో భాగంగా మండలంలోని నిట్టూరు కొత్తపల్లి గ్రామ రైతన్నలు సాగుచేసిన పప్పు శనగ పైర్లను మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ప్రస్తుతం




పంటకు ఎండు తెగులు సోకి పంట ఎండిపో తుందని గమనించారు.ఎండు తెగులు వ్యాప్తి చెందకుండా నివారణ కోసం ప్రోపికొనసాల్ లేదా టూబికొనజోల్ లీటరు నీటిలో 2 మి.లీ కలుపుకుని పిచికారీ చేస్తే వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు అవకాశం ఉందని తెలిపారు. గ్రామ రైతులు అందరికీ ఎండు తెగులు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మహబూబ్ బాష, గ్రామ వ్యవసాయాధికారి రమేష్, రైతులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ అమలు ఎక్కడ- టిడిపి వాగ్దానాలు గాలికేనా

**-సిపిఎం కేపీ నారాయణ స్వామి**

**ఆలూరు నవంబర్ 09 సూర్య న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం పార్టీ తలపెట్టిన ప్రజా పోరు కార్యక్రమంలో భాగంగా ఆలూరు మండలంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కేపీ నారాయణ స్వామి ఆధ్వర్యంలో జరిగిన ప్రజాపోరు ప్రచార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ వర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ హాజరై అరికేర, కరడిగుడ్డ%శీ%, ముద్దనగేరి, కురుకుంద, హొాలేబీడు, తుమ్మలబీడు గ్రామాలలో వీధి వీధి తిరిగారు. ప్రజలతో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలసమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని. అందులో ఒక్క పెన్షన్ తప్ప ఏది అమలు చేయలేదని గ్యాస్ సిలిండర్లు కూడా ఉచితమన్నారని చాలామందికి డబ్బులు పడలేదన్నారు అలాగే ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది. పిల్లలు చదువుతుంటే అంతమందికి 15 వేల రూపాయలు వేస్తామని చెప్పారని ఇంతవరకు వేయలేదు రైతులకు రైతు భరోసా కింద 20.000 రూపాయలు ఇస్తామని చెప్పారు అది కూడా అమలు చేయలేదు ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో కరెంటు చార్జీలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఒకపక్క పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల వల్ల ఉపాధి లేక పేదలు అల్లాడుతుంటే ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించడంలో చాలా విఫలమైందని. 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు



నెలకు 1500 రూపాయలు ఇస్తామన్నారు దాని మాటే ఎత్తడం లేదు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో చాలా నిర్లక్ష్యంగా ఉన్నది ప్రకృతి ప్రసాదించిన ఇసుకను ఉచితంగా ఇవ్వాల్సిన ప్రభుత్వాలు దానిని కూడా వ్యాపారంగా చూస్తున్నాయి తాము అధికారంలోకి వస్తే ఉచిత ఇసుక విధానం తెస్తామని చెప్పి నేటికీ అమలు చేయడంలో నిర్లక్ష్యం ఉందని ఉచితం పేరుతో చాలామంది దోపిడీ చేస్తున్నారని గత ప్రభుత్వం ఇసుకను బంగారం కంటే ఖరీదైనదిగా చేసినందువల్లే ప్రజలు ఆ ప్రభుత్వాన్ని అధికారం నుండి దించేశారని భవన నిర్మాణ కార్మికులు పనులు లేక పస్తులుండే పరిస్థితులు ఉన్నాయని ఇప్పటికే ధరల పెరుగుదలతో ఉపాధి సన్నగిల్లి ఆదాయాలు తగ్గడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై 6 072 కోట్ల రూపాయల విద్యుత్ భారాన్ని ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో కూటమి ప్రభుత్వం ప్రజలపై మోపడం అమానుషం ఏనాడో వాడిన కరెంటును ఏళ్లు గడిచిపోయాక నేడు అదనంగా చార్జీలు చెల్లించాలన్న విధానం మోసపూరితమైనదని గత ప్రభుత్వానికి పట్టిన గతి ఈ ప్రభుత్వంకు పట్టకుండ ఉండాలంటే ప్రజలకు మంచి సేవలు అందించాల ని ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని పేదలందరికీ అనువైన చోట ఇంటి స్థలం ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలని , ఆలూరు పట్టణం లో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు.చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలని. మండల కేంద్రంలో ఉర్దూ జూనియర్ కాలేజీని ఏర్పాటు చేయాలని ఈ ప్రజా పోరు కార్యక్రమం ఈనెల 8వ తేదీ నుండి 13వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలకు వీధి వీధి తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వచ్చిన సమస్యలన్నిటిని కలిపి ఈ నెల 14వ తేదీన మండల తహసీల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి షాకీర్,మండల నాయకులు కృష్ణ, విఠల్,అకిరా తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# ప్రకటించిననామినేటెడ్ పదవుల్లో జనసేన తగిన ప్రాధాన్యత

**జనసేన పార్టీ విధేయులకు పెద్దపీట**

**జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**

**పదవులు పొందిన వారికి అభినందనలు తెలిపిన బాలాజి**

**చిలకలూరిపేట నవంబర్ 09సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వంలో జనసేన కు నామినేటెడ్ పదవుల్లో సరైన ప్రాతినిధ్యం లభించిందని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో జనసేన



పార్టీకి తగిన ప్రాధాన్యత లభించిందని శనివారం ఆయన కార్యాలయలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో హర్షం ప్రకటించారు. ప్రకటించిన 59 పోస్టుల్లో 10 పోస్టుల్ని మిత్రపక్షం జనసేనకు కేటాయించారని బాలాజి వెల్లడించారు. జనసేనకు కేటాయించిన పదవులు పొందిన వారందరూ జనసేనలో ఆరంభం నుంచి పనిచేస్తున్నవారు, పార్టీకి విధేయులుగా ఉన్న వారే ఉన్నారని పేర్కొన్నారు.

**పార్టీ విధేయులకు సరైన ప్రాతినిధ్యం..** శనివారం ప్రకటించిన జాబితాలో పొత్తు ధర్మాన్ని పాటించి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేసిన వారికి ఇందులో గుర్తింపు లభించిందని బాలాజి వెల్లడించారు. ప్రకటించిన రెండో జాబితాలో కూటమి ప్రభుత్వం నామినేటేడ్ పదవుల రెండో జాబితాలో జనసేనకు కేటాయించిన పదవులు. ఏపీ తూర్పు కాపు వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - పాలవలస యశస్వి,. ఏపీ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - చిలకలపూడి పాపారావు, ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - చిల్లపల్లి శ్రీనివాస రావు,ఏపీఎస్ఆర్టిసి రీజనల్ బోర్డు ఛైర్మెన్ రెడ్డి అప్పల నాయుడు, అనంతపూర్ - హిందూపూర్ అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ-టిసి. వరుణ్ ,కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ - తుమ్మల రామస్వామి, శ్రీకాకుళం అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ - కోరికన రవికుమార్, ఏపీ క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్-వి.సూర్యనారాయణ రాజు ( కనకరాజు సూరి),ఏపీ స్టేట్కాపువెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - కొత్తపల్లి సుబ్బారాయుడు. ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ ఉన్నారని బాలాజి తెలిపారు. కొత్తగా పదవులు పొందిన వారికి బాలాజి అభినందనలు తెలిపారు.జనసేన అధినేత పవన్ ఆశయాలకు అనుగు ణంగా పాలన కొనసాగించాలని, ప్రజా సంక్షేమం, శ్రేయస్సుకు పాటు పడాలని ఆకాంక్షించారు.

## ఏపీ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా ముస్తాక్ అహ్మద్

**ఆలూరు నవంబర్ 09 సూర్య న్యూస్:** ఏపీ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నంద్యాల కు చెందిన ముస్తాక్ అహ్మద్ నియామకం పై ముస్లిం మైనారిటీలు నాయకుడు



దద్దు హర్షం వ్యక్తం చేస్తూ ముస్తాక్ అహ్మద్ కు శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా ఆంధ్రప్ర దేశ్ ప్రభుత్వం మైనారిటీ అఫైర్స్ క్యాబినెట్ ర్యాంక్ అడ్వైజర్ గా నియమితులైన మహ్మద్ షరీఫ్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకుడు దద్దు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు పార్టీ కోసం కష్టపడిన వారికి ఖచ్చితంగా పదవులు ఇస్తామని హామీ ఇచ్చిన మాట ప్రకారం పార్టీ కోసం కష్టపడిన వారికి పదవులు ఇచ్చి పార్టీ కోసం వారు చేసిన సేవలను గుర్తించారన్నారు.ముస్తాక్ అహ్మద్,మహ్మద్ షరీఫ్ లకు నామినేటెడ్ పదవుల్లో స్థానం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు.

## బొడ్డు కి రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కమిటీ చైర్మన్


**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 09.సూర్య న్యూస్:** రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ చైర్మన్ గా బోడ్డు వెంకటరమణ చౌదరి నియమించారు. ప్రస్తుతం గత ఆయన రాజానగరం నియోజకవర్గం టిడిపి ఇన్ చార్జి, పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం శనివారం 59 నామి నేషన్లను ప్రకటించింది. దీనిలో వెంకటరమణ చౌదరి ని రాజ మహేంద్రవరం అర్బన్ డెవల ప్మెంట్ అధారిటీ చైర్మన్ గా ప్రకటించారు. అలాగే రాజనగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి పూలకు గుచ్చి ఇచ్చి సాల్వతో సత్కరించడమే కాకుండా బొడ్డు వెంకటరమణ చౌదరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచామృత పళ్ళ రసాలతో విశేషా అభిషేకాలు

**దేవరపల్లి నవంబరు 09 సూర్య న్యూస్** మండల పరిధిలోని పల్లంట్ల గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీకమాసం శనివారం శ్రావణ నక్షత్రం వెంకటేశ్వర స్వామి జన్మ నక్షత్రం సందర్భంగా స్వామివారి అమ్మవార్ల మూల విరాట్ కు పంచామృత, పళ్ళ రసాలతో విశేషంగా అభిషేకాలు నిర్వహించినారు. మరియు విశేష పూజలు నిర్వహించినారు ఆలయ అర్చకులు మొక్కపాటి శ్రీనివాసరావు, శేఖర్ శర్మ ఆధ్వర్యంలో పీటల మీద సుతాపల్లి వెంకటేశ్వరరావు, ఇందిర దేవి దంపతులు పూజా కార్యక్రమాలు లు నిర్వహించినారు. మరియు విష్ణు సహస్ర పారాయణ నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా విష్ణు సహస్ర నామ కల్చర్ ఫెడరేషన్ సభ్యులు బలుసు సత్యనారాయణ విజయలక్ష్మి దంపతులు, గ్రామ పెద్దలు కొయ్యలమూడి చినబాబు సుధారాణి దంపతులు, కూచిపూడి సతీష్ రజిని, పిన్నమనేని వెంకటరత్నం దంపతులు, ర్యాలీ నరసింహారావు దంపతులు, మొగల్పు లక్ష్మణరావు, కొయ్యలమూడి సురేంద్ర అరుణ దంపతులు, కొయ్యలమూడి గీత, భాగ్య పద్మావతి, ఈడుపుగంటి శివరాం ప్రసాద్, విజయలక్ష్మి దంపతులు, తాళ్లూరి శ్రీనివాసరావు, ఎలమాటి శిరీష, కొంపెల్లి హరే రాంబాబు, మరియు గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, మరియు ఆలయానికి విచ్చేసిన భక్తులు అందరికీ స్వామివారి తీర్థప్రసాదాలు మరియు అన్నప్రసాదాలు స్వీకరించి వెళ్ళినారు.

## ఎన్. సి. సి. రైటింగ్ దినోత్సవ వేడుకలు

**రాయదుర్గం నవంబర్ 09 సూర్య న్యూస్** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్. సి. సి. రైజింగ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శనివారం రాయదుర్గం మండలంలోని 74 ఉడేగోళం గ్రామంలో ఉన్న కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ప్రిన్సిపల్




రఘురామ మూర్తి మాట్లాడుతూ ఒక సంవత్సరం అయినా సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించుకున్నామని అన్నారు. ఎన్సిసి క్యాడేట్లు ఈ సంవత్సరం సాధించిన అచీవ్ మెంట్స్ గురించి తెలియజేశామన్నారు. ఎన్ సి సి వలన కళాశాలకు అదేవిధంగా విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను చెబుతూ క్రమశిక్షణ యొక్క అవసరాన్ని తెలిపారు .కళాశాల వై స్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్సిసి అనేది ఒక టీం వర్క్ అని అందరూ కలిసి పనిచేస్తేనే కళాశాల అభివృద్ధిలోకి వస్తుందని అన్నారు. ఎన్ సి సి సి టి ఓ కిరణ్ జక్కల మాట్లాడుతూ కళాశాలకు ఎన్సిసి రావడం సంతోషమని అన్నారు.అన్ని కార్యక్రమాలలో పాల్గొంటూ తమ వంతు ప్రతిభ కనబరుస్తున్నారని అదేవిధంగా కళాశాలకు మంచి పేరు తీసుకోరావాలని ఆయన కోరారు. కామర్స్ అధ్యాపకులు వినోద్ కుమార్ మాట్లాడుతూ క్యాడెట్లు అన్నింటిలోనూ ముందుకు వెళ్లాలని ఎన్సిసి సర్టిఫికెట్ కు ఎన్సిసి క్యాడేట్లు లకు విలువ ఉంటుందని తెలియజేశారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

**ట్రాఫిక్ అవేర్ నెస్, కౌన్సిలింగ్ సెంటర్ ను ప్రారంభించిన :జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్**

**కర్నూలు నవంబర్ 09సూర్య న్యూస్** ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతా మార్గదర్శకాలు, ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా







పాటించాలని కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ అన్నారు.ఈ సంధర్భంగా శనివారం కర్నూలు కొత్తపేట దగ్గర ఉన్న ఆధునీకరించిన ట్రాఫిక్ పోలీసు స్టేషన్ లో ట్రాఫిక్ అవగాహన మరియు కౌన్సిలింగ్ సెంటర్ ను జిల్లా ఎస్పీ ప్రారంభించారు.ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ కర్నూలు లో రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు.ప్రమాదాలను తగ్గించేందుకు, ట్రాఫిక్ అంతరాయం లేకుండా సజావుగా సాగేందుకు ఆటో డ్రైవర్లు బాధ్యతాయుతమైన డ్రైవింగ్ చేయాలన్నారు.ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఆటో డ్రైవర్లు తమ భద్రతకు, ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఆటో డ్రైవర్లందరూ తప్పనిసరిగా ఆటోల రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. డ్రైవర్లు నిర్లక్ష్యపు డ్రైవింగ్, డ్రైవింగ్‌లో మొబైల్ ఫోన్లు ఉపయోగించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ఓవర్‌లోడింగ్ చేయడం వంటివి చేయకూడద న్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఆటోలను నిర్ణీత ప్రాంతాల్లో మాత్రమే పార్కింగ్ చేయాలన్నారు.మైనర్లు వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయన్నారు. ఎవరైతే లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే మైనర్ల తల్లిదండ్రులను పిలిపించి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గారి చేత ట్రాఫిక్ రూల్స్ గురించి లఘు చిత్రాల ద్వారా కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. కర్నూలు లో 5 వేలకు పైగా ఆటోలు ఉన్నాయన్నారు. ఎవరైనా ఒక వ్యక్తి ఆటో ఎక్కడానికి చేయి చాపడంతో ఆటో వాళ్ళు వెంటనే ముందు వెనక ఆలోచించ కుండా ఆటోని అక్కడనే ఆపుతున్నారన్నారు.ట్రాఫిక్ అంతరాయం కలుగుజేస్తూ, వెనుకవచ్చే వారికి ప్రమాదాలకు గురిచేయకూడదన్నారు.ప్రజలకు ఇబ్బంది కలగనీయకుండా ఆటోలు నడపాలన్నారు.ప్రతి ఆటోకు పోలీసు గుర్తింపు సంఖ్య తప్పనిసరిగా ఉండాలన్నారు.రోడ్డు ప్రమాదాలు,నేరాలను అరికట్టడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమన్నారు. ఎక్కడైనా అనుమానాస్పద కార్య కలాపాలు జరిగినా డయల్ 112 కు గాని, డయల్ 100 కు గాని పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ జె.బాబు ప్రసాద్, ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ , కర్నూలు పట్టణ సిఐలు రామయ్యనాయుడు, నాగరాజా రావు, మురళీధర్ రెడ్డి, మధు సూధన్‌గౌడ్, పవన్‌కుమార్, ట్రాఫిక్ ఆర్ ఎస్సై హుస్సేన్,ఆటో యూనియన్ సంఘాలు,ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## వైసీపీలోకి మారలేదని తప్పుడు కేసులతో టీడీపీ కార్యకర్తలకు వేధింపులు

**పలు సమస్యలపై పోటెత్తిన బాధితులు..తమకు న్యాయం చేయాలంటూ విన్నపం**

**అర్జీలు స్వీకరించిన నేతలు... సమస్యలు పరిష్కరిస్తామంటూ హామీ**

**చిలకలూరిపేట నవంబర్ 09సూర్య న్యూస్** వివిధ సమస్యలపై నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమానికి అర్జీదారులు పోటెత్తారు. వారి నుండి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మాజీ మంత్రి ప్రత్తిపాటిపుల్లారావు, పోలిట్



బ్యూరో సభ్యులు వర్లరామయ్య, బుచ్చిరాంప్రసాద్, టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిదాసులు అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలపై అయా అధికారులకు ఫోన్లు చేసి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేశారు. వైసీపీలోకి మారకుండా తాము టీడీపీలోనే ఉన్నామని తమపై కక్ష గట్టి అప్పటి వైసీపీ ఎమ్మెల్యే ఉషశ్రీచరణ్ తమపై అక్రమ కేసులు పెట్టి వేధించారని.. తమపై పెట్టిన అక్రమ కేసులు తొలగించి తమకు న్యాయం చేయాలని అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం ఎర్రప్పదొడ్డి గ్రామానికి చెందిన గొల్ల గోవిందు, గొల్ల కృష్ణప్పలు గ్రీవెన్స్ లో నేతలను కలిసి విజ్ఞప్తి చేశారు.తిరుపతికి చెందిన జి. గజేంద్ర విజ్ఞప్తి చేస్తూ.. తాను నగరంలో టీడీపీ అనుబంధ కమిటీ సెక్రటరీగా పనిచేస్తున్నానని.. గత వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ నేతలు తనను వైసీపీలో చేరమని ఒత్తిడి చేశారని.. తాను పార్టీ మారకపోవడంతో నాపై అక్రమంగా రౌడీషీట్ ఓపెన్ చేశారని.. తప్పుడు కేసులు పెట్టించారని.. వాటివలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని.. వాటిని తొలగించి న్యాయం చేయాలని వేడుకున్నాడు.చిత్తూరు జిల్లా సోమల మండలం పేటఊరు గ్రామానికి చెందిన కె. గోవిందు విజ్ఞప్తి చేస్తూ.. తమ భూమిని వైసీపీ కబ్జాదారులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని.. తమ భూమికి తప్పుడు రికార్డులు సృష్టించేందుకు అధికారులు సహకరించారని.. తప్పుడు రికార్డులు సృష్టించిన అధికారులు, భూమిని కబ్జా చేసిన వైసీపీ నేతలపై చర్యలు తీసుకొని తమ భూమిని విడిపించాలని వేడుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ నున్న గ్రామానికి చెందిన పోతురాజు విజ్ఞప్తి చేస్తూ.. గత ప్రభుత్వం పేదల ఇళ్లకోసం నవత్నాలలో భాగంగా తమభూమిని తీసుకుని పొలంలో ఉన్న మామిడి చెట్లను నరికి ఎటువంటి పరిహారం ఇవ్వకుండా తమను మోసం చేసిందని.. తమకు దయచేసి పరిహారం ఇప్పించి ఆదుకోవాలని వేడుకున్నారు. అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మండలానికి చెందిన రమణమూర్తి విజ్ఞప్తి చేస్తూ.. తన పొలాన్ని వైసీపీ నేతలు కబ్జా చేశారని దానిపై ప్రశ్నిస్తే దాడులు చేసి పరుష పదజాలంతో తిడుతున్నారని. కబ్జాపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడంలేదని... దయచేసి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం దర్భలమిట్టకండ్రిక గ్రామానికి చెందిన పీలా రవీంద్ర విజ్ఞప్తి చేస్తూ.. తన అన్న హార్టెటాక్ తో.. తన వదిన కరోనాతో మరణించారని.. వారి కూతురు దివ్యాంగురాలని.. వారసత్వంగా మరణించిన తల్లిదండ్రుల నుండి పాపకు రావాల్సిన ఆస్తిని ఆన్ లైన్ లో ఇతరుల పేరుమీదకు మార్చారని.. దాన్ని సరిచేసి దివ్యాంగురాలైన 12 ఏళ్ల పాపకు న్యాయం చేయాలని రవీంద్ర విన్నవించారు.కాకినాడ జిల్లా నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో శానటరి అటెండర్ కమ్ వాచ్ మెన్ గా పనిచేసిన తమకు మే 2021 నుండి.. అక్టోబర్ 2021 వరకు ఐదు నెలల 10 రోజుల జీతం ఆగిపోయిందని.. ఆగిపోయిన జీతం ఇప్పించి ఆదుకోవాలని తేటగుంట, రాజపూడిలకు చెందిన బాధితులు వేడుకున్నారు. ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం దర్శి గ్రామానికి చెందిన శీలం బాలకృష్ణారెడ్డి విజ్ఞప్తి చేస్తూ.. తాను కొనుగోలు చేసిన భూమిని తనకు తెలియకుండా ఫ్లాట్స్ పెట్టి అమ్ముకున్నారని.. ఈ మోసానికి పాల్పడిన పంటా సుబ్బారావు అనే వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కృష్ణా జిల్లా బాపులాపడు మండలం కోడూరుపాడు శోభనాద్రిపురం, మంగలికుంట చెరువు ఆయకట్టు రైతులు విజ్ఞప్తి చేస్తూ.. ఇరిగేషన్ శాఖకు సంబంధించి మంగళికుంట చెరువును కొంతమంది ఆక్రమించుకుని వరి పామాయిల్ సాగుచేస్తున్నారని.దీంతో చెరువుపై ఆధారపడి సాగుచేస్తున్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని దయచేసి చెరువులోని ఆక్రమణలుతొలగించాలని గ్రామానికి చెందిన పలువురు రైతులు విన్నవించారు. అనకాపల్లి జిల్లా ఎస్. రాయవరం గ్రామానికి చెందిన పలువురు విజ్ఞప్తి చేస్తూ.. మండలంలోని కర్రివానిపాలెం గ్రామ పంచాయతీ లోని నక్కల చెరువులో ఆక్రమణలు తొలగించి రైతులను ఆదుకోవాలని అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు .బాపట్ల జిల్లా పర్చూరు మండలం బొట్ల అగ్రహారంకు చెందిన కారంచేటి ఉమామహేశ్వరరావు విజ్ఞప్తి చేస్తూ.. గోరంట్ల రామానాయుడు అనే వ్యక్తి వైసీపీ నేతల అండదండలతో దేవస్థానం భూమిని ఆక్రమించి తన ఇంటి గోడను కూల్చేందుకు యత్నిస్తున్నాడని.. తన ఊరు సర్పంచ్ పోలీసులతో బెదిరిస్తున్నాడని.. తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

## విశాఖపట్నం బల్క్ ద్వారా అందుబాటులో వేరే జిల్లాలకు ఈ పాయింట్

**జెసి, ఆర్డీవో తో కలిసి వంగలపూడి రిచ్ తనిఖీ**

**ట్రాక్టర్ ద్వారా ఉచితంగా ఇసుకను తీసుకొని వెళ్ళవచ్చు :కలెక్టరు పి. ప్రశాంతి**


**తూర్పుగోదావరి /సీతానగరం నవంబర్ 09 సూర్య న్యూస్:** జిల్లాలో ఇళ్ళ నిర్మాణాలు కోసం, ఇతర ప్రభుత్వ ప్రాధాన్యతా పనుల కోసం అవసరమైన ఇసుక అందుబాటులో ఉండేలా బోట్స్ మ్యాన్ సొసైటి లు ప్రతి రీచ్ వద్ద రెండు షిఫ్ట్ లలో పనిచేయాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు.శనివారం సాయంత్రం సీతా నగరం మండలం వంగలపూడి రీచ్ ను జెసి ఆర్డీవో తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి



మాట్లాడుతూ, నిర్మాణ పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఇసుక సరఫరా చేయడమే లక్ష్యంగా పెద్ద మొత్తంలో బోట్స్ మ్యాన్ సొసైటి లకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. వంగలపూడి రీచ్ పాయింట్ ద్వారా కనీసం రోజుకు 2000 మెట్రిక్ టన్నుల ఇసుకను అందుబాటులో తీసుకురావాలన్నారు. ఇందుకోసం రెండు షిఫ్టులో బోట్స్ మ్యాన్ సొసైటి లు పనిచేయాల్సి ఉంటుందన్నారు. విశాఖపట్నం జిల్లాకు ఈ రీతిను కేటాయించడం జరిగిందని ఇక్కడ నుండి ఆ జిల్లాకు బల్కే ఆర్డర్ లోను పంపుతున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణంగా ఎక్కువ మొత్తంలో తెలవకాలని తీసుకువచ్చి అందుబాటులో ఉంచితే ఉపయోగ ఉంటుందన్నారు. దూర ప్రాంతం నుంచి ఇసుక లారీలు వేచి ఉండే సమయం వినియోగ దారులపైనే వేసే అవకాశం ఉన్న దృష్ట్యా ఎక్కువ మొత్తంలో చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఇసుకను తీసుకువెళ్లే వ్యక్తులు తగిన ఆధారాలు చూపాల్సిన ఉంటుందని పేర్కొన్నారు. ఇసుక రవాణా, సరఫరా విషయంలో ఏమైనా అభ్యంతరంలో ఉన్న ఎడల అధిక మొత్తంలో డిమాండ్ చేస్తున్న జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004252540 కు ఫోన్ చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తెలియజేశారు. కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు రాజమండ్రి ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ తదితరులు ఉన్నారు.

## భూ వివాదాన్ని పరిష్కరించిన ఇరుపక్షాల నాయకులు

**గోపాలపురం నవంబర్ 09 సూర్య న్యూస్:** రైతు కుటుంబాల మధ్య జరుగుతున్న వివాదాన్ని ఇరు పార్టీల నాయకులు సమన్వయ చేసి పరిష్కరించడం అభినందనీయమని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డి గర్ల. సువర్ణ రాజు అన్నారు. శనివారం మండలంలోని కరగపాడు గ్రామంలో సంవత్సర కాలం నుంచి కలెక్టర్ కార్యాలయం వారి ఉత్తర్వులు ఉన్నప్పటికీ, గోపాలపురం మండలం లోని కరగపాడు గ్రామంలోని వ్యవసాయ భూమి వివాదానికి సంబంధించిన ఆసామి దేవరకొండ



కడెలియ్య. కరగపాడు గ్రామపంచాయతీ మధ్య జరుగుతున్న భూ వివాదం ఈరోజు జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డికర్ల సువర్ణ రాజు కరకపాడు తెలుగుదేశం గ్రామ అధ్యక్షులు కుచ్చు వెంకటేశ్వరరావు గ్రామ సర్పంచ్ నాగరాజు సమక్షంలో ఇరు పక్షాల , అన్ని పార్టీల వారిని, గ్రామ పెద్దల సమక్షంలో ఎంతోకాలంగా పెండింగ్లో ఉన్నటువంటి మీద భూవివాదానికి పరిష్కరించారు.భూమి రోడ్డు స్వరూపము ఉన్నదో, భవిష్యత్తులో కూడా అదే విధంగా రోడ్డు భూమి స్వరూపము చూసుకోవాలని, భవిష్యత్తులో గొడవలు కేసులు లేకుండా పెద్దల సమక్షంలో ఇరు పార్టీల అంగీకరించి పెద్దల సమక్షంలో పరిష్కరించారు.. కార్యక్రమంలో ఇరుపక్షాల అన్ని పార్టీలకు సంబంధించిన నాయకులు సుబ్రహ్మణ్యం, శివ, బలు, సనారీ, నాగేశ్వరరావు, రాంబాబు, నరేష్, రాజకుమార్, మల్లేశ్వరరావు, గంగయ్యా నాయకుడు, రామారావు, వెంకటేసులు, రాజు భాస్కర్ రావు నాయకులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టకు ప్రత్యేక చర్యలు: జిల్లా ఎస్పి

**హిందూపురం నవంబర్ 09 సూర్య న్యూస్** స్థానిక పురం ప్రాంతంలో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టడమే గాక అసాంఘిక కార్యకలాపాల నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ తెలిపారు.శనివారం హిందూపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.డీఎస్పీ కెవి మహేష్ తో పాటు సిఐలు, ఎస్సైలతో హిందూపురంలోని శాంతిభద్రతల విషయంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అతిపెద్ద పట్టణంగా పేరు ఉన్న హిందూపురం ప్రాంతంలో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.ప్రధానంగా అసాంఘిక కార్యకలాపాలను అడ్డకట్ట వేయడానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని, ప్రజల సహకారంతో ప్రధాన రహదారుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు.దీని ద్వారా ప్రమాదాలు, దొంగతనాలు గుర్తించడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా రాత్రి వేళల్లో ప్రధాన వీధులతోపాటు శివార ప్రాంతాల్లో రెండు డ్రోన్ కెమెరాల ద్వారా పోలీస్ గస్తీ



తిరగడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖకు సంబంధించిన ఆస్తులు ఆక్రమణకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని త్వరలోనే పోలీస్ శాఖ ద్వారా పట్టణంలో పెట్రోల్ బంక్ ప్రారంభించడం జరుగుతుందని ఎస్పీ స్పష్టం చేశారు.చిలమత్తూరు మండలంలో జరిగిన గ్యాంగ్ రేప్ సంఘటన దృష్టిలో ఉంచుకొని గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా వేశామన్నారు.గ్యాంగ్ రేప్ సంఘటన పట్ల ఎప్పటికప్పుడు ఫాలో అప్ లో ఉన్నామని, ఇప్పటికే విచారణ చేశామని మరింత లోతుగా విచారణ చేస్తున్నామనిదీనిలో డీఎన్ఏ రిపోర్ట్ రావాల్సి ఉందన్నారు.జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షించడంలో సిబ్బంది తప్పు చేస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదని ఎస్పీ హెచ్చరించారు. హిందూపురం సబ్ డివిజన్ కు త్వరలోనే మంచి పోలీస్ సిబ్బందిని నియమించి హిందూపూర్ ప్రాంతాన్ని ప్రశాంత వాతా వరణంలోకి తీసుకొస్తామని ఎస్పీ తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో ఎస్పీ తో పాటు, డీఎస్పీ కేవీ మహేష్, సి ఐ లు రాజగోపాల్ నాయుడు,ఆంజనేయులు, కరీం, జనార్ధన్, ఎస్ఐలు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం మద్దతు ధర కంటే
# తక్కువ కొంటే కఠిన చర్యలు

:శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ టౌన్ నవంబర్ 09 సూర్య న్యూస్:** మిర్యాలగూడ పట్టణం సబ్ కలెక్టర్ కార్యాలయం నందు నల్గొండ జేసీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్





నారాయణ అమిత్ తో కలసి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ధాన్యం కొనుగోలు విషయం పై మిర్యాలగూడ రైస్ మిల్లరర్స్ తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువ ధరకు కొనుగోలు చేసిన రైస్ మిల్ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం రకాన్ని,తేమ శాతాన్ని బట్టి మద్దతు ధర కంటే తగ్గకుండా ధరలను నిర్ణయించాలని మిల్లర్స్ కి సూచించారు. రైతులు కూడా ధాన్యం తేమ విషయంలో గానీ ధర విషయంలో గాని ఎలాంటి సందేహాలు ఉన్నా కూడా మీకు అందుబాటులో అగ్రికల్చర్ అధికారులు,మేము ఉంటాము మాకు తెలియజేయండి మేము మీ తరుపున మిల్లుకు వచ్చి చెక్ చేస్తామని అన్నారు.రైతులు కూడా ఎవ్వరూ తొందర పడకండి ధాన్యం మిల్లర్స్ కొనుగోలు చేయకపోతే ఐకేపీ సెంటర్స్ లో తీసుకెళ్ళండి అక్కడ అన్ని రకాల ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయడంతో పాటు సన్న రకం వోడ్లకు 500 రూపాయల బోనస్ కూడా ఇవ్వడం జరుగుతుంది అన్నారు.ధాన్యం కొనుగోలు విషయంలో మీడియటర్స్ నీ నమ్మి రైతులు మోసపోకండి నేరుగా మిల్లర్ తో గాని ఐకేపీ సెంటర్ లో గాని అమ్ముకోవాలని అన్నారు.ధాన్యం కొనుగోలు విషయంలో ఎవరు ఎలాంటి అసత్య ప్రచారాలు చేసి రైతులను భయాందోళనకు గురి చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు,ఎమ్మార్వో, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలోనే....
# ముస్లిం మైనార్టీల సంక్షేమ అభివృద్ధి సాధ్యం

- తెదేపా మైనారిటీ యువ నాయకుడు ఎం.మోయిన్

**హొళగుంద నవంబర్ 09 సూర్య న్యూస్:** ముస్లిం మైనారిటీ ల సంక్షేమ తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తెదేపా మండల మైనార్టీ యువ నాయకుడు మోయిన్ అన్నారు. ఈ



సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొన్ని నెలలలోనే మైనారిటీల సంక్షేమం కోసం ప్రత్యేకంగా మైనారిటీ నాయకులకు రాష్ట్ర రాజకీయాలలో ప్రత్యేక స్థానాన్ని కేటాయించడం మైనారిటీలు హర్షించదగ్గ విషయమని అన్నారు. శాసనమండలి మాజీ చైర్మన్ అజాతశత్రువు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మహమ్మద్ అహ్మద్ షరీఫ్ను సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడిగా గుర్తించి ఆయనకు క్యాబినెట్ ర్యాంకు తీస్తూ మైనారిటీల వ్యవహారాల సలహాదారుడుగా రాష్ట్ర ప్రభుత్వం నియమించటం అలాగే, నంద్యాల జిల్లా నుండి పార్టీలో ఎంతో కష్టపడి కార్యకర్త స్థాయి నుండి పార్టీని బలోపేతం చేసేందుకు ప్రాతినిథ్యం వహించిన ముస్తాక్ అహ్మద్ను ఏపీ స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎంపిక చేయటం కూడా మైనార్టీల అభ్యున్నతికి నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా మండల ముస్లిం నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అన్నీ సామాజిక వర్గాలకు న్యాయం చేస్తూ పలు నామినేటెడ్ పదవులు పొందిన కర్నూలు జిల్లా వాసులైనటువంటి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాన్వి దేవేంద్రప్ప, బొజ్జమ్మ తదితరులుకు కూడా అభినందనలను తెలిపారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి నారా లోకేష్ లకు అలాగే ఇతర ముఖ్య నేతలకు కూడా వారు కృతజ్ఞతలు తెలిపారు.

# టిడిపి హయాంలోనే ముస్లిం మైనార్టీలకు పెద్దపీట

టిడిపి పార్లమెంట్ కార్యదర్శి షేక్ అజ్మతుల్లా

**గోరంట్ల నవంబర్ 09 సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో తెలుగుదేశం పార్టీ తోనే ముస్లిం మైనార్టీలకు



పెద్దపీట వేస్తున్నారని తెలుగుదేశం పార్టీ మైనార్టీ పార్లమెంట్ కార్యదర్శి రేషన్ షాప్ డీలర్ షేక్ అజ్మతుల్లా తెలిపారు,ఆంధ్రప్రదేశ్ లో శనివారం నామినేటెడ్ పదవులను కేటాయిం చారు, ఎపీ సియం చంద్రబాబు,ఈ సందర్భంగ మైనారిటి ఎఫైర్స్ అడ్వైజర్ గ మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ షరిఫ్,ఆంధ్రప్రదేష్ మైనారిటి ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మెన్ గ ముస్తాక్ అహమ్మద్ లను నియమించారు,ఈ సందర్భంగ సియం చంద్రబాబు,డిప్యూటి సియం పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు, అలాగే కూటమీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం సుభిక్షంగ ఉండటంతో పాటు,ప్రతి ఒక్క కులస్థులకు న్యాయం చేస్తు,రాష్ట్ర అభివృద్ధికి పాటు పడూతు,తెదేపా కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయం చేసారని,ఇందులో భాగంగ ముస్లిం మైనారిటీలకు పెద్ద పీట వేసినందుకు పెనుకోండ నియోజకవర్గ ముస్లీంమైనారిటీల తరుపున కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# ఏ ఆధారం లేని నిరుపేదలకు ప్రతి నెల 20 కేజీల బియ్యం పంపిణీ

వేలాదిమందికి విద్య, వైద్య, ఆర్థిక పరంగ సేవలు ..విశ్వహిందూ ధర్మ పరిరక్షణ కంబాల శ్రీనివాస్

**తూర్పుగోదావరి/ గోకవరం నవంబర్ 09సూర్య న్యూస్:** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు చేపట్టిన సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి.గోకవరంతో పాటు చుట్టు పక్కల వందలాది గ్రామాలలోని, వేలాదిమందికి విద్య, వైద్య, ఆర్థిక పరంగా తన సేవలను అందించారు. విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అనే



సంస్థను స్థాపించి, ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు చేస్తూ, ఎవరి నుంచి ఒక రూపాయి కూడా విరాళం తీసుకోకుండా తన సొంత వ్యాపారాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని పేదల అభ్యున్నతకు ఖర్చు చేస్తున్నారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, తన వద్దకు సహాయం కోసం వచ్చే వారికి నిత్యం అయన చేసే దానధర్మాలు అనేకం. అయన చేసే సేవా కార్యక్రమంలో ముఖ్యమైనది బియ్యం పంపిణీ కార్యక్రమం. ఆకలి బాధతో పేదవారు ఎవరు కూడా బాధపడకూడదనే సంకల్పంతో ఉచిత బియ్యం పంపిణి కార్యక్రమానికి రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు శ్రీకారం చుట్టారు. గోకవరంతో పాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన నిరుపేదలు, భర్తను కోల్పోయి ఏ ఆధారం లేని పలు మహిళ కుటుంబాలకు ప్రతి నెల 20 కేజీల బియ్యం బస్తాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. గత కొంత కాలంగా ప్రతి నెల దిగ్విజయంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. నవంబర్ నెలకు సంబంధించి గోకవరంకి చెందిన మద్ద భానుమతి, మండపాటి మణిరత్నం, కడియాల లక్ష్మి, పడాల వెంకటలక్ష్మి, మొగమాటి అనంతలక్ష్మి, మర్రి అప్పలరాజు, కామాకుల లక్ష్మీ, సింహాద్రి నారాయణమ్మ, తోరాటి దేవి, పెంటపల్లి గ్రామానికి చెందిన ఉరుం రమణ, తో పాటు పలువురికి బియ్యం బస్తాలను కంబాల శ్రీనివాస రావు సిబ్బంది శనివారం పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథ రావు శర్మ, కట్టా నూకేశ్వర విజయ కళ్యాణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీజీ ఆశ్రమం నేటికీ శతాబ్దం

వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల బలరాం ...ఘనంగా నిర్వహించిన 100 సంవత్సరాల వేడుక

**తూర్పుగోదావరి /సీతానగరం నవంబర్ 09 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా పేరు చెప్తే సీతానగరం మండలం



మహాత్మా గాంధీ కస్తూరిబాయ్ తో కలిసి ఆశ్రమానికి విచ్చేసి బస చేయడంతో ఈ ఆశ్రమానికి కస్తూరి గాంధీ ఆశ్రమంగా పేరు మార్చడం జరిగింది.సీతానగరంలో 1924 లో బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా స్వతంత్ర సమరయోధులు శిక్షణ తరగతులు ఇవ్వటానికి డాక్టర్ బ్రహ్మ జోషుల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌతమి సత్యాగ్రహ ఆశ్రమానికి 1929 మరియు 1933 లో రెండు సార్లు మహాత్మా గాంధీ కస్తూరిబాయ్ తో కలిసి ఆశ్రమానికి విచ్చేసి బస చేయడంతో ఈ ఆశ్రమానికి కస్తూరి గాంధీ ఆశ్రమంగా పేరు మార్చడం జరిగింది. అంతటి చరిత్ర గల ఈ గౌతమీ సత్యాగ్రహ ఆశ్రమం శత వార్షికోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు అవనిగడ్డ శాసన




సభ్యులు డా.మండలి బుద్ధప్రసాద్ ఆశ్రమం ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల మాట్లాడుతూ ఆనాడు ఎంతో కష్టపడి ఈ ఆశ్రమాన్ని ప్రారంభించడం జరిగిందని స్వాతంత్ర్య పోరాట సమయంలో ఇటుగా వచ్చిన సమయంలో ఈ సీతానగరం అన్ని విధాలుగా అనువుగా ఉందని భావించి ఈ ప్రాంతంలో ఆశ్రమం స్థాపించారని జాతిపిత మహాత్మా గాంధీ కస్తూర్బా ఇక్కడికి విచ్చేసి బస చేయడం జరిగింది. సీతానగరం అభివృద్ధికి ఎన్నో కారణాలు ఉన్నా కూడా అందులో ముఖ్య కారణం మాత్రం ఈ ఆశ్రమమే నని తెలియజేసారు.అలాగే ఈ ఆశ్రమంలో అలనాడు విద్యాభ్యాసం చేసిన వారు నేడు గొప్ప గొప్ప స్థానాల్లో ఉన్నారని తెలిపారు. ఇటువంటి ఆశ్రమాన్ని స్థాపించిన డాక్టర్ బ్రహ్మ జోషుల సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేసారు.ఈ ఆశ్రమం విశిష్టత



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి వారిని ఇక్కడికి తీసుకువస్తానని తెలిపారు. ఈ ఆశ్రమానికి పునర్వైభవం తీసుకువచ్చే బాధ్యత నేను తీసుకుంటున్నాను అని ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం శతవార్షికోత్సవ స్థూప ఆవిష్కరణ చేయడం జరిగింది.అలాగే ఆశ్రమ విశిష్టత తెలియజేసే దక్షిణ సబర్మతి – గౌతమీ సత్యాగ్రహ ఆశ్రమం, సీతానగరం గ్రంథావిష్కరణ చేయడం జరిగింది. ఆశ్రమంలో స్వాతంత్ర్య పోరాట సమయంలో ఈ ఆశ్రమంలో బస చేసిన స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాల ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబుకు రుణపడి ఉంటా

మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి



**విజయవాడ నవంబర్ 09 సూర్య న్యూస్** నామినేటెడ్ పదవుల రెండో జాబితాలో తనకు స్థానం కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ మాదిగ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వడం పట్ల మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఇచ్చిన పదవికి వన్నె తీసుకొచ్చేలా జాతి అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడతానని పేర్కొన్నారు. మరోవైపున మాదిగ కార్పొరేషన్ చైర్మన్ పదవిని పొందిన ఉండవల్లి శ్రీదేవికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# నమ్ముకున్న వారికి న్యాయం చేసిన డిప్యూటీ సీఎం పవన్

**పామిడి నవంబర్ 09 సూర్య న్యూస్** జనసేన పార్టీ వ్యవస్థాపకుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కష్టాన్ని గుర్తించి నమ్ముకున్న వారికి న్యాయం చేసినందుకు పామిడి మండల




తరపున ప్రత్యేక కృతజ్ఞతలు ఎందుకంటే పార్టీ ఆవిర్భావం నుంచి జిల్లా అధ్యక్షుడు టిసి వరుణ్ కష్టపడి పనిచేశారు కనుక దాన్ని గుర్తించి కష్టపడిన వారికి న్యాయం చేస్తారని మరోసారి భరోసా కల్పించారు ఎందుకంటే ఏది ఏమైనా నన్ను నమ్ముకున్న వారికి పార్టీ ఎప్పటికీ స్థాపించినప్పటి నుంచి చెబుతూనే ఉన్నారు దాన్ని మాటల్లో కాదు చేసి చూపించిన నాయకుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గత ప్రభుత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారు పవన్ కళ్యాణ్ గెలుపు ఎప్పటికీ అసంభవం అసెంబ్లీ గేటు కూడా తాకినీయమని చెప్పిన వారికి గుణపాఠం చూపించారు. నేనే కాదు నన్ను నమ్ముకున్న వారికి కూడా న్యాయం చేస్తానని చెప్పడానికి ఈ కూటమి సర్కారులో కష్టపడిన వారిని గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబుతో అన్ని విధాల వచ్చి చెప్పి పదవులు ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది పామిడి మండల జనసేన పార్టీ నాయకులు మండల అధ్యక్షుడు ధనుంజయ సూర్యనారాయణ షేక్షావలి రామాంజనేయులు జనసేన పార్టీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

## సిపిఎం మండల కార్యదర్శిగా రుద్రాక్షల కులాయప్ప ఏకగ్రీవంగా ఎన్నిక

**బుక్కరాయసముద్రం నవంబర్ 09 సూర్య న్యూస్** మండలంలోని నూతన కమిటీ సందర్భంగా 15 మందితో సిపిఎం మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది ఈ



సందర్భంగా మండల కార్యదర్శిగా రుద్రాక్షల కుళ్లాయప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అదేవిధంగా రాబోవు కాలంలో మండలంలోని అన్ని గ్రామాల్లో సిపిఎం పార్టీ విస్తరించేందుకు రైతులు కూలీలు కార్మికులు పేదలు సమస్యల కోసం నిరంతంగా కృషి చేయాలని నిజాయితీతో నిబద్ధతతో సిపిఎం పార్టీ విధానాలను అమలు చేయాలని సమరశీల పోరాటాలను నిర్వహించాలని మహాసభ చేసిన తీర్మానాలను అమలు చేయాలని మండల కమిటీ తీర్మానించింది తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వి శివారెడ్డి, శ్రీనివాసులు ,పుల్లయ్య నాగరాజు ,చంటి ,నాగేంద్ర ,నెట్టికంటయ్య ,సంజీవరెడ్డి ,చిన్నప్ప ,నడిపక్క ,వెంకటలక్ష్మి ,వెంకట్ కొండ హరికృష్ణ ,వేణుగోపాల్ ,తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉదయగిరిలో
# సిపిఎం ప్రాంతీయ మహాసభ


**ఉదయగిరి నవంబర్ 09 సూర్య న్యూస్** మండల కేంద్రమైన ఉదయగిరి పట్టణంలోని, పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో ఆదివారం సిపిఎం ఉదయగిరి ప్రాంత మహాసభ జరుగుతుందని, ఆ పార్టీ మండల నాయకులు కాకు వెంకటయ్య సిపిఎం నాయకులు ఫర్ దిన్ భాష తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా నాయకులు హాజరవుతారని అన్నారు. ఈ



సందర్భంగా ఉదయగిరి, వరికుంటపాడు, సీతారాంపురం మండలాల్లోని మండల నాయకులు, కార్యకర్తలు , అభిమానులు హాజరు కావాలని కోరారు. అలాగే వచ్చే నెల 7, 8 తేదీలలో ఇందుకూరుపేటలో జిల్లా మహాసభలు జరుగుతాయని తెలిపారు.

# పంచామృత పళ్ళ రసాలతో విశేషా అభిషేకాలు

**దేవరపల్లి నవంబరు 09 సూర్య న్యూస్** మండల పరిధిలో ని పల్లంట్ల గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీకమాసం శనివారం



శ్రావణ నక్షత్రం వెంకటేశ్వర స్వామి జన్మ నక్షత్రం సందర్భంగా స్వామివారి అమ్మవార్ల మూల విరాట్ కు పంచామృత, పళ్ళ రసాలతో విశేషంగా అభిషేకాలు నిర్వహించినారు. మరియు విశేష పూజలు నిర్వహించినారు ఆలయ అర్చకులు మొక్కపాటి శ్రీనివాసరావు, శేఖర్ శర్మ ఆధ్వర్యంలో పీటల మీద సుతాపల్లి వెంకటేశ్వరరావు, ఇందిర దేవి దంపతులు పూజా కార్యక్రమాలు లు నిర్వహించినారు. మరియు విష్ణు సహస్ర పారాయణ నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా విష్ణు సహస్ర నామ కల్చర్ ఫెడరేషన్ సభ్యులు బలుసు సత్యనారాయణ విజయలక్ష్మి దంపతులు, గ్రామ పెద్దలు కొయ్యలమూడి చినబాబు సుధారాణి దంపతులు, కూచిపూడి సతీష్ రజిని, పిన్నమనేని వెంకటరత్నం దంపతులు, ర్యాలీ నరసింహారావు దంపతులు, మొగల్లు లక్ష్మణరావు, కొయ్యలమూడి సురేంద్ర అరుణ దంపతులు, కొయ్యలమూడి గీత, భాగ్య పద్మావతి, ఈడుపుగంటి శివరాం ప్రసాద్, విజయలక్ష్మి దంపతులు, తాళ్లూరి శ్రీనివాసరావు, ఎలమాటి శిరీష, కొంపెల్లి హరే రాంబాబు, మరియు గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, మరియు ఆలయానికి విచ్చేసిన భక్తులు అందరికీ స్వామివారి తీర్థప్రసాదాలు మరియు అన్నప్రసాదాలు స్వీకరించి వెళ్ళినారు

# రోడ్డు ప్రమాదం,పొలంలోకి దూకిన కారు

గోరంట్ల నవంబర్ 09 సూర్య న్యూస్ :



మండలంలోని పాలసముద్రం సమీపంలోని బెల్లాలచెరువు వద్ద శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది,కియా అనుబంధ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగి కారు అదుపు తప్పి పొలంలోకి దూసుకెళ్ళింది,బెల్లాలచెరువు సమీపంలో ఈ ప్రమాదం చూసి రైతులు పరుగులు తీసారు,కారులోని వారిని సురక్షితంగ బయటకు తీసారు,స్వల్ప గాయాలతో కారులోని వారు బయట పడ్డారు,దీంతో గ్రామస్తులు కారును బయటకు తీశారు.

# 30 సంవత్సరాల తరువాత నేపాల్ నుండి సొంతగూటికి చేరిక

**ఎమ్మిగనూరు టౌన్ నవంబర్0 9 సూర్య న్యూస్** ఎమ్మిగనూరు వాసి మతిస్థిమితం లేక ,తప్పిపోయి 30 సంవత్సరాలు అయింది. ఆ కుటుంబం ఆయన కోసం వెతకని రాష్ట్రమూ లేదు. కంటతడి పెట్టని రోజూ లేదు. చివరికి ఆయన తరమంతా భూమి మీదే లేకుండా పోయింది. 30 సంవత్సరాల తర్వాత, పొరుగు దేశమైన నేపాల్ లో గల ఆశ్రమ నిర్వాహకులు మన ఎమ్మిగనూరులోని వేదాస్ నిరాశ్రయుల వసతి గృహం వారు నిస్వార్థంగా అందించే సేవల గురించి తెలుసుకున్నారు. తెలుసుకున్నదే తడవుగా వేదాస్ డైరెక్టర్ కె సునీల్ కుమార్ తో మాటామంతి జరిపారు. వేదాస్ నిరాశ్రయుల వసతి గృహం నిర్వాహకులు అసలు ఆయన ఎప్పుడు తప్పిపోయాడో, వారి కుటుంబీకులు ఎవరో అంటూ మొత్తంగా ఆరా తీసి నేపాల్ లో గల ఆశ్రమ నిర్వాహకులకు కబురు పెట్టారు.వెంటనే ఆ దేశం నుంచి ఈ దేశానికి టికెట్లు బుక్ చేసుకోవడం జరిగింది. ఇంకేముంది.



30 సంవత్సరాలుగా ఎడబాటుగా ఉన్న ఆ కుటుంబంలో ఆనందాలు వెల్లివిరిసాయి.ఆ కుటుంబం ఆద్యాంతం వేదాస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులకు ఆనందభాష్పాలతో నిస్వార్థమైన సేవ భావాలను కొనియాడడం జరిగింది. అంతేకాక, వేదాస్ స్వచ్ఛంద సంస్థలు మరియు ఎంబి ఎరుషలేం సంఘం వారు నేపాల్ నుంచి ఇంత దూరం ప్రయాణించిన నేపాల్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులకు వారి దారి ఖర్చుల నిమిత్తం 25 వేల రూపాయలను ఇచ్చి వారిని సాధారంగా కర్నూలుదాక తీసుకెళ్లి నేపాల్ కు వారిని సాగనంపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంబీ ఎరుషలేము సంఘం కార్యదర్శి భాస్కర్ బాబు తిమ్మరాజు పౌల్ రాజు ఆనంద్ రాజు పాస్టర్ డేవిడ్ సంస్థ సెక్రటరీ ప్రభాకర్ శాంతిరాజు తదితరులు పాల్గొన్నారు.